ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
బుధవారం 21, జనవరి 2026 | 16 పేజీలు

# ఎన్నికలకు సిద్ధమవుతున్న.. పార్టీలు

మున్సిపాలిటీలకు ఇన్చార్జిల నియామకం

కాంగ్రెస్‌కు మంత్రి కొండా సురేఖ, పలువురు ఎంఎల్ఎలు

బీఆర్ఎస్‌కు మాజీ మంత్రి పువ్వాడ, నామా, సండ్ర, కందాల

భద్రాద్రి జిల్లాకు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర


పొత్తుల కోసం కసరత్తులు చేస్తున్న పార్టీల నాయకులు




2వ పేజీలో...

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం : ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మున్సిఫల్ ఎన్నికల వేడి ఎక్కువైంది... ఒక వైపు వేసవికాలంలోకి ప్రవేశిస్తుండగా మరో వైపు రాజకీయ వేడి రగులుకుంటుంది.... మున్సిఫల్ ఎన్నికలకు పలు రాజకీయ పార్టీలు ఎత్తులు, పై ఎత్తులు వేస్తున్నాయి.. ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే అవిభక్త ఖమ్మం జిల్లాలో రాజకీయ పార్టీలు పొత్తుల కోసం ప్రయత్నాలు చేస్తున్నాయి... ఎవరికి వారే ఆయా పనుల్లో నిమగ్నమయ్యారు.. అదేవిదంగా ఖమ్మం జిల్లాలోని ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ఖమ్మం జిల్లాలో మున్సిఫల్ ఎన్నికలు జరుగునున్న ఏదులాపురం, వైరా, కల్లూరు, మదిర, సత్తుపల్లి భద్రాధి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం కార్పోరేషన్, ఇల్లందు, అశ్వరావుపేట మున్సిపాలిటీలకు ఎన్నికల ఇన్చార్జిలను నియమించారు.

మరో వైపు రెండు జిల్లాలో బలంగా ఉన్న సీపీఐ, సీపీఐ(ఎం) పార్టీలు కూడా పార్టీ కమిటీల సమావేశాలను నిర్వహిస్తూ క్యాడర్ను ఎన్నికలకు సిద్ధం చేస్తున్నారు. వారికి బలం ఉన్నచోట పోటీచేసి, బలం లేని చోట మరొకరికి మద్దతు పలికేలా ప్రణాళికలు పన్నుతున్నారు. మిగిలిన పార్టీలైన బిజేపి, సీపీఐ(ఎంఎల్మాస్లైన్, న్యూడెమోక్రసీ పార్టీలు సైతం తాము బలంగా ఉన్న




ప్రమాదంలో ప్రజాస్వామ్యం

మతతత్వ శక్తులను ఐక్యంగా ఎదుర్కొందాం

వర్గ రహిత సమసమాజ స్థాపనకు కృషి చేద్దాం

సెమినార్లో వామపక్షాల నేతలు

# దేశంలో వామపక్షాలదే భవిష్యత్

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం :
దేశంలో నామపక్షాల భవిష్యత్తు ఏమిటన్న ప్రశ్న తరచూ వినిపిస్తున్నదని ఈ దేశ భవిష్యత్తే వామపక్షాలపై ఆధారపడి ఉందని నాలుగు ప్రధాన వామపక్షాల నేతలు ఇస్పష్టం చేశారు. భారత రాజ్యాంగం ప్రజాస్వామ్యం మునుపెన్నడు లేనంత సంక్లిష్ట స్థితిని ఎదుర్కొంటున్నాయని ఆర్ఎస్ఎస్, బిజెపితో ఈ దేశంలో స్వేచ్ఛకు, హక్కులకు భంగం "కలుగుతుందని ఖిసర్ఖి పేరుతో ఓటు హక్కును జనాభా లెక్కల పేరుతో అసలు జనాభా నుంచే తొలగించే కుట్రకు బిజెపి ప్రభుత్వం పూనుకుందన్నారు. ఐక్య ఉద్యమాలే ఫాసిస్టు శక్తులను అడ్డుకోగలవని వామపక్ష నేతలు స్పష్టం చేశారు. ఈ దేశంలో మతోన్మాద శక్తులను నిలువరించగలిగే శక్తి కార్మిక వర్గం పక్షాన పోరాడగలిగే శక్తి

2వ పేజీలో...





2వ పేజీలో...

మధిర మున్సిపాలిటీలో నేడు పదివేల చీరల పంపిణీ

ఏడాదిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తి చేస్తాం

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

# రాష్ట్రంలోని మహిళలందరికీ ఇందిరమ్మ చీరలు

మధిర జనవరి20 ప్రభాతవార్త



వార్త ఎఫెక్ట్

## భద్రాచలం ఏరియా ఆసుపత్రిపై ఐటిడిఏ పీవో ఆకస్మిక తనిఖీ

వైద్య సిబ్బందిపై ఆగ్రహం !!

గర్భిణీల పట్ల నిర్లక్ష్యం వద్దని హెచ్చరిక

ప్రైవేట్ ల్యాబ్‌లకు రోగులను పంపితే కఠిన చర్యలు

అంబులెన్స్ డ్రైవర్ల ధృవపత్రాల పరిశీలనకు ఆర్టీవో కమిటీ ఏర్పాటు

భద్రాచలం టౌన్, ప్రభాతవార్త

16లో...



2వ పేజీలో...

## ప్రైవేట్ ట్రావెల్ బస్సు బోల్తా

తృటిలో తప్పిన పెను ప్రమాదం

బస్సులో 48 మంది ప్రయాణికులు

13 మందికి గాయాలు, ఇద్దరు పరిస్థితి ఆందోళనకరం

# ఎన్నికలకు సిద్ధమవుతున్న పార్టీలు

**(మొదటి పేజీ తరువాయి..)**

చోట పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నాయి... సర్పంచ్ ఎన్నికల ఫలితాల తరువాత రాజకీయ పార్టీల వ్యూహారచనలో కొంత మార్పులు కనిపిస్తున్నట్లు తెలుస్తుంది.. మొన్న జరిగిన సర్పంచ్ ఎన్నికలలో నష్టం జరిగిన చోట దానిని పూడ్చుకునేందుకు ఆయా పార్టీలు పావులు కదుపుతున్నారు.

**ఇన్చార్జిలను నియమించిన బిఆర్ఎస్**

"అవిభక్త ఖమ్మం జిల్లాలో మున్సిఫల్, కార్పోరేషన్ ఎన్నికల జరిగే చోట్ల బిఆర్ఎస్ ఎన్చార్జిలను నియమించింది... గత వారంలో హైదరాబాద్లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన ముఖ్య నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆ సమావేశంలోనే పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం ప్రణాళికను రూపొందించినట్లు తెలిసింది.. దీనిలో భాగంగానే వైరా మున్సిపాలిటీకి మాజీ మంత్రి పువ్వాడ అజయ్కుమార్, మధిరకు మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, ఏదులాపురంకు మాజీ ఎంఎల్ఏ కంధాల ఉపేందర్రెడ్డి, కల్లూరు, సత్తుపల్లికి మాజీ ఎంఎల్ఏ సండ్ర వెంకటవీరయ్యలను నియమించారు.

వీరు ఆయా మున్సిపాలిటీలలోని నాయకులను సమన్వయం చేసుకోవాలని, మదిరలో జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజ్ నామ సమన్వయం చేసుకోవాలని కేటీఆర్ సూచించినట్లు తెలిసింది.. అదేవిధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం కార్పోరేషన్కు, ఇల్లందు, అశ్వరావుపేట మున్సి పాలిటీలకు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఇన్చార్జిగ నియమించారు. ఆయన మాజీ ఎంఎల్ఏలు వనమా వెంకటేశ్వరరావు, మెచ్చా నాగేశ్వరరావు, హరిప్రియానాయక్, రేగా కాంతారావులతో సమన్వయం చేసుకోవాలని కేటీఆర్ సూచించారు.

**కాంగ్రెస్కు మంత్రి కొండా సురేఖ**

మున్సిఫల్ ఎన్నికల్లో విజయం సాధించేలా అధికార కాంగ్రెస్ పార్టీ వ్యూహారచన చేస్తుంది...ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికి వారికి ఇతర జిల్లాల బాధ్యతలను అప్పగించి రెండు జిల్లాలకు కూడా వరంగలకు చెందిన మంత్రి కొండా సురేఖకు అప్పగించారు. ఐతే పాలేరు నియోకవర్గంలోని ఏదులాపురం మున్సిపాలిటీ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరిధిలో ఉండగా ఇప్పటికే పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్చార్జి దయాకర్రెడ్డి ఆధ్వర్యంలో ఆ మున్సిపాలిటీలోని 32 వార్డులకు ఇన్చార్జిలను నియమించారు.వారు ఇప్పటికే వారి పనుల్లో నిమగ్నమయ్యారు. మరో వైపు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పరిధిలోని మధిర మున్సిపాలిటీలో అన్ని వార్డుల్లో అన్నింటికి ఇన్చార్జిలను భట్టి నియమించారు. వైరాలో ఎంఎల్ఏ రాందాస్ నాయక్, సత్తుపల్లిలో ఎంఎల్ఏ మట్టా రాగమయి దయానంద్, కొత్తగూడెంలో పొంగులేటి .భట్టి వర్గీయులకు ఇల్లందులో ఎంఎల్ఏ కోరం కనకయ్య, అశ్వరావుపేటలో ఎంఎల్ఏ జారే ఆది నారాయణ ఆధ్వర్యంలో వార్డుల ఇన్చార్జిలను నియమించారు.

**పొత్తుల కోసం కసరత్తులు**

మున్సిఫల్ ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్, సీపీఐ, సీపీఎం పార్టీలు పొత్తుల కోసం కసరత్తు చేస్తున్నాయి... కాంగ్రెస్, సీపీఐ కలిసి పోటీ చేసే అవకాశాలు, బిఆర్ఎస్, సీపీఎం పార్టీలు కలిసి పోటీ చేసే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తుంది.. పొత్తులు కనుక కుదిరితే ఎవరెవరు ఏ వార్డుల్లో పోటీ చేయాలి, ఎన్ని వార్డుల్లో పోటీ చేయాలనే విషయంలో మాత్రం క్లారిటీ రావాల్సి ఉంటుంది.. ఐతే అన్ని మున్సిపాలిటీలలో కూడా అధికార కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసేందుకు ఆశావాహులు పోటీ పడుతున్నట్లు తెలుస్తుంది.. ఈ విషయంలో పాత కాంగ్రెస్, కొత్త కాంగ్రెస్ నాయకుల మధ్య పోటీ నెలకొంది.. ఈ విషయంలో వారి మధ్య సమన్వయం లేకపోతే వారిలో ఎవరో ఒకరు తమ పార్టీలోకి వస్తారనే ఆశలో బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# రాష్ట్రంలోని మహిళలందరికీ ఇందిరమ్మ చీరలు

**మధిర జనవరి20 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో స్వయం సహాయక సంఘాల మహిళకే కాకుండా అర్హులైన మహిళలందరికీ ఇందిరమ్మ చీరల పంపిణీ జరుగుతుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం మధిర మున్సిపాలిటీ పరిధిలోని జలిగుమాడు డివిజన్లో చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ ఒక్కరోజే మధిర మున్సిపాలిటీ పరిధిలో 10,272 చీరల పంపిణీ జరుగుతుందని తెలిపారు. మధిర మున్సిపాలిటీ పరిధిలో ఐదు వేల మంది స్వయం సహాయక సభ్యులు ఉన్నారని మరో 5వేల మంది సంఘాల్లో చేరాల్సిన అవసరం ఉందని అన్నారు. స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా చేరితే వడ్డీ లేని రుణాలతో పాటు అనేక ఆర్థిక ప్రయోజనాలు కలుగుతాయన్నారు. మధిర పట్టణ సుందరీకరణ చర్యలో భాగంగా భవిష్యత్ తరాల ఆరోగ్యకరమైన పరిస్థితులను అందించేందుకు చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ఏడాది కాలంలో పూర్తి చేయాలని అధికారులను గుత్తేదారును ఆదేశించినట్లు తెలిపారు. ప్రజలకు పర్యావరణ పరిరక్షణతో పాటు శుభ్రత తో కూడిన నగరంగా మధిరను మార్చడమే తన లక్ష్యమని డిప్యూటీ సీఎం తెలిపారు. కొత్త ఇల్లు కట్టుకునేటప్పుడు ఇసుక, కంకర, సిమెంటు వస్తువులు పనులతో వాతావరణం గందరగోళంగా ఉంటుంది ఇల్లు పూర్తయిన తర్వాత హాయిగా అనిపిస్తుంది అదేవిధంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల క్రమంలో కొంత ఇబ్బంది కలుగుతుందని అందరూ గుర్తించాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇళ్లలోని మరుగుదొడ్ల నుంచి వచ్చే కలుషిత నీరు పైపుల ద్వారా బయటికి పంపించి ట్రీట్మెంట్ చేస్తారని ఈ క్రమంలో రోడ్లు పగలగొట్టి మధ్యలో పైపులు వేయడం తప్పదని తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తయిన తర్వాత మధిర పట్టణం మొత్తం కొత్త సిసి రోడ్ల నిర్మాణం చేస్తామని తెలిపారు. ఎన్నికల సందర్భంగా మాత్రమే రాజకీయాలకు ఆస్కారం ఉండాలని మిగిలిన కాలంలో మధిర పట్టణాన్ని నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తాను చేస్తున్న కృషికి రాజకీయాలకతీతంగా తోడ్పాటు అందిస్తూ సూచనలు సలహాలు అందించాలని ఆయన ప్రజలను రాజకీయ వర్గాలను కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ, మున్సిపల్ కమిషనర్ అరిగెల సంపత్ కుమార్ తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, స్థానిక నాయకులు యన్నం కోటేశ్వరరావు, యన్నం రజిని, దోర్నాల రవి,మెచ్చా అధికారులు సిబ్బంది మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దేశంలో వామపక్షాలదే భవిష్యత్

**(మొదటి పేజీ తరువాయి..)**

ఆర్థిక అసమానతలు లేని కుల రహిత ఐసమాజాన్ని నిర్మించగలిగే శక్తి వామపక్షాలకే ఉందని భవిష్యత్ వామపక్షాలదేనని వారు స్పష్టం చేశారు. త్వరలో ఎన్నికలు జరగనున్న ఐదు రాష్ట్రాల్లో మతతత్వ శక్తులను ఎదుర్కోవడంతో పాటు కేరళలో వామపక్ష ప్రభుత్వాన్ని కాపాడుకుంటామని లెఫ్ట్ నేతలు తెలిపారు. ఈ దేశంలో గ్రామీణ ప్రాంత వ్యవసాయ కూలీల కోసం వామపక్షాల పోరాట ఫలితంగా వచ్చిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని తొలగించేందుకు చేసే కుట్రలను అడ్డుకుంటామని వారు తెలిపారు. వామపక్ష ప్రజాతంత్ర లౌకిక శక్తులను కలుపుకుని ఈ దేశంలో లౌకికవాదాన్ని ప్రజాస్వామ్యాన్ని భారతరాజ్యాంగాన్ని కాపాడుకు నేందుకు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల సందర్భంగా సిపిఐ "ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నేటి భారతదేశం వామపక్షాలు ఎదుర్కొంటున్న సవాళ్లు అనే అశం పై మంగళవారం స్థానిక ఎస్ఆర్ గార్డెన్స్లో సెమినార్లో నిర్వహించారు. ఈ సెమినార్కు సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అధ్యక్షత వహించగా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా, సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ, సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ జాతీయ కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య, అఖిండియా ఫార్వర్డ్ బ్లాక్ జాతీయ కార్యదర్శి జి. దేవరాజన్, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ప్రసంగించారు. సెమినారును ప్రారంభించిన డి. రాజా మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ రాజకీయంగా ప్రజల పక్షాన పోరాడుతూ వందేళ్లు పూర్తి చేసుకున్నదన్నారు. చండ్ర రాజేశ్వరరావు, నీలం రాజశేఖర్ రెడ్డి, దాసరి నాగభూషణరావు, గిరిప్రసాద్, రావి నారాయణరెడ్డి, పుచ్చలపల్లి సుందరయ్య, బసవపున్నయ్య లాంటి ఎందరో యోధులు కమ్యూనిస్టు పార్టీ బలోపేతం కోసం కృషి చేశారన్నారు. సాయుధ పోరాటం దేశ చరిత్రలో సువర్ణ అధ్యాయమన్నారు. వలస పాలనకు వ్యతిరేకంగా సంపూర్ణ స్వాంత్రం కోసం పోరాడిన ఏకైక పార్టీ సిపిఐ మాత్రమేనన్నారు. ఈ దేశ స్వాతంత్ర్య పోరాటం మొదలు ఇప్పటి వరకు ఆర్ఎస్ఎస్, బిజెపిలకు ఎటువంటి స్థానం లేదని ఆయన స్పష్టం చేశారు. ఆర్ఎస్ఎస్ వలస వాదులతో రాజీపడ్డారని రాజా ఆరోపించారు. కమ్యూనిస్టులు మాత్రమే స్వాతంత్ర్య పోరాటంలో హత్యకు గురికాబడ్డారని, నిర్బంధాలకు గురయ్యారని ఆయన తెలిపారు. బిజెపి భారత రాజ్యాంగ విలువలను, లౌకికవాదాన్ని తుంగలో తొక్కుతుదని ఆరోపించారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చడానికి చరిత్రను వక్రీకరించడానికి బిజెపి ప్రయత్నిస్తుందన్నారు. కేవలం ఆర్థిక పోరాటాలే కాకుండా సామాజిక వివక్షపై కూడా కమ్యూనిస్టులు పోరాడాల్సిన అవసరం ఉందనిఅన్నారు ఒకటి మతం, రెండు ఆర్థిక అసమానతలు, మూడు కుల నిర్మూలన అని వీటన్నింటిని ఒక పక్క రాజకీయంగా, మరో పక్క ప్రజలను "చైతన్యపరుస్తూ ఎదుర్కోవాలన్నారు. ఆధునిక యుగంలో సైతం శ్రామికశక్తి కొత్త సవాళ్లను ఎదుర్కొంటుందని ఆయన తెలిపారు. పెట్టుబడిదారి విధానం ప్రపంచ వ్యాప్తంగా ఒక సంక్లిష్ట స్థితిని ఎదుర్కొంటూ సంక్షోభంలో ఉందని ఆయన తెలిపారు. త్వరలో జరగబోయే కేరళ, పశ్చిమబెంగాల్, తమిళనాడు, పుదుచ్చేరి, అస్సాం ఎన్నికల్లో వామ పక్షాలు ప్రస్తుత కేరళ ప్రభుత్వాన్ని కాపాడుకుంటూనే మిగిలిన రాష్ట్రాల్లో బలపడాలన్నారు. కమ్యూనిస్టులు బలంగా ఉంటేనే రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మిక వర్గం, మహిళలు, సబ్బండ వర్గాల ప్రజల ప్రయోజనాలు సురక్షితంగా ఉంటాయని రాజా స్పష్టం చేశారు. వామపక్షాల ఐక్యతే సరైన ప్రత్యామ్నా యమని ఆ దిశగా కలిసి పనిచేస్తామని ఆయన తెలిపారు.

**పార్లమెంటును అస్థిపంజరంగా**

దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేస్తున్నారని బిజెపి ప్రభుత్వం అంబానీ, అదానీ లాంటి కార్పొరేట్ ప్రయోజనాల కోసమే పని చేస్తుందని సిపిఐఎంఎల్ లిబరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య ఆరోపించారు. సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి, ఆహుతులను వేదికపైకి ఆహ్వానించగా ఈ సెమినార్లో సిపిఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులు అమర్ జీత్ కౌర్, గిరీష్ శర్మ, రామకృష్ణపాండే, సంజయ్కుమార్, కె. ప్రకాష్ బాబు, పల్లవ్సేన్ గుప్తా, కె. రామకృష్ణ పాల్గొన్నారు.

**ప్రజాస్వామ్యానికి సవాళ్లు విసురుతున్న కార్పొరేట్ శక్తులు**

**సరికొత్త సందేశాన్ని ఇచ్చిన సాయుధ పోరాటం**

**లౌకిక ప్రజాతంత్ర శక్తుల ఐక్యత సిపిఐ జాతీయ సెమినార్లో డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క**

ప్రజాస్వామ్యానికి కార్పొరేట్ శక్తులు సరికొత్త సవాళ్లు విసురుతున్నాయని, ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల చేతిలో బంధీగా మారిందని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఆరోపించారు. మతాన్ని అడ్డుపెట్టుకుని లబ్ది పొందేందుకు కార్పొరేట్, ఫాసిస్టు శక్తులు ప్రయత్నిస్తున్నాయని ఆయన తెలిపారు. మంగళవారం సిపిఐ ఆధ్వర్యంలో జరిగిన నేటి భారతదేశం వామపక్షాలు ఎదుర్కొంటున్న సవాళ్లు అనే అంశంపై ఖమ్మం ఎస్ఆర్ గార్డెన్స్లో జరిగిన సెమినార్లో భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంటు ప్రజాస్వామ్యాన్ని బిజెపి నేతృత్వంలోని మతతత్వ శక్తులు నిర్వీర్యం చేస్తున్నాయని ఆర్థిక సామాజిక అంశాలను పక్కదారి పట్టిస్తున్నాయన్నారు. లౌకిక ప్రజాతంత్ర శక్తుల ఐక్యతతోనే మతతత్వ శక్తులను అడ్డుకోగలమని ఆయన స్పష్టం చేశారు. దేశంలో మారిన పరిస్థితులకు అనుగుణంగా వామపక్షాలు ఐక్యంగా కదలాలని మార్క్స్ చెప్పినట్లుగా వర్గ పోరాటాల ద్వారానే సమసమాజం నిర్మితమవుతుందని మల్లు భట్టివిక్రమార్క తెలిపారు. వందేళ్ల సిపిఐ చరిత్రలో ఎన్నో ఆటుపోట్లు ఉన్నాయని తెలిపారు. తెలంగాణలో భూమి కోసం భుక్తి కోసం పేదల విముక్తి కోసం పోరాడడంతో పాటు దున్నేవానికే భూమి దక్కాలని కమ్యూనిస్టులు పోరాడారని మహత్తర పోరాటాలతో విలసిల్లిన నేల తెలంగాణ అని ఆయన తెలిపారు. ఖమ్మం, వరంగల్, నల్లగొండ జిల్లాల్లో ఏ ఇంటి తలుపు తట్టిన ఒక వీరగాథ వినిపిస్తుందన్నారు. కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే కాంగ్రెస్ పార్టీ కౌలుదారి చట్టాన్ని, భూ సంస్కరణ చట్టాన్ని, 20 సూత్రాల ఆర్థిక పథకాన్ని, బ్యాంకుల జాతీయ కరణతో పాటు ఇటీవల కాలంలో సమాచార హక్కు చట్టం, జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కూడా కాంగ్రెస్ తీసుకు వచ్చిందన్నారు. రాజ్యాంగ పరిరక్షణ ప్రజాస్వామ్య రక్షణ కర్తవ్యాలుగా వామపక్షాలు ఇతర లౌకిక శక్తులు కలిసి పనిచేయాలన్నారు. ఇప్పటికే హక్కులు హరించబడుతున్నాయని ఓటు హక్కు సైతం ప్రమాదంలో పడిందని ఆయన తెలిపారు. ఈ దేశంలో కాంగ్రెస్, వామపక్షాలు కలిసి సుదీర్ఘకాలం పయనించాల్సిన అవసరం ఉందని ఆ దిశగా కార్యాచరణ చేపట్టాలని విక్రమార్క తెలిపారు. ఈ సందర్భంగా వందేళ్ల సిపిఐ సిడిని భట్టి విక్రమార్క ఆవిష్కరించారు.

# ప్రైవేట్ ట్రావెల్ బస్సు బోల్తా

**తృటిలో తప్పిన పెను ప్రమాదం**

**బస్సులో 48 మంది ప్రయాణికులు**

**13 మందికి గాయాలు, ఇద్దరు పరిస్థితి ఆందోళనకరం**

**అతివేగమే ప్రమాదానికి కారణం**

**దమ్మపేట రూరల్ జనవరి 20 ప్రభాతవార్త**

అశ్వారావుపేట, హైదరాబాద్ జాతీయ రహదారిపై దమ్మపేట మండల పరిధిలోని గట్టు గూడెం సమీపంలో కేవీఆర్ ప్రైవేట్ ట్రావెల్ (ఏపీ 01 జె 44 34) బస్సు అతివేగం వల్ల బోల్తా పడిన సంఘటన సోమవారం అర్ధరాత్రి 12.30 గంటల సమయంలో చోటుచేసుకుంది. రాజమండ్రి నుంచి 48 మంది ప్రయాణికులతో హైదరాబాద్ కు బయలుదేరిన కె.వి.ఆర్ ట్రావెల్స్ బస్సు గట్టు గూడెం వద్ద మలుపులో బోల్తా పడింది.రహదారి ప్రక్కన ఉన్న చెట్టుకొమ్మ రోడ్డుపై ఉండటంతో బస్సు డ్రైవర్ సడన్ బ్రేక్ అప్లై చేశాడని దీనితో బస్సు అదుపుతప్పి బోల్తా పడిందని ట్రావెల్స్ బస్సు సిబ్బంది ఒక అతను తెలిపాడు. సంఘటన స్థలంలో ప్రయాణికుల ఆర్తనాదాలు విన్న వాహనదారులు దమ్మపేట పోలీసులకు,108కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న దమ్మపేట ఎస్సై తన సిబ్బందితో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. వెంటనే పోలీసులు,108 సిబ్బంది, జెసిబి, స్థానికుల సహాయంతో బస్సులోని ప్రయాణికులను అద్దాలు పగలగొట్టి బయటికి తీశారు. గాయపడిన ప్రయాణికులను దమ్మపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.బస్సులో 48 మంది ప్రయాణికులు ఉన్నారు. 13 మంది క్షతగాత్రులు 1) డి. సోమరాజులు,2) కె. రోషిని,3) కె.శ్రీను, (బస్సు డ్రైవర్) 4) ఎం. శ్రీనివాసరావు, (క్లీనర్) 5) ఎం.సుజాత,6) జయదీప్ ,7) కె.సత్య ప్రసాద్ ,8)ఎన్. ప్రశాంత కుమారి,9) డి. తేజశ్రీ,10) డి. వేదశ్రీ,11) కె.శ్రీను,12) ఎం. వెంకటేశ్వరరావు, 13) గన్నమ్మ లకు గాయాలయ్యాయి. అందులో ఇద్దరు ప్రయాణికుల పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో వారిని మెరుగైన వైద్యం కోసం సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స తీసుకున్న ప్రయాణికులు తమ తమ గమ్యస్థానాలకు బయలుదేరి వెళ్లిపోయారు. ఈ సంఘటనలో బస్సు నుజ్జునుజ్జయింది. ప్రమాదం జరిగిన చోట ట్రాఫిక్ అంతరాయం ఏర్పడడంతో ఎస్సై సాయి కిషోర్ రెడ్డి సంఘటన స్థలంలో జెసిబి సహాయంతో రోడ్డు పై అడ్డంగా ఉన్న చెట్టు కొమ్మను తొలగించి, బోల్తా పడిన బస్సును తీసి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చేశారు. ఈ సంఘటనపై ఎస్సై సాయి కిషోర్ రెడ్డిని వివరణ కోరగా పెను ప్రమాదం తప్పిందన్నారు. అతివేగం వలన ప్రమాదం జరిగిందని ప్రయాణికులు క్షేమంగా ఉన్నారని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. సంఘటనపై వెంటనే స్పందించిన దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డిని, పోలీస్ సిబ్బందిని,108 సిబ్బందిని పలువురు అభినందించారు.

# పెద్దమ్మగుడి దేవస్థానంలో టెండర్ బహిరంగ వేలములు,పంచమి ప్రత్యేక పూజలు

**పాల్వంచ టౌన్,జనవరి 20(ప్రభాత వార్త)**

పాల్వంచ మండలం కేశవాపురం- జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) నందు ఈ రోజు 21న ( బుధవారం) మధ్యాహ్నం 2 గంటల నుంచి దేవస్థానానికి చెందిన పావులు,లీజులు,హక్కుల కోసం సీల్డ్ టెండర్ బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి తెలిపారు. అలాగే ఒక సంవత్సరకాలానికి అవసరమైన వివిధ వస్తువులు,సేవల సరఫరాకు సీల్డ్ కొటేషన్లు కోరుతున్నట్లు పేర్కొన్నారు.కొటేషన్లు అదే రోజు మధ్యాహ్నం తెరచి ఖరారు చేయనున్నట్లు తెలిపారు.

## మారుమూల గ్రామంలో వైద్య శిబిరం



**చర్ల ప్రభాతవార్త :** చర్ల(కొయ్యూరు) సిహెచ్ సి వైద్యాధికారి డా.హారిక ఆధ్వర్యం లో మంగళవారం మలేరియా ప్రభావిత ప్రాంతం అయిన క్రాంతిపురం లో ఆరోగ్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరం లో గర్భిణీ స్త్రీలు,బాలింతలు,చిన్నపిల్లల్లు చిరువ్యాధులతో బాధపడుతున్న వ్యక్తులు ముప్పై నలుగురు వైద్యసేవలు పొందటం జరిగింది. ఈ సందర్భంగా డా.హారిక మాట్లాడుతూ... ఈ గ్రామం అడవికి సమీపాన ఉండటం వలన ఎక్కువ గా మలేరియా జ్వరం వచ్చే అవకాశముందని, కనుక దోమలు కుట్టకుండ జాగ్రత్త వహించాలని,గ్రామంలో ఎక్కువగా త్రాగటానికి నీటిని వాగు నుండి సేకరిస్తున్నారని,ఆ నీటికి వేడిచేయకుండా ఎట్టి పరిస్థితిలో త్రాగకూడదు అలా తాగితే టైపాయిడ్, అతిసారం,కామెర్లు మొదలగు వ్యాధులు వచ్చే అవకాశం ఉంది కనుక నీటిని వేడిచేసి మాత్రమే త్రాగాలని తెలియజేశారు.గర్భిణీ స్త్రీలు బాలింతలు మంచి పోషక ఆహారం తో పాటు ఐరన్, కాల్సియం టాబ్లెట్స్ వాడాలి అని తెలియ జేశారు.ఈ కార్యక్రమం లో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామలక్ష్మీ ,హెల్త్ సూపర్ వైజర్ రామ్ ప్రసాద్,హెల్త్ అసిస్టెంట్ హైమావతి, ధర్మా రావు,సౌజన్య పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా మాసోత్సవంలో భాగంగా రక్తదానం



**భద్రాచలం క్రైమ్,ప్రభాతవార్త :** జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవంలో భాగంగా మంగళవారం టిజిఆర్టిసి భద్రాచలం డిపో నందు రక్త దాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 22 మంది ఆర్టీసీ సిబ్బంది,అద్దె బస్సు యజమానులు రక్త దానం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎం వి ఐ వెంకట పుల్లయ్య హాజరయ్యారు.ఈ కార్యక్రమాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ సెంటర్ భద్రాచలం సహకారం తో ఘనంగా నిర్వహించగా... ఈ కార్యక్రమం లో రెడ్ క్రాస్ సొసైటీ నుండి డా. చంద్రప్రసాద్, ఎస్. ఎల్. కాంతారావు, వై. సూర్యనారాయణ, గా రాజిరెడ్డి, వై. భానుప్రసాద్ హాజరయ్యారు. అదేవిధంగా ఆర్టీసీ యాజమాన్యం నుంచి డిపో మేనేజర్ జంగయ్య, అసిస్టెంట్ డిఎం విజయశ్రీ, హెల్త్ వాలంటీర్స్ రమాదేవి, ఎం. శ్రీనివాసరావు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అల్లం నాగేశ్వరావు, ఎం. వీర వెంకన్న, అద్దె బస్సు యజమాని సి హెచ్ రామకృష్ణ, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# మట్టిలో మాణిక్యం

- సిఐఎస్ఎఫ్ లో ఉద్యోగం సాధించిన సారపాక యువతి
- చిన్ననాటి నుండే ఉద్యోగం సాధించాలనే లక్ష్యం
- తండ్రి లేకపోవడంతో కుటుంబ భారం తనపైనే
- తల్లి తమ్ముడి ప్రోత్సాహంతో విజయం
- ఎన్నో అవమానాలు అవమానాల నుంచి

### ఉద్యోగం సాధించుకోవాలనే పట్టుదల





**సారపాక, ప్రభాతవార్త:** పేదింటిలో పుట్టి మట్టిలో మాణిక్యంలా మెరిసి సిఐఎస్ఎఫ్ లో ఉద్యోగం సాధించిన పాత సారపాక కు చెందిన యువతి చెలికాని సునీత. చిన్నప్పటి నుంచి ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకొని తల్లిదండ్రులకు మొదటి సంతానంగా ఉన్న ఆమె ఉన్నత చదువులు చదువుతున్న సమయంలోనే పేదరికం నుండి తన తల్లిదండ్రులను ఉన్నతంగా చూడాలని ఆశయంతో ప్రతి తరగతిలోనూ మెరుగైన ప్రతిభను సాధిస్తూ వచ్చింది.ఎన్నో అవమానాలకు గురై అవమానాల నుంచి ఉద్యోగం సాధించాలనే పట్టుదలతో కష్టపడి చదువుకుంటున్న సమయంలో తండ్రి చనిపోవడం, పెళ్లి చేసుకోవడం భర్త వదిలేసి వెళ్లడం తన జీవితంలో మరింత బాధని కసిని పెంచాయి. పట్టుదల, ఏదైనా సాధించాలనే లక్ష్యం తో ముందుకు సాగింది.పుట్టిన కూతురు ఒకపక్క కుటుంబ భారం ఇబ్బందిగా మారడం తో అవే కష్టాలు అవే అవమానాలు ఎదురైనా మొక్కవోని విశ్వాసంతో తల్లి, తమ్ముడి ప్రోత్సాహంతో కష్టపడి చదివి సెంట్రల్ గవర్నమెంట్ ఉద్యోగం సాధించింది.దళిత మహిళగా సిఐఎస్ఎఫ్ లో ఉద్యోగం సాధించడం తో ఆ కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక గ్రామానికి చెందిన దళిత మహిళ సెంట్రల్ గవర్నమెంట్ ఉద్యోగం సాధించడం పట్ల పాత సారపాక వాసులు ఆమెను ఘనంగా సన్మానించారు. ఉద్యోగం సాధించాలంటే కష్టాలు పేదరికం అడ్డుకావని నిరూపించిన ఆమెను గ్రామస్తులంతా అభినందించారు.

### - అవమానాలను సోపానాలుగా మార్చుకున్న : చెలికాని సునీత

నేను పడిన అవమానాలను సోపానాలుగా మార్చుకొని ఎలాగైనా ఉద్యోగం సాధించాలనే పట్టుదలతో తనకున్న పేదరికాన్ని , కష్టాలను పక్కనపెట్టి మొక్కవోని ధైర్యంతో కష్టపడి చదివి తన తల్లి, తమ్ముడి ప్రోత్సాహంతో ఈ ఉద్యోగం సాధించానని ఆమె అన్నారు. అవమానించిన విషయాన్ని గుర్తుంచుకొని వారి వద్దే గౌరవం పొందాలి అనే ఆలోచన తోనే తాను కష్టపడి చదివానని పొగడ్తలను మరిచిపోయి ఏదైనా సాధించి జీవితంలో ఆదర్శంగా నిలవాలని కష్టపడ్డానని తెలిపారు. ఉన్నత చదువులు చదవాలంటే పేదరికం అడ్డు కాదని ఉన్నత ఆశయం లక్ష్య సాధన ఉంటే సరిపోతుందని అన్నారు.

## వార్త రిపోర్టర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే..




**దుమ్ముగూడెం. ప్రభాతవార్త :** దుమ్ముగూడెం మండల వార్త విలేఖరి కర్రి సురేష్ కుమార్ మాతృమూర్తి రాజ్యలక్ష్మి మృ డిసెంబర్ 20వ తేదీన అనారోగ్యంతో మృతి చెందారు ఈ సందర్భంగా సురేష్ కుమార్ కుటుంబ సభ్యులను భద్రాచలం శాసనసభ్యుడు డాక్టర్ తెల్లం వెంకట్రావు మంగళవారం పరామర్శించారు. రాజ్యలక్ష్మి మృ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ కుటుంబానికి సానుభూతిని సంతాపాన్ని ఎమ్మెల్యే తెలిపారు సురేష్ కుమార్ అన్నదమ్ములైన శివకుమార్ జయశంకర్ లను పరామర్శించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లంక శ్రీనివాసరావు బైరెడ్డి సీతారామారావు కుంజా శ్రీనివాసరావు పలువురు గ్రామపంచాయతీ సర్పంచ్ లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడలు ప్రారంభం

**దుమ్ముగూడెం . ప్రభాతవార్త:** సీఎం కప్ క్రీడలను దుమ్ముగూడెం మండలంలోని పలు క్లస్టర్లలో మంగళవారం అధికారులు ప్రారంభించారు కొత్తపల్లి ఆశ్రమ పాఠశాలలో దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ ఎంపీడీవో వివేక్ రామ్ లు సీఎం కప్ క్రీడలను ప్రారంభించారు అలాగే రేగుబల్లి వన్ క్లస్టర్ పరిధిలోని గ్రామ పంచాయితీ లు నరసాపురం గ్రామంలో ఉన్న సూదిరెడ్డి నాగిరెడ్డి ఆది లక్ష్మమ్మ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ క్రీడలు ప్రారంభమయ్యాయి ఈ కార్యక్రమాల్లో పలువురు హెచ్ఎంలు ఉపాధ్యాయులు విద్యార్థులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.






## అనారోగ్య బాధితులకు వసుధ ఫౌండేషన్ ఆర్థిక సహాయం

**భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :**



భద్రాచలం పరిసర అటవీ ఏజెన్సీ ప్రాంతంలో గల లక్ష్మీ మ్మపురం గ్రామ నివాసి వల్లలా వెంకన్న మరియు బూరుగువాయి తండా గ్రామ నివాసి బాధవత్ నరేష్‌లకు అనారోగ్య కారణంగా శరీరం సహకరించక బాధ పడుతున్నారు. ఈ విషయం ను వసుధ ఫౌండేషన్ వారికి శ్రీనివాస్ రాజు ద్వారా తెలియజేయగా వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి పదివేల రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం మంజూరు చేశారు.ఈ ఆర్థిక సహాయాన్ని ఎట్టపాక సీఐ కన్నప్పరాజు, ఎస్ఐ అప్పలరాజు చేతుల మీదుగా మంగళవారం ఇరువురి కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా సిఐ ఎస్ఐ లు... వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట్రామరాజు సేవలను కొనియాడారు.

## మనోహరంగా రామయ్య కళ్యాణం

**భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం మనోహరంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు,ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్స వమూర్తులను చిత్రకూట మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా దేవస్థానం ప్రధానార్చకుడు కోటి రామస్వరూప్ ఆచార్యులు... శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షింతలు పంపిణీ చేశారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

దుమ్ముగూడెం ..ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలోని వివిధ గ్రామాల్లో ఇటీవల అనారోగ్యం పాలై చికిత్స పొందిన 15 మంది కి భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతులమీదుగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించారు మంగళవారం లక్ష్మీ నగరం గ్రామంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద బాధిత కుటుంబాలకు ఈ చెక్కులను ఆయన అందజేశారు.



### - పలు కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ..

మండల పరిధిలోని చిన్న బండిరేవు గ్రామంలో మృతిచెందిన బండి రమేష్ బోడ మల్లయ్య మృతదేహాలకు భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు నివాళులర్పించారు వారి కుటుంబానికి సానుభూతిని సంతాపాన్ని తెలిపారు అలాగే అదే గ్రామంలో ఇటీవల మృతి చెందిన తంత్రపల్లి నరసయ్య కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లంక శ్రీనివాసరావు కుంజా శ్రీనివాసరావు మట్టా శివాజీ పలువురు గ్రామపంచాయతీ సర్పంచ్ లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ బాదావత్ రవిని ప్రశంసించిన జిల్లా ఎస్పీ

జూలూరుపాడు, ప్రభాతవార్త, జనవరి 20:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రోహిత్ రాజు ఐపీఎస్, జూలూరుపాడు పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ బాదావత్ రవిని ప్రశంసించారు. జిల్లా కార్యాలయంలో జరిగిన ప్రత్యేక సమావేశం సందర్భంగా ఎస్పీ చేతుల మీదుగా ఎస్సై ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. పోలీస్ స్టేషన్లో కేసుల పరిష్కారం, సత్వర న్యాయం, నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణకు తగు చర్యలు తీసుకోవడంతో పాటు ఓ గంజాయి కేసులో పిడి యాక్ట్ నమోదు చేయడం వంటి కేసుల్లో ఉత్తమ పనితీరు పట్ల ఎస్సై బాదావత్ రవి ప్రశంసలు అందుకున్నారు.



## పౌరాణిక పద్య నాటక ప్రదర్శన కోసం శిక్షణ ప్రారంభం

జూలూరుపాడు, ప్రభాతవార్త, జనవరి 20:

మండల పరిధిలోని పాపకొల్లు గ్రామంలో మే నెల 11,12 తేదీల్లో పంచముఖ ఆంజనేయ స్వామి వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శ్రీకృష్ణరాయబారం పౌరాణిక పద్య నాటకాన్ని ప్రదర్శించేందుకు స్థానిక కళాకారుల ఆధ్వర్యంలో మంగళవారం శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర నాటక సమాజల సమాఖ్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పాకాలపాటి రోశయ్య చౌదరి హాజరయ్యారు. స్థానిక ఉమా సోమలింగేశ్వర స్వామి ఆలయం, కోట



మైసమ్మ తల్లి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. విష సంస్కృతిని వెల్లువలా విస్తరింపచేస్తున్న సినీ, టీవీ, సోషల్ మీడియా రంగాల నుండి మన సమాజాన్ని రక్షి ంచుకోవడానికి మన సాంప్రదాయ, ప్రాచీన కళలు, నాటకాలను పల్లెల్లో ప్రదర్శించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. ఈ పూజా కార్యక్రమంలో పాపకొల్లు గ్రామ పంచాయతీ సర్పంచ్ బాదావత్ రాంబాబు, ఉప సర్పంచ్ తోట రామారావు, శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి నాట్య కళామండలి సభ్యులు, నిర్వాహకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## గుండెపోటుతో మరణించిన కార్మికుడి కుటుంబానికి "ఏఐటీయూసీ" బాసట

ములకలపల్లి, జనవరి 20 ప్రభాతవార్త :

మండలంలోని పాత గంగారం గ్రామపంచాయతీ కార్మికుడు మీడియం ముత్యాలు ఇటీవల గుండెపోటుతో అకాల మరణం చెందడం పట్ల ఏఐటీయూసీ నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. మంగళవారం ముత్యాలు స్వగృహాన్ని సందర్శించిన నాయకులు, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ముత్యాలు మరణంతో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఆ కుటుంబానికి అండగా నిలిచేందుకు ఏఐటీయూసీ నాయకులు ముందుకు వచ్చారు. వారి దశదినకర్మల ఖర్చుల నిమిత్తం 50 కేజీల బియ్యాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఎస్కే జబ్బార్ మాట్లాడుతూ.. మండలంలోని కార్మికులు ఎవరైనా ఆపదలో ఉన్నప్పుడు ఒకరికొకరు తోడుగా నిలవాలని పిలుపునిచ్చారు. "తోటి కార్మికుడు కష్టాల్లో ఉన్నప్పుడు మనకు తోచిన సహాయం అందించడం మన బాధ్యత. కేవలం ఆర్థిక సాయమే కాకుండా, వారిని పరామర్శించి ధైర్యం చెప్పడం ద్వారా ఆ కుటుంబాల్లో మనోధైర్యాన్ని నింపవచ్చు," అని ఆయన పేర్కొన్నారు. ఈ పరామర్శ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మిక సంఘం ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గద్దల మహేష్, నాయకులు చాప వెంకటేష్, చిట్టిబాబు, కొరస పొట్టి, కుంజా రవి, రాము తదితరులు పాల్గొన్నారు.



## మహా జాతర మేడారం చరిత్రలో సువర్ణాధ్యాయం

### - పినపాక ఎమ్మెల్యే పాయం




మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 20:

వనదేవతల మహా జాతర జరిగే మేడారం చరిత్రలో సువర్ణాధ్యాయం వెయ్యేళ్లు నిలిచేలా అభివృద్ధి అని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరులో విలేకరులతో మాట్లాడారు. దక్షి ణాది కుంభమేళాకు జాతీయ స్థాయి గుర్తింపు తెచ్చిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిదే అన్నారు. కోట్లాది మంది భక్తుల తరఫున ముఖ్యమంత్రికి ఆయన ప్రత్యేక కధన్యవాదాలు తెలిపారు. ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర, దక్షి ణాది కుంభమేళాగా పేరుగాంచిన మేడారం సమ్మక్కసారలమ్మ జాతర నిర్వహణకు, శాశ్వత అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం ఏకంగా రూ. 251 కోట్లు కేటాయించి, చరిత్రలో నిలిచిపోయేలా అభివృద్ధి చేయడం పట్ల ఎమ్మెల్యే పాయం హర్షం వ్యక్తం చేశారు. మేడారంలో నూతనంగా నిర్మించిన గద్దెలను ముఖ్యమంత్రి ప్రారంభించిన సందర్భంగా సంతోషంగా ఉందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా, కేవలం తాత్కాలిక ఏర్పాట్లకే పరిమితం కాకుండా, రాబోయే వెయ్యేళ్ల వరకు చెక్కుచెదరని విధంగా రాతి కట్టడాలతో శాశ్వత నిర్మాణాలు చేపట్టడం సీఎం రేవంత్ రెడ్డి దూరదృష్టికి నిదర్శనమన్నారు. రూ. 251 కోట్లతో మేడారం రూపురేఖలు మార్చడం ద్వారా తల్లుల చరిత్రను చిరస్థాయిలో నిలిపారని కొనియాడారు. సమ్మక్క సారలమ్మ జాతర కేవలం తెలంగాణకు మాత్రమే పరిమితమైనది కాదని, ఇది దేశంలోని వివిధ రాష్ట్రాల భక్తులు విశ్వసించే మహా జాతర అని అన్నారు. కుల, మత, ప్రాంతాలకు అతీతంగా కోట్లాది మంది భక్తులు తరలివచ్చే ఈ పండుగను ఒక జాతీయ ఉత్సవంగా పరిగణించి ఏర్పాట్లు చేయడం అభినందనీయమన్నారు. మేడారం జాతరను ఇంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని అభివృద్ధి చేసినందుకు కేవలం ఆదివాసీలే కాకుండా.. దేశం నలుమూలల నుండి వచ్చే కోట్లాది మంది భక్తులంతా హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. సామాన్య భక్తుడిలా కుటుంబ సమేతంగా వచ్చి, తులాభారం వేసి మొక్కులు చెల్లించడం ద్వారా సీఎం గారు భక్తిభావానికి, సంప్రదాయానికి పెద్దపీట వేశారని అన్నారు. మేడారం ప్రాంగణం, స్వాగత ద్వారాలు, జంపన్న వాగు స్నానఘట్టాలు, సెంట్రల్ లైటింగ్ వంటి ఏర్పాట్లు భవిష్యత్ తరాలకు ఆదర్శంగా ఉన్నాయని పేర్కొన్నారు. మేడారం అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, అలాగే మంత్రులు సీతక్కకి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి సమస్త భక్తజనం తరఫున, పినపాక నియోజకవర్గ ప్రజల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ఎంపిక చేసిన రెవెన్యూ గ్రామాలలో రీ సర్వేకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

### - సిసిఎల్ఎ కమిషనర్ లోకేష్ కుమార్

**ఖమ్మం, జనవరి 20, ప్రభాతవార్త:** ఎంపిక చేసిన రెవెన్యూ గ్రామాలలో





రీ సర్వేకు ఏర్పాట్లు పూర్తి చేయాలని సిసిఎల్ఎ కమిషనర్ లోకేష్ కుమార్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ లోని సిసిఎల్ఎ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు (రెవెన్యూ), సర్వే ల్యాండ్ అధికారులతో భూభారతి గ్రామాల రి సర్వే పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిసిఎల్ఎ కమిషనర్ మాట్లాడుతూ, జిల్లాల వారీగా రీ సర్వేకు ఎంపికైన గ్రామాలలో ప్రక్రియ చేపట్టేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. లైసెన్స్డ్ సర్వేయర్లను ఆయా మండలాలకు కేటాయించాలని, 2వ గెజిట్ నోటిఫికేషన్ జారీ అనంతరం పూర్తి శాస్త్రీయ పద్ధతిలో సర్వే చేపట్టాలని, 22ఎ జాబితాను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాలకు ఇప్పటివరకు 3500మంది లైసెన్స్ సర్వేయర్లను కేటాయించినట్లు, ఈ నెలలో మరో 2000 మందిని కేటాయించనున్నట్లు తెలిపారు. కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో నక్షాలు లేని ములుగుమాడు గ్రామాన్ని పైలట్ ప్రాజెక్ట్ గా తీసుకొని సర్వే ప్రక్రియ చేసినట్లు తెలిపారు. 2వ గెజిట్ నోటిఫికేషన్ జారీ తర్వాత కార్యక్రమం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని, లైసెన్స్డ్ సర్వేయర్లను మండలాల వారీగా కేటాయించి సమన్వయం చేసుకుంటామని తెలిపారు. 22 ఎ నిషేధిత భూముల జాబితాను సిసిఎల్ఎ కు అందించడం జరుగుతుందని తెలిపారు. అవసరమున్న చోట సబ్ రిజిస్ట్రార్, రెవెన్యూ కార్యాలయ నూతన భవనాల నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. భూ భారతి ఎన్ని స్లాట్ బుకింగ్ అయ్యాయి, ఎన్ని పూర్తి చేసినవి రోజువారీ నివేదిక సమర్పించాలన్నారు. స్లాట్ బుకింగ్ ప్రకారం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రెవెన్యూ కార్యాలయాలకు కావాల్సిన కంప్యూటర్ లు, ప్రింటర్ల సేకరణకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎం. రాజేందర్, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, ఖమ్మం అర్బన్, రఘునాథపాలెం మండల తహశీల్దార్లు సైదులు, శ్వేత, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి అండగా ఫోటోగ్రాఫర్స్..

దుమ్ముగూడెం . ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని చిన్న బండిరేవు గ్రామానికి చెందిన బండి రమేష్ (33) ఫోటోగ్రాఫర్ సోమవారం మృతి చెందాడు మృతదేహాన్ని దుమ్ముగూడెం మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం చిన్న బండి రేవు గ్రామంలో సందర్శించి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా జిల్లా అసోసియేషన్ తరపున 5000 రూపాయలు మండల అసోసియేషన్ తరపున 5000 రూపాయలను కలిపి పది వేల రూపాయలను మృతుని కుటుంబానికి అందజేశారు ఈ సందర్భంగా పలువురు ఫోటోగ్రాఫర్లు మాట్లాడుతూ రాష్ట్ర సంఘం ఇటీవల ప్రవేశపెట్టిన కుటుంబ భరోసా పథకం రమేష్ కుటుంబానికి త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టనున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా జాయింట్ కార్యదర్శి విజయ్ కార్యదర్శి రవి కోశాధికారి శ్యామల రవివర్మ సూరిబాబు పిలక నాగేశ్వరరావు పవన్ చినబాబు రమేష్ అనిల్ సునీల్ బాబి తదితర ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి...

**- జిల్లా ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్**




**కొత్తగూడెం, జనవరి 20 ప్రభాతవార్త:** త్వరలో జరగబోయే మున్సిపల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలను ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్ అన్నారు. ఎన్నికలను సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు గాను ఆర్ఓలు, ఏఆర్ఓలు కు మంగళవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశం మందిరంలో ఒకరోజు శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఉపాధి అధికారి కె. శ్రీరామ్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో ఆర్ఓలు, ఏఆర్ఓల విధులు, బాధ్యతలను విస్తృతంగా వివరించారు. నోటీసుల జారీ నుంచి ప్రారంభించి నామినేషన్ల స్వీకరణ, నామినేషన్ల పరిశీలన , పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితా ప్రకటించడం, ఎన్నికల గుర్తుల కేటాయింపు విధానం, బ్యాలెట్ పేపర్ల ముద్రణ, పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ, పోలింగ్ స్టేషన్ల పరిశీలన, పోలింగ్ మెటీరియల్ పంపిణీ, ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించడం, ఓట్ల లెక్కింపు తదితర అంశాలపై స్పష్టమైన మార్గదర్శకాలు అందించారు.ఎన్నికల నిర్వహణలో పూర్తి అవగాహన కలిగి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని అధికారులు సూచించారు. మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో ఉపయోగించే ఫారాలపై, ముఖ్యంగా నామినేషన్ ఫారాల భర్తీ విధానం, జాగ్రత్తలు తదితర అంశాలను ట్రైనింగ్ అడిషనల్ నోడల్ అధికారి పి. సాయి కృష్ణ వివరించారు. అలాగే, గత ఎన్నికల సమయంలో ఎదురైన అనుభవాలు, సమస్యలు, వాటి పరిష్కారాలపై ఎంపీడీవో శ్రీనివాస్ వివరించారు. శిక్షణలో ప్రత్యేకంగా, బ్యాలెట్ పేపర్లు మరియు పోలింగ్ బాక్స్‌ల ద్వారా నిర్వహించే పురపాలక ఎన్నికల సమయంలో ప్రిసైడింగ్ అధికారులు తమ విధుల్లో అప్రమత్తంగా, జాగ్రత్తగా ఉండాల్సిన అవసరాన్ని, వార్డుల వారీ పోలింగ్ కేంద్రాలను సమగ్రంగా పర్యవేక్షి ంచి ఎన్నికల ప్రతి దశను నియమాలకు అనుగుణంగా నిర్వహించవలసిన విధానాన్ని అధికారులు హైలైట్ చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాత, పాటు సుమారు 200 మంది ఆర్ఓలు, ఏఆర్ఓలు పాల్గొన్నారు.

## పంచాయతీ రాజ్ డిప్యూటీ కమిషనర్‌ను కలిసిన ఉద్యోగులు...



**చుంచుపల్లి, జనవరి 20 ప్రభాతవార్త:** తెలంగాణ పంచాయతీ రాజ్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు పులిగంటి వెంకటేశ్వర్లు, సంఘ సభ్యులు కలిసి పంచాయతీ రాజ్ డిప్యూటీ కమిషనర్ విద్యాలతను స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయం లో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నాల్గవ తరగతి ఉద్యోగుల సమస్యలను అర్హత గల వారికి వెంటనే ప్రమోషన్స్ ఇప్పించాలని, యూనిఫామ్స్ ఇప్పించాలని, గతంలో ఇచ్చేటువంటి స్టిచ్చింగ్ చార్జెస్ ఇప్పుడు సరిపోవడంలేదని వాటిని పెంచాలని సంఘం తరఫున కోరడం జరిగింది దానికి కమిషనర్ సానుకూలంగా స్పందించారు.

## సీఎం కప్ పోటీలు ప్రారంభం...



**చుంచుపల్లి, జనవరి 20 ప్రభాతవార్త:** స్థానిక విద్యానగర్ పరిధిలో సెయింట్ జేవియర్ స్కూల్లో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి సీఎం కప్ పోటీలు ప్రారంభమయ్యాయి. విద్యానగర్ గ్రామ సర్పంచ్ బుక్య శాంతి శ్రీ , బాబు క్యాంప్ గ్రామ సర్పంచ్ నునావత్ కుమారి, విద్యానగర్ ఉప సర్పంచ్ వాసిరెడ్డి మురళి, ఎంపీడీవో సుభాషిణి, ఎమ్మార్వో పి. కృష్ణ, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షి ంచారు.

## శేషగిరినగర్‌లో ప్రభుత్వ మెగా మెడికల్ క్యాంపు




**లక్ష్మి ్మదేవిపల్లి, జనవరి 20 ప్రభాతవార్త:** లక్ష్మీ ్మదేవిపల్లి మండలం శేషగిరి నగర్ గ్రామంలో ప్రభుత్వ మెగా మెడికల్ క్యాంపును మంగళవారం నిర్వహించడం జరిగినది. ఈ మెడికల్ క్యాంపులో 70 మంది ప్రజలు సద్వినియోగం చేసుకుని బ్లడ్ టెస్ట్ యూరిన్ టెస్ట్, ఎక్స్రేలు టెస్ట్ లు నిర్వహించి వారి వారి అనారోగ్యా న్ని బట్టి మందులు ఇవ్వడం జరిగినది, ప్రభుత్వ ఆసుపత్రులలో శ్వాస కోశ, ఇతరత్రా జబ్బులతో ఇబ్బంది పడుతున్న, పెద్దలకు, చిన్న లకు, సరియైన వైద్యం, మందులు, అందక అటు ప్రైవేటు హాస్పిటల్ లో డబ్బులు పెట్టలేక ఇబ్బంది పడే పేద ప్రజలు చాలామంది ఉన్నారు, కావున రాష్ట్ర ప్రభుత్వం ఇంకా మెరుగైన వైద్యం, మందులు అందించాలని ప్రజలు అభిప్రాయపడుతున్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ సంజీవిని సుస్మిత, సర్పంచ్ కృపా రేచల్, ఉప సర్పంచ్ రామ్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ కరిష రత్నకుమారి, మరియు మెడికల్ టీం ఎక్స్రే టెక్నీషియన్ సాయి కుమార్, టీబి టెక్నీషియన్ రఫేల్, ఏం ఎల్ హెచ్ పి, లతా జ్ఞానేశ్వరి, చిట్టెమ్మ సూపర్వైజర్, ఏఎన్ఎం మోనిక, ఆశా వర్కర్స్ దేవి, స్వర్ణలత, ఆదిలక్షి ్మ, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వాసవి మాత ఆత్మార్పణం దినోత్సవం





**పాల్వంచ టౌన్, జనవరి 20 ప్రభాతవార్త:** ఆర్యవైశ్యుల కుల దైవం శ్రీ వాసవి మాత ఆత్మార్పణం దినోత్సవం సందర్భంగా నటరాజ్ సెంటర్ అపోలో మెడికల్ దగ్గర నుండి లలిత పరమేశ్వరి అమ్మవారి గుడి దాకా పల్లకిలో అమ్మవారిని పాటలతో కీర్తనలతో అనేకమంది వాసవి అమ్మవారి సేవాదళ్ సభ్యులచే ఊరేగింపుగా తీసుకెళ్లారు. అక్కడ గర్భ గుడిలో ఉన్న పంచలోహంతో ఉన్న వాసవి మాత అమ్మవారికి వేద పండితులు గోవిందా చార్యులు ఆధ్వర్యంలో అభిషేకములు, పూజలు, అష్టోత్తరములు, జరిపించారు. ఆర్యవైశ్యుల కులదైవం వాసవి అమ్మవారు ఆత్మగౌరవానికి ప్రత్యేకగా ఆదిపరాశక్తిగా అవతరించి హోమగుండమును ఏర్పాటు చేసుకొని ఆత్మార్పణం చేసుకోని ఆర్యవైశ్యులకు కులదైవం వాసవి మాతగా అయింది. ఈ కార్యక్రమంలో పాల్వంచ ఆర్యవైశ్య మండల అధ్యక్షులు, వాసవి క్లబ్ నాయకులు చలవాది ప్రకాష్, పెండ్యాల రోజాలక్షి ్మ, చలవాది రాజ్యలక్ష్మి, దారా నరసింహారావు, కొప్పారపు వీరబాబు, బండారు శ్రీనివాస్, మిట్టపల్లి మధు, దేవి ప్రసాద్, పెండ్యాలసతీష్, బచ్చు శ్రీనివాస్, మాలే రాజేష్, గర్రె శివ, అరవపల్లి వెంకటేశ్వరరావు, అపోలో ప్రకాష్, వంకదార ఇందిరా, తాటికొండ స్వప్న, అయిత ఝాన్సీ వాసవి, జూలూరి మణి, బిందు,నాగ, భారతి, బచ్చు హరీష, భక్తులు పాల్గొన్నారు.




## రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన అవసరం : జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**- ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి**

**- కేఎల్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో అవగాహనా...**



**పాల్వంచ క్రైమ్, జనవరి 20 ప్రభాతవార్త:** రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి, ప్రజలలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినూత్న కార్యక్రమమే ఖఅరైవ్అలైవ్2026ఖ అని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. రోడ్డు ప్రమాదాలను నియంత్రించడానికి ప్రజలకు అవగాహన కల్పించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాడు పాల్వంచలోని కేఎల్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలోని విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాల్వంచ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు. పాల్వంచ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు. ముందుగా కొన్ని వీడియోలు, ప్రజెంటేషన్ ద్వారా రోడ్డు భద్రతా నియమాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... హెల్మెట్ వినియోగం,సీటు బెల్ట్ ప్రాధాన్యత,డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాల గురించి వివరించారు.రోడ్డు భద్రతా నియమాలను పాటించడంలో స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే చాలావరకు రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని అన్నారు.రోడ్డుపై విధులలో ట్రాఫిక్ పోలీసులు ఉన్నా,లేకపోయినా వాహనాలను నడిపేటప్పుడు నియమ,నిబంధనలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని కోరారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను గౌరవించి తమ ప్రాణ భద్రతతో పాటు,ఇతరుల భద్రతకు కూడా సహకరించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.డ్రంక్ అండ్ డ్రైవ్,ర్యాష్ డ్రైవింగ్,సెల్‌ఫోన్ డ్రైవింగ్,రాంగ్ రూట్,సిగ్నల్ జంపింగ్,ఓవర్ లోడ్ వలన కలిగే ప్రమాదాల గురించి వివరించారు.విద్యార్థి దశలో ప్రతి ఒక్కరూ తమ తల్లీదండ్రుల ఆశయాలకు తగ్గట్టుగా నడుచుకుంటూ మంచిగా చదువుకుని క్రమశిక్షణతో ఉన్నతస్థాయికి ఎదగాలని అకాక్షి ంచారు. అనంతరం సైబర్ నేరాలపై ఎస్పీ అవగాహన కల్పించారు.అత్యాశకు పోయి త్వరితగతిన డబ్బును సంపాదించాలనే ఆలోచనతో చాలామంది సైబర్ నేరాల బారిన పడి కష్టపడి సంపాదించిన నగదును కోల్పోతున్నారని తెలిపారు. చదువుకున్నవారే ఎక్కువమంది సైబర్ నేరాలు మారిన పడుతున్నారని తెలిపారు.ఓటీపి,హనీ ట్రాప్,ఆన్లైన్ ట్రేడింగ్,సోషల్ మీడియాల ద్వారా ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాల గురించి వివరించారు.

**- గంజాయి సేవిస్తూ పట్టుబడితే జైలుకే...**

ప్రభుత్వ నిషేధిత గంజాయిని ఎవరైనా సరఫరా చేస్తున్నట్లు గానీ, సేవిస్తున్నట్లు గానీ తెలిస్తే వెంటనే పోలీసువారికి సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు. చాలామంది యువత గంజాయి మత్తుకు బానిసలై తమ అమూల్యమైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ఎవరైనా గంజాయి సేవిస్తూ పోలీసులు పట్టుబడితే కేసు నమోదు చేయడమే కాకుండా జైలుకు పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్,జిల్లా రవాణాధికారి భూషితా రెడ్డి, మోటారు వాహనాల అధికారి వెంకట రమణ, కళాశాల



చైర్మన్ నాగమణి, డైరెక్టర్ సిద్దార్థ రెడ్డి,పాల్వంచ సీఐ సతీష్,ఎస్సై సుమన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# బోనకల్ ప్రాథమిక పాఠశాలలో సీఎం కప్ క్రీడలను ప్రారంభించిన సర్పంచ్ బానోతు జ్యోతి

**బోనకల్, ప్రభాతవార్త:** మండల కేంద్రమైనబోనకల్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో సీఎం కప్ క్రీడలను సర్పంచ్ బానోతు జ్యోతి, ఉప సర్పంచ్ కొండ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి. వారు మాట్లాడుతూ... విద్యతో పాటు క్రీడలు కూడా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. క్రీడల ద్వారా శారీరక ఆరోగ్యం, మానసిక ధైర్యం, క్రమశిక్షణ మరియు పోటీ స్ఫూర్తి పెరుగుతాయని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు క్రీడల్లో రాణించి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందాలని ఆకాంక్షి ంచారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడలను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామపంచాయతీ తరఫున క్రీడలకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి, పాఠశాల



ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామపంచాయతీ సభ్యులు, విద్యార్థులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి.

# బోనకల్ గ్రామాభివృద్ధికి మరో ముందడుగు

## - ఈజీఎస్ నిధులతో పశువులకు షెడ్ల నిర్మాణ పనులు

## చేపట్టిన బోనకల్ గ్రామ సర్పంచ్ బానోత్ జ్యోతి



**బోనకల్, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన బోనకల్ గ్రామంలో పశుపోషణకు ప్రాధాన్యతనిస్తూ ఈజీఎస్ (ఉపాధి హామీ) నిధులతో పశువుల కోసం షెడ్ల నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ బానోత్ జ్యోతి , ఉపసర్పంచ్ కొండ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామంలోని పశువుల పెంపకదారులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలనే లక్ష్యంతో ఈ పనులు ప్రారంభించినట్లు వారు తెలిపారు.ఈ పశు షెడ్ల నిర్మాణం ద్వారా పశువులకు ఎండ, వర్షం నుంచి రక్షణ లభించడంతో పాటు ఆరోగ్య పరిరక్షణకు కూడా ఉపయోగపడుతుందని గ్రామస్తులు తెలిపారు. అలాగే ఈజీఎస్ పనుల ద్వారా గ్రామంలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కలగడంతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతం లభిస్తోందన్నారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రజాప్రయోజన పనులను మరిన్ని చేపడతామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కోల రాజేశ్వరి, 2.వ వార్డు సభ్యుడు మరిదు శేషు, గ్రామపంచాయతీ సభ్యులు, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పిడిఎస్‌యూ 23వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**భద్రాచలం క్రైమ్, ప్రభాతవార్త :**

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం, భద్రాచలం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో జనవరి 23,24,25 తేదీల్లో ఖమ్మం పట్టణంలో జరగనున్న 23వ రాష్ట్ర మహాసభల గోడపత్రికను భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిడిఎస్ యూ జిల్లా కార్యదర్శి మునిగెలా శివ ప్రశాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యా రంగం సంక్షోభంలో ఉందని, ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో మౌలిక సదుపాయాలు లేవనీ, సంక్షేమ వసతి గృహాలలో చదువుకునే విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారనీ, ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలు కావట్లేదని, ప్రభుత్వం మధ్యాహ్నం భోజనం కోసం ఒక్కో విద్యార్థి పై వెచ్చించే డైట్ చార్జీలు సరిపోవట్లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విచారంగంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని కోరారు. రాష్ట్రంలో పాఠశాల విద్యను గాడిలో పెట్టేందుకు ఎంఈఓ, డీఈవో, డిప్యూటీ డిఇఓ రెగ్యులర్ పోస్టులను భర్తీ చేయాలన్నారు.




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యల పరిష్కారానికి తగు చొరవ చూపాలని కోరారు. 23వ రాష్ట్ర మహాసభలలో రాష్ట్రంలో విద్యారంగం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చించనున్నట్లు, పలు తీర్మానాలు చేసి ఆయా సమస్యలపై భవిష్యత్తులో పోరాటాలు రూపకల్పన చేయనున్నట్లు తెలిపారు. 23వ తేదీన వేలాదిమంది విద్యార్థులతో భారీ ప్రదర్శన, బహిరంగ సభ ఉంటుందనీ విద్యార్థులు వేలాదిగా హాజరై జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు జార్జి, ప్రవీణ్, సందీప్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం

**పెనుబల్లి, జనవరి 20, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని అడవిమల్లెల తెలంగాణా క్రీడా ప్రాంగణం నందు మంగళ వారం సీ ఎం కప్ క్రీడలు ప్రారంభమయ్యాయి. మండల పరిధిలోని అడవిమల్లెల, కొండ్రుపాడు, సురయ్యబంజర్ తండా, కారాయిగూడెం,అగ్రహారం గ్రామ పంచాయతీల పరిధిలోని క్రీడాకారులకు అనేక అంశాల్లో పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీల సర్పంచ్ లు, కార్యదర్శులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



# మొక్కజొన్న పంటపై డ్రోన్లు సహాయంతో పిచికారి



**కల్లూరు, జనవరి 20, ప్రభాతవార్త:**

కల్లూరు మండల పరిధిలోని రైతులు మొక్కజొన్న పంటపై సాంకేతిక సహాయంతో డ్రోన్లతో మొక్కజొన్న పంటపై క్రిమిసంహారమందులను పిచికారి చేస్తున్నారు. కల్లూరు మండల పరిధిలోని ఈ సీజన్కు 1100 ఎకరాలలో రెండు మూడు రకాల వంగడాల మొక్కజొన్న పంటల ను చిన్న కోరుకొండి, పెద్ద కోరుకొండి ,తాళ్లూరు వెంకటాపురం, కల్లూరు, లక్ష్మీ పురం, తదితర గ్రామాలలో మగ ,ఆడ పలు రకాల వంగడాలతో రైతులు రబీ సీజన్లో ఈ పంటను ఈ ప్రాంతంలో సాగు చేస్తున్నారు. దీనికిగాను చిన్న పవర్



స్ప్రేయర్లతో క్రిమిసంహారక మందులను పిచికారి చేయడం కష్టంగా ఉంటుంది కావున సాంకేతికతో డ్రోన్ సహాయంతో గ్రామీణ ప్రాంతాలలో తేలికపాటిగా మందులను పిచికారి చేస్తున్నారు దీనికిగాను రైతులకు మొక్క జొన్న పంటపై పిచికారి చేసే విధానం సాగు విధానంపై వ్యవసాయ శాఖ అధికారిని రూప, ఏఈవోలు పలు గ్రామాలలో ఎప్పటికప్పుడు రైతులకు యాజమాన్య పద్ధతులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.




# ఫార్మర్ రిజిస్ట్రీ రైతులందరూ తప్పనిసరిగా చేసుకోవాలి

## - మధిర ఏడిఏ విజయచంద్ర..

**మధిర జనవరి 20 ప్రభాతవార్త:**



రైతులందరూ తప్పనిసరిగా రైతులుగా నమోదులు (ఫార్మర్ రిజిస్ట్రేషన్) తప్పనిసరిగా చేయించుకోవాలని వ్యవసాయ సంచాలకులు విజయ్ చంద్ర రైతులను కోరారు. మంగళవారం మధిర మండలంలోని దెందుకూరు చిలుకూరు గ్రామంలో జరుగుతున్న ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టాదారు పాస్ పుస్తకం ఉన్న రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రీ కచ్చితంగా చేసుకోవాలని సూచించారు. ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు చేసుకున్న రైతులకు 11 అంకెల ఐడి జనరేట్ అవుతుంది . ఈ ఐడి తోనే భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వ పథకాలు అయినా పిఎం కిసాన్, పీకేవీ వై, ఆర్కె వి వై, ఎన్ ఎఫ్ ఎస్ ఎం, ఎన్ ఎఫ్ ఎన్ ఎం పథకాలు అమలవుతాయి. ఇప్పుడు చేసుకోకపోతే వారికి వచ్చే విడత పిఎం కిసాన్ నగదు ఆపివేయబడుతుందని చెప్పారు. అందువల్ల రైతులందరూ తప్పనిసరిగా ఈ ఫార్మర్ రిజిస్ట్రీని త్వరగా పూర్తి చేసుకోవాలని కోరారు . ఈ ఫార్మర్ రిజిస్ట్రీని ఎక్కడినుంచైనా చేసుకునే వెసులుబాటు ప్రభుత్వం కల్పించిందన్నారు. సొంత ఊర్లో కాకుండా బయట ఉన్నవారు దగ్గర్లో ఉన్న మీసేవ దగ్గరికి వెళ్లి ఆధార్ కార్డు చూపించి ఈ ఫార్మర్ రిజిస్ట్రీని చేసుకోవచ్చని చెప్పారు. ఊర్లో ఉన్న రైతులందరూ సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి దగ్గరికి వెళ్లి దీనిని చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సాయి దీక్షి త్, వ్యవసాయ విస్తరణ అధికారులు సుష్మ ప్రవళిక మరియు రైతులు పాల్గొన్నారు.

# ఐద్వా జాతీయ మహాసభలు సందర్భంగా జెండా, వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**బోనకల్, ప్రభాతవార్త :**



ఈనెల 25వ నుండి 28వ తేదీ వరకు హైదరాబాద్ మహానగరంలో జరుగుతున్న మహిళా సంఘం జాతీయ మహాసభలు సందర్భంగా మండల కేంద్రంలోని వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట భవనము నందు ఐద్వా జెండాను ఆ సంఘం మధిర డివిజన్ అధ్యక్షురాలు జొన్నలగడ్డ సునీత ఎగరవేశారు అనంతరం ఐద్వా 14వ జాతీయ మహాసభల వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ ఐద్వా జాతీయ మహాసభలు సందర్భంగా ఈ నెల 25వ తేదీన హైదరాబాద్ మహానగరంలో జరిగే బహిరంగ సభకు ఇంటికో మహిళ ఊరుకో వాహనం కదలి రావాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో మహిళా సంఘం మధిర డివిజన్ కమిటీ సభ్యులు తెల్లాకుల రజని, ధరావతు సునిత, నల్లమోతు వాణి, మహిళా సంఘం నాయకులు దారెల్లి పద్మ ,ఆళ్ల పుల్లమ్మ, దారెల్లి నాగేంద్రం, మార్కపుడి రజని, బోయినపల్లి లక్షి ్మ ,నోముల భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలోనే ఇంపోర్టెడ్ రోబోటిక్ మోకాలి మార్పిడి సర్జరీ

## - స్తంబాద్రి ఆసుపత్రి డాక్టర్స్




**ఖమ్మం వైద్య విభాగం, జనవరి 20(ప్రభాతవార్త):** ఇంపోర్టెడ్ రోబోటిక్ మోకాలి మార్పిడి సర్జరీ ఇక నుండి హైదరాబాద్ నగరానికి వెళ్ళవసిన అవసరం లేదని స్తంబాద్రి ఆసుపత్రి డాక్టర్స్ అనిల్, సురేష్, రాఘవేంద్ర,హర్ష తేజ,సుమంత్ అన్నారు. మంగళవారం ఖమ్మం నగరం నెహ్రూ నగర్ స్తంబాద్రి హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ..ఉమ్మడి ఖమ్మం జిల్లా లోనే మొట్ట మొదటి ఇంపోర్టెడ్ రోబోటిక్ మోకాలిమార్పిడి సర్జరీవిజయవంతంగా నిర్వహించామని తెలిపారు.ఖమ్మం స్తంభాద్రి హాస్పిటల్లో ప్రముఖ సీనియర్ రోబోటిక్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్మేదరమెట్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లాలోనే మొట్టమొదటి అత్యాధునిఇంపోర్టెడ్రోబోటిక్ మోకాలి మార్పిడిని పట్వారి గూడెం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకి చెందిన పి కోటేశ్వరికి సర్జరీ విజయవంతంగా నిర్వహించారు.ప్రస్తుతం రోగి ఆరోగ్యం పూర్తిగా నిలకడగా ఉందనిత్వరలో డిశ్చార్జ్ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.ఈ ఇంపోర్టెడ్ రోబోటిక్ సర్జరీ ద్వారా రోగికి తక్కువ రక్తస్రావం తక్కువనొప్పిత్వరితగతిన కోలుకోవటం వంటి అనేక లాభాలు చేకూరినట్లు డాక్టర్ అనిల్కుమార్ మేదరమెట్ల తెలిపారు.లాభాపేక్ష లేకుండా ఆధునిక వైద్య సాంకేతికతను గ్రామీణ, పట్టణ ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని లక్ష్యంతో ఈ సర్జరీని స్తంభాద్రి హాస్పిటల్లో ప్రవేశపెట్టినట్లుపేర్కొన్నారు. డాక్టర్ గట్టినేనిసురేష్ న్యూరో సర్జన్ డాక్టర్ గుమ్మడి రాఘవేంద్ర యూరాలజిస్ట్ డాక్టర్ పేర్ల హత్షేజ కార్డియాలజిస్ట్ డాక్టర్ కృష్ణ సుమంత్ జనరల్ ఫిజీషియన్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మొట్టమొదటిసారి రోబోటేక్ ఇంపోర్టెడ్ నీరిప్లేస్మెంట్ సర్జరీ చేసినందుకు ఆనందం వెలిబుచ్చారు.ఈ సందర్భంగా హాస్పిటల్ యాజమాన్యం మాట్లాడుతూ ఖమ్మం జిల్లా ప్రజలుఇకపై ఇటువంటి అత్యాధునిక ఇంపార్టెంట్ రోబోటిక్ మోకాలి శస్త్ర చికిత్స కోసంమహా నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండాఅత్యున్నత వైద్య సేవలు ఇక్కడేఅందుబాటులో ఉంటాయని తెలిపారు.మహా నగరాలకు దీటుగా ఈ సర్జరీ నీ ఇక్కడ నిర్వహించినందుకు డాక్టర్మేదరమెట్ల అనిల్ కుమార్ తో పాటు స్తంభాద్రి హాస్పిటల్ వైద్య బృందాన్నిపలువురు అభినందించారు.

# హెల్త్ ఇన్సూరెన్స్ ఘరానా మోసాలు

## - ప్రమాదవశాత్తు ఆపద వస్తే చేతులేత్తేస్తున్న వైనం

## - ఆలస్యంగా వెలుగులోకి ఘటన



**ఖమ్మం వైద్య విభాగం,జనవరి20(ప్రభాతవార్త):** ఆరోగ్యపరంగా ఏదైనా ప్రమాదం వచ్చినపుడు తమ కుటుంబ సభ్యులకు హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా ఏమైనా ఆర్ధిక సహాయం లభిస్తుందని భరోసాతో ఏడాదికి వేలలో వారికి డబ్బులు చెల్లిస్తున్నారు.ఇదే ఆసరా చేసుకొని కొన్ని ఇన్సూరెన్స్ కంపెనీలు ఏజెంట్ల ద్వారా ప్రజలను పలు ప్రలోబలను గురిచేస్తూ ఇన్సూరెన్స్ కంపెనీలు తమ వ్యాపారాన్ని మూడు పూలు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నాయి. గత కొన్ని రోజుల క్రితం ఖమ్మం నగరం లోని పాండురంగాపురం అమరావతి నగర్ కాలనీ చెందిన గుర్రం రమణారెడ్డి అనే వ్యక్తి ప్రమాదవశాత్తు కిందపడి తొంటి విరిగి ఒక ప్రైవేట్ హాస్పిటల్ లో వైద్యం చేయించుకొని హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ బాధితులకు మొండి చెయ్యి చూపించడంతో ఆ బాధితుడు లబోదిబో అంటున్నాడు. మంగళవారం ఆ బాధితుడు తన నివాసంలో విలేకరులతో తన బాధను వ్యక్తపరుస్తూ.. భవిష్యత్తులో ఏమైనా ఆరోగ్య సమస్యలు వస్తాయని తలంపుతో జడ్పీ సెంటర్ లోని ఒక ప్రైవేట్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీకి సంవత్సరానికి సుమారు రూ.48000 చెల్లిస్తున్నానని కానీ అదే హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ వారు తనకు ప్రమాదం జరిగిన సందర్భంలో ఎటువంటి ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేయకుండా కాలయాపన చేసి తిరిగి మా పైనే లేనిపోని ఆరోపణలు చేస్తూన్నారని ఆవేదన వ్యక్తపరుస్తున్నారు.మొదట సర్జరీకి రూ.85000 అప్రూల్ ఇచ్చారని సర్జరీ అనంతరం ఇన్సూరెన్స్ కంపెనీ వారు మీ అప్రూవల్ రిజెక్ట్ ఐనదని చెప్పి చెతులేత్తయడం తో చివరికి చేసేదేమి లేక రూ.1,50,000 చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందని బాధితులు ఆవేదన వ్యక్తపరుస్తున్నాడు. మోసం చేసిన హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీపై అధికారులు తగిన చర్య తీసుకోవాలని భాదిత కుటుంబ సభ్యులు కోరుకుంటున్నారు.

# జంక్షన్ల వద్ద ప్రమాదాల నియంత్రణకు పూర్తి స్థాయి చర్యలు

## - జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## - సురక్షిత డ్రైవింగ్ తో రహదారి ప్రమాదాలను నివారించవచ్చు

## - ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

## - కలెక్టరేట్లో రోడ్డు భద్రత కమిటీ చర్యల పురోగతిపై సమీక్షించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం, జనవరి 20, ప్రభాత వార్త :** జిల్లాలో ప్రమాదాలు అధికంగా జరిగే 30 జంక్షన్ ల వద్ద ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ నందు జంక్షన్ లు, ప్రధాన రహదారులపై జరిగే ప్రమాదాల నివారణకు రోడ్డు భద్రత కమిటీ చేపట్టిన చర్యల పురోగతిపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షి ంచారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాలో 30 జంక్షన్ లలో 50 శాతం పైగా ప్రమాదాలు జరుగుతున్నట్లు గుర్తించామని, జంక్షన్ల వద్ద రోడ్డు భద్రతా ప్రమాణాలు చేపడితే ప్రమాదాలు నియంత్రించవచ్చని అన్నారు.30 జంక్షన్ల వద్ద వాహనాల వేగం తగ్గించేందుకు రంబుల్ స్ట్రిప్స్, లేన్ మార్కింగ్, రాత్రి వేళల్లో సరిగ్గా కనిపించేందుకు ఏర్పాట్లు, ఆక్రమణల తొలగింపు, జీబ్రా క్రాసింగ్, సైన్ బోర్డ్స్, బ్లింకర్స్ ఏర్పాటు వంటి చర్యలు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రోడ్డు భద్రత మాసోత్సవాల కార్యక్రమంలో 30 జంక్షన్ల వద్ద రోడ్డు భద్రతా చర్యలు చేపట్టడం ప్రాధాన్యతగా తీసుకోవాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలలో ఒక వ్యక్తి చనిపోతే ఒక కుటుంబం తీవ్రంగా ప్రభావితం అవుతుందని, దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్క అధికారి ప్రత్యేక శ్రద్ధ పెట్టి జంక్షన్ ల వద్ద అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, నేషనల్ హైవే ఇఇ యుగంధర్, పిడి దివ్య, తదితరులు పాల్గొన్నారు.

# అభాగ్యులకు అండగా "వార్త పత్రిక"

## - నిజాలను నిర్భయంగా రాయడంలో తనకు తానే సాటి

## - వార్తా క్యాలెండరును ఆవిష్కరించిన కొత్వాల



**పాల్వంచ టౌన్ జనవరి 20 ప్రభాతవార్త :** ప్రత్యేకమైన కథనాలను ప్రచురిస్తూ అభాగ్యులకు అండగా మేమున్నామని భరోసాను వార్త దినపత్రిక అందిస్తోందని డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచలోని కొత్వాల తన నివాసంలో మంగళవారం రాత్రి వార్త దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ను ఆయన ఆవిష్కరించారు. జరిగిన సంఘటనను కళ్ళకు కట్టినట్లుగా, నిజాలను నిర్భయంగా రాస్తూ వార్తల సేకరణతో పాటు ప్రత్యేక కథనాల ప్రచురణలో తనకు తానే సాటి అని కొనియాడారు. మారుమూల ప్రాంతాల సమస్యల పరిష్కారం కోసం వార్తాపత్రిక అందిస్తున్న సేవలను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం పత్రిక యాజమాన్యానికి విలేకరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ టౌన్ రిపోర్టర్ శివరాం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




# సూరంశెట్టి భాస్కరరావుని పరామర్శించిన శెట్టి రంగారావు



**ఖమ్మం అర్బన్, జనవరి 20(ప్రభాతవార్త):** మధిర నియోజకవర్గం సీనియర్ నాయకులు సూరంశెట్టి భాస్కరరావుని కాంగ్రెస్ జిల్లా నాయకులు శెట్టి రంగారావు పరామర్శించారు.మంగళవారం ఎర్రుపాలెం నందు వారి స్వగృహంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మున్నూరు కాపు సీనియర్ నాయకులు సూరంశెట్టి భాస్కరరావును పరామర్శించిన కాంగ్రెస్ జిల్లా నాయకులు శెట్టి రంగారావు, పసుపులేటి దేవేందర్ మరియు కనిశెట్టి నర్సయ్య తదితరులు ఉన్నారు.రాజకీయంగా కుల సంఘంగా సుదీర్ఘ అనుబంధం వున్న నేపథ్యం వారిదని అన్నారు.వారి ఇంటికి వెళ్లి రాజకీయ, సంఘం విషయాలు చర్చించి వారితో ఒక రెండు గంటలు పాటు చర్చించివారి ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని సంఘం పనులలో మళ్లీ చురుకైన పాత్ర వహించాలని కోరారు.

# మైనార్టీ గురుకులాల ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## - వసతి సౌకర్యంతో కూడిన ఉచిత నాణ్యమైన విద్యను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

**ఖమ్మం, జనవరి 20, ప్రభాతవార్త :** జిల్లా మైనార్టీ గురుకుల పాఠశాలల ప్రవేశాల కోసం, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో చేరాలనుకునే వారు వెంటనే ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పేర్కొన్నారు.తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ ఆధ్వర్యంలో 2026-27 విద్యా సంవత్సరానికి గాను మైనారిటీ గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్లకు సంబంధించిన పోస్టర్ను మంగళవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. మైనారిటీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో గురుకుల విద్యాలయాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. అర్హత కలిగిన మైనారిటీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అడ్మిషన్ల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా నిర్వహించబడుతుందని అన్నారు.ఇంటర్మీడియట్ తో పాటు, 6, 7, 8 తరగతుల్లో ఉన్న బ్యాక్ లాగ్ ఖాళీలను కూడా భర్తీ చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ అడ్మిషన్లకు సంబంధించి గడువులోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎం.డి. ముజాహిద్, తెలంగాణ మైనారిటీ విద్యాసంస్థల ప్రాంతీయ కో ఆర్డినేటర్ ఎం.జె. అరుణ కుమారి, గురుకుల పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్ లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పేదల సొంతింటి కల సాకారం

**- పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు**

**- ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే**

**అశ్వాపురం, ప్రభాతవార్త, జనవరి 20:**



అశ్వాపురం మండలంలోని మల్లెలమడుగు గ్రామంలో మంగళవారం ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. మల్లెలమడుగు గ్రామపంచాయతీలో ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతిష్టాత్మక ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద నిర్మించిన గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొని, లబ్ధిదారుడు రెడ్డి మహేష్ కుటుంబ సభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి అర్హులైన కుటుంబానికి పక్కా ఇల్లు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని, ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా నిరుపేద కుటుంబాలకు భద్రత, గౌరవం లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వరప్రసాద్, ఎపిఓ సీతారామయ్య, హౌసింగ్ఎఈ లు ఉదయ్ కిరణ్, ఉదయ్ కుమార్, ఐటిడిఎ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుకర్, ఎఈ ఐవిఎన్ ప్రసాద్, పార్టీ సీనియర్ నాయకులు గాదే కేశవరెడ్డి, ఒరుగంటి రమేష్ బాబు, భూరెడ్డి వెంకట్ రెడ్డి, మల్లెలమడుగు గ్రామ పంచాయతీ సర్పంచ్ మచ్చా నరసింహారావు, కాంగ్రెస్ నాయకులు ఆవుల రవి, సామ క్రిష్ణారెడ్డి, చుంచు ఏకాంబరం, లంకమల్ల కొండలరావు, బిక్కసాని సత్యనారాయణ, గాదె ప్రతాప రెడ్డి, మట్టా వీరభద్రారెడ్డి, కొండ బత్తుల ఉపేందర్, తెల్లం వీరభద్రం, తూము వీరరాఘవులు, బరాజు సంపత్, బచ్చు వెంకటరమణ, దారపు శ్రీను, వంకా సత్యనారాయణ, సామకూర వెంకన్న, గుర్రం చెన్నయ్య, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గొల్లపల్లి నరేష్, వేముల విజయ్, గొడ్ల నాగేశ్వర రావు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళాశక్తి భవన నిర్మాణంకై స్థల పరిశీలన


**అశ్వాపురం, ప్రభాతవార్త జనవరి 20:**



మొండికుంట గ్రామపంచాయతీ లో ప్రభుత్వ ఆదేశానుసారం నూతనంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్) ఆధ్వర్యంలో మహిళాశక్తి భవనాన్ని నిర్మించుటకు సర్పంచ్ మర్రి సంధ్య ఆధ్వర్యంలో స్థల పరిశీలన చేశారు. మొండికుంట గ్రామ పంచాయతీ లోని విద్యుత్ సబ్ స్టేషన్ ఎదురుగా ఉన్నటువంటి స్థలాన్ని మహిళా శక్తి భవనాన్ని నిర్మించుటకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చలమల్ల శివారెడ్డి, మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ మర్రిమల్లారెడ్డి, కమటం వెంకటేశ్వరరావు గ్రామ పెద్దలు కాసరబాద శ్రీనివాస్, కొండాబత్తుల ఉపేందర్, రామగిరి భాస్కర్, పసుల లింగయ్య తోట వేణు, వార్డు సభ్యులు రావిడి శంభారెడ్డి, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ విఓఎ లు విజయ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకి శుభాకాంక్షల వెల్లువ

**అశ్వాపురం, ప్రభాతవార్త జనవరి 20:**



అశ్వాపురం మండలం లో జరిగిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు లో భాగంగా ఈ రోజు మండలంలోని మల్లెలమడుగు గ్రామంలో జరిగిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లు ను స్థానిక మండల అధికారులు విడివిడిగా సన్మానించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి రవీంద్ర ప్రసాద్ నేతృత్వంలో ఏపీఓ సీతారామయ్య, హౌసింగ్ ఏఈ లు ఉదయ్ కుమార్, ఉదయ్ కిరణ్ మరియు ఇతర అధికారులు, ఐటిడిఎ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుకర్ నేతృత్వంలో ఏ ఈ ఐ వి ఎన్ ప్రసాద్ మరియు ఇతర అధికారులు పుష్పగుచ్ఛాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాలు కప్పి సన్మానించారు.

**- సన్మానంతో కూడిన వినతి పత్రాన్ని అందజేసిన సర్పంచ్**

గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశానికి విచ్చేసిన పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కు గ్రామపంచాయతీ సర్పంచ్ మచ్చ నరసింహారావు ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ పరిధిలోని చింతకుంటలో కరెంటు సౌకర్యం, మిగిలిపోయిన సిసి రోడ్లు, అలాగే రెండో విడతలో కూడా గ్రామపంచాయతీకి అత్యధిక ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలని వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి యోగా పోటీలలో గురుకుల విద్యార్థుల ప్రతిభ

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 20:**




ఈ నెల 17 నుండి 19 వరకు మహరాష్ట్రలోని జల్ గాన్ లో నిర్వహించిన 69 ఎస్ జీ ఫ్ జాతీయ స్థాయి యోగ అండర్17 రిటమిక్ ఫెయిర్ కేటగిరి లో మణుగూరు గిరిజన పాఠశాల విద్యార్థులు ఎం.రమ్య, బి. సహస్ర లు ఉత్తమ ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారని టీజీ టీ వో యూ ఆర్ టీ ఈ పాఠశాల ప్రిన్సిపల్ రాణి, ఆర్.సీ వో. అరుణ కుమారిలు మంగళవారం తెలిపారు. అత్యుత్తమ ప్రతిభతో యోగాలో పతకాలు సాధించిన విద్యార్థినిలను ప్రత్యేకంగా వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు కావ్య, సుజాత, సునిత, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి హెల్త్ క్యాంప్

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి20 :** సింగరేణి సేవ సమితి, సింగరేణి వైద్య, ఆరోగ్య విభాగం సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం మణుగూరు మండలం లోని రాజుపేట గ్రామంలో ప్రాథమిక పాఠశాల నందు సింగరేణి ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 143 మందికి ఉచితంగా వైద్య సేవలు అందించినట్లు. ఈ వైద్య శిబిరంలో సాధారణ వ్యాధులకు ఉచితంగా మందులు ఇవ్వడంతో పాటు బిపి, షుగర్ వ్యాదిగ్రస్తులను పరీక్షించి వారికి కూడా వ్యాధి నియంత్రణ మందులు అందజేసినట్లు ఏరియా డిజిఎం( పర్సనల్) సలగల రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ టి. సౌజన్య , ఏరియా హాస్పిటల్ స్టాఫ్ నర్స్ భవాని, నందిని, సేవ కో ఆర్డినేటర్ కె. వీ. మారేశ్వర రావు, ఏరియా హాస్పిటల్ సిబ్బంది శ్రీ రాము, రాజుపేట గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# సీపీఐ సభ విజయవంతం పట్ల కృతజ్ఞతలు

**- సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి**

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 20:** ఈనెల 18వ తేదీన ఖమ్మంలో జరిగిన సిపిఐ శతజయంతి ముగింపు వేడుకల బహిరంగ సభ విజయవంతం కోసం కృషి చేసి, ఖమ్మం సభకు వచ్చిన పినపాక నియోజకవర్గం ప్రజానీకానికి రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఆయన మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. పినపాక నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి తరలి వచ్చిన కార్యకర్తలు నాయకులు, యువకులు, మహిళలు ప్రజాసంఘాల బాధ్యులు, కార్మికులతో పాటు సహకరించిన వారికి, బస్సులు ఇచ్చి ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యానికి, మీడియాకు ప్రతి ఒక్కరికి సిపిఐ పార్టీ తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ మణుగూరు మండల కార్యదర్శి జక్కుల రాజబాబు, పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ పాల్గొన్నారు.






# అక్రమ కేసులకు భయపడేది లేదు

**- డైవర్షన్ రాజకీయాలు మానండి**

**- బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ పినపాక అధ్యక్షుడు వెన్నా అశోక్**

**అశ్వాపురం, ప్రభాతవార్త జనవరి 20:**



ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి హరీశ్‌రావుకు సిట్ నోటీసులు ఇవ్వడంపై పినపాక నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెన్న అశోక్ మండిపడ్డారు. కాంగ్రెస్ సర్కార్ కుట్రలను తెలంగాణ రాష్ట్రమంతా చూస్తోందని తెలిపారు. అశ్వాపురం మండల కేంద్రంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ కేసులకు భయపడితే బీఆర్ఎస్ పార్టీ ఉండేది కాదని అన్నారు. ఇలాంటి అక్రమ కేసులు, అక్రమ నిర్బంధాలు బీఆర్ఎస్ నాయకులకు కొత్త కాదని తెలిపారు. కేసుల పేరుతో విచారణకు పిలవడానికే సరిపోయిందని గడచిన రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత బిఆర్ఎస్ అగ్ర నాయకత్వం పై వారు చెపుతున్నట్లు, ఏ ఒక్క కేసు కూడా ఈ రోజు వరకు నిరూపించలేకపోయిందని, ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయలేక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని మండిపడ్డారు. విచారణల పేరుతో కొండను తవ్వి ఎలుకను కూడా పట్టడం లేదన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీశ్‌రావుకు ఇప్పటికే సుప్రీంకోర్టు క్లీన్‌చిట్ ఇచ్చిందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి అవినీతిని బయటపెట్టినందుకే కుట్ర పూరితంగా హరీశ్‌రావుకు నోటీసులు ఇచ్చారని విమర్శించారు. ఈ డైవర్షన్ రాజకీయాలు మానుకొని ఇప్పటి కైనా ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీ లను అమలుచేయాలని, లేని పక్షంలో రేపు రాబోయే ఎన్నికలలో గత పంచాయతీ ఎన్నికల్లో ఏ విధంగా అయితే బి ఆర్ ఎస్ పార్టీ ని ఆదరించారో అంతకు మించి రెట్టింపు ఉత్సాహంతో ప్రజలు కాంగ్రెస్ పార్టీ మీద వ్యతిరేకత తో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులకు పట్టం కట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు.

# నేటి నుంచే ఇంటర్ ప్రాక్టికల్స్

**- ప్రిన్సిపాల్ సత్యనారాయణ**

**పినపాక, ప్రభాతవార్త, జనవరి 20:**



జూనియర్ కాలేజీలో ఇంటర్ ప్రాక్టికల్స్ నేటి నుంచి ప్రారంభం కానున్నట్లు మండల కేంద్రం పినపాక లో గల ఇంటర్ కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం కళాశాలలో మాట్లాడుతూ ఇంటర్ మొదటి సంవత్సరం, ద్వితీయ సంవత్సరం విద్యార్థుల కోసం ప్రభుత్వం ఇంటర్ బోర్డు నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నామని అయన తెలిపారు. విద్యార్థులు పరీక్షలకు సకాలంలో హాజరై, అవసరమైన హాల్ టికెట్లు, ఐడీ కార్డులను తప్పనిసరిగా తమతోపాటు తీసుకురావాలని సూచించారు. ప్రాక్టికల్స్ నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. ల్యాబ్‌లలో పరికరాలు సిద్ధంగా ఉంచడంతో పాటు, అధ్యాపకులు సిబ్బందికి ప్రత్యేక బాధ్యతలు కేటాయించినట్లు తెలిపారు. పరీక్షల సమయంలో క్రమశిక్షణ పాటించడం, నిబంధనలు తప్పనిసరిగా అనుసరించడం విద్యార్థుల బాధ్యత అని అన్నారు. విద్యార్థులు ఆందోళనకు లోనవకుండా ధైర్యంగా పరీక్షలు రాయాలని, ప్రాక్టికల్స్‌లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ప్రిన్సిపల్ సత్యనారాయణ ఆకాంక్షించారు. తల్లిదండ్రులు విద్యార్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు.


# ప్రజా ప్రభుత్వ పాలనలో అభివృద్ధి పరుగులు

**- ఇల్లందులో ఎమ్మెల్యే కోరం కనకయ్య**

**- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు**

**- కళ్యాణ లక్ష్మి, స్వయం సహాయక సంఘాలకు చెక్కుల పంపిణీ**

ఇల్లందు, జనవరి 20, ప్రభాతవార్త:



మున్సిపల్ పరిధిలోని 6, 8, 9, 10, 12, 15, 16, 17, 18 వార్డులలో పలు అభివృద్ధి పనులకు మంగళవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి ఒక్క హామీని ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. గత ప్రభుత్వంలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి ఏమీ లేదని, కేవలం అభివృద్ధి కార్యక్రమాలు కాగితాలకే పరిమితమయ్యాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ఉపయోగపడే అభివృద్ధి, సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రజల ఆశీర్వాదాలతో కొలువుతీరిన ప్రజా ప్రభుత్వం అమలు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో పేదలు వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి ముఖ్యమంత్రి సహా నిధితో అండగా ఉంటున్న ప్రభుత్వం కేవలం కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. రాష్ట్రంలోని ప్రతి అర్హులైన పేదలందరికీ నూతన రేషన్ కార్డులతో పాటు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని మహిళలందరూ ఆర్థికంగా బలోపేతంగా అయ్యేందుకు ఇందిరా మహిళ శక్తి సంబురాలలో భాగంగా రుణాలను మంజూరు చేసి అందజేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజా రంజక పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు



చేస్తున్నప్పటికీ ప్రజలు వాటిని నమ్మే పరిస్థితిలో లేరని గుర్తు చేశారు. త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం సీఈఆర్ క్లబ్ లో ఇల్లందు పట్టణ, మండలంలో 40 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్, 30 మంది లబ్ధిదారులకు కళ్యాణ. లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. అదేవిదంగా ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతంతో మరణించిన 2 గేదెల యజమానులకు రూ. 80వేల నష్టపరిహార చెక్కులను విద్యుత్ శాఖ అధికారుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డులో గల మెప్మా కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి సంబురాలలో భాగంగా 312 మహిళ స్వయం సహాయక సంఘాలకు రూ. 95,35,570 ల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మన్ బానోత్ రాంబాబు, మాజీ మున్సిపల్ చైర్మన్లు యదలపల్లి అనసూయ, దమ్మాలపాటి వెంకటేశ్వరావు, మాజీ వైస్ చైర్మన్లు పులిగండ్ల మాధవరావు, సయ్యద్ జానిపాషా, మాజీ వైస్ ఎంపిపి మండల రాము, ఇల్లందు పట్టణ, మండల అధ్యక్షులు దొడ్డ డానియల్, పులి సైదులు, సీనియర్ నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, చిల్లా శ్రీనివాస్, ఎస్ కె. జానిపాషా, మున్సిపల్ ప్రత్యేక అధికారి కాశయ్య, మున్సిపల్ మేనేజర్ అంకుషావలి, తహసీల్దార్ కోట రవికుమార్, సర్పంచులు పాయం లలిత, తాటి యశోద, మోకాళ్ళ లావణ్య కృష్ణ ప్రసాద్, మెచ్చా సాయమ్మ, బానోత్ శారద, వల్లాల మంగమ్మ, ధనసరి స్రవంతి, సనప సావిత్రి, పాయం స్వాతి, నాయకులు అంకెపాక నవిన్, కమల్ కోరి, సుదర్శన్ కోరి, గుడివాడ వీరభద్రం, గోచికోండ శ్రీదేవి, గోచికొండ సత్యనారాయణ, గొపగాని రాజు, పూనెం సురేందర్ కాకటి భార్గవ్, తాటి భిక్షం, ధనసరి రాజు, అరెం కిరణ్, పడిగ సంపత్, దండుగుల శివ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**ఇల్లందు అర్బన్,జనవరి 20, ప్రభాతవార్త:** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా



నిర్వహించుకునేలా అన్ని ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని ఇల్లందు ఏరియా జి.ఎం. వి.కృష్ణయ్య అధికారులకు సూచించారు. జి.ఎం చాంబర్ నందు మంగళవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో వారు మాట్లాడుతూ జనవరి 26న 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను స్థానిక రన్స్ గోల్డ్ స్టేడియం, 24 ఏరియా నందు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జాతీయ జెండా ఆవిష్కరణ, సెక్యూరిటీ సిబ్బందిచే గౌరవ వందనం, ఉత్తమ ఉద్యోగులకు సన్మానం, సాంస్కృతిక కార్యకలాపాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో యస్వో టు జియం రామస్వామి, ఏరియా ఇంజనీర్ నరసింహ రాజు, కే.ఓ.సి. పి.ఓ గోవిందరావు, డీజీఎం (పర్సనల్)అజ్మీర తుకారాం, డీజిఎం (సివిల్) రవి కుమార్, డి.వై సి.యం ఓ డా,,వెంకట నరసింహ రావు, జే.కే. మేనేజర్ పి.పుర్ణచందర్, మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## హరీష్ రావుపై ఫోన్ ట్యాపింగ్ కేసును ఖండిస్తున్నాం

**- బీఆర్ఎస్ ఇల్లందు మాజీ మండల అధ్యక్షులు అజ్మీర. బాసింగ్ నాయక్**

**ఇల్లందు అర్బన్, జనవరి 20, ప్రభాతవార్త:** ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి హరీష్



రావుకు సిట్ నోటీసులు జారీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీఆర్ఎస్ నేత, మాజీ ఆత్మా కమిటీ చైర్మన్ అజ్మీరా భావ్ సింగ్ నాయక్ తెలిపారు.సుప్రీం కోర్టు కేసును కొట్టివేసినా మళ్లీ నోటీసులు ఇవ్వడం రేవంత్ ప్రభుత్వ దురుద్దేశమని ఆరోపించారు. హరీష్ రావును తప్పుడు కేసులతో వేధిస్తున్నారని, ఇది ప్రజాస్వామ్యానికి మచ్చ అని విమర్శించారు.సుజన్ రెడ్డి బొగ్గు కుంభకోణం, కాళేశ్వరం, హిల్ టిపి, పవర్, ల్యాండ్ స్కాంలపై బీఆర్ఎస్ ప్రశ్నలకు సమాధానం లేక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆయన అన్నారు."ఎన్ని నోటీసులు ఇచ్చినా ప్రజల పక్షాన పోరాటం ఆగదు" అని భావ్ సింగ్ నాయక్ స్పష్టం చేశారు.

## సస్పెన్షన్‌తో ఉపాధ్యాయుడి కుటుంబ పోషణ భారంగా మారింది

ఇల్లందు అర్బన్, జనవరి 20, ప్రభాతవార్త:



మండలంలోని సుభాష్ నగర్ హై స్కూల్ లో నవంబర్ 14న జరిగిన ఓ ఘర్షణలో ఉన్నతాధికారులు తనను సస్పెండ్ చేశారని, అప్పటినుండి సగం వేతనం లేక కుటుంబ పోషణ భారంగా మారిందని, ఉన్నతాధికారులు ఆలోచించి తనకు న్యాయం చేయాలని ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఇస్లావత్ శంకర్ కోరారు. మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నవంబర్ 14న పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఇంచార్జ్ యంఈఓ వ్యవహార శైలి వల్ల తాను కొంత ఘర్షణ పడడం జరిగిందని తెలిపారు. తాను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఇంచార్జ్ యంఈఓ పై దాడి చేయలేదని, స్థానిక పోలీస్ స్టేషన్ తో పాటు జిల్లా విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేయడంతో తనను సస్పెండ్ చేయడం జరిగిందని పేర్కొన్నారు. తన సస్పెండ్ ఉత్తర్వులలో సగం జీతం వస్తుందని పేర్కొన్నారని, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఇంచార్జ్ యంఈఓను తన జీతం చేయమని పలుమార్లు అడిగినప్పటికీ కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై జిల్లాస్థాయి అధికారులకు సైతం లికిత పూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తాను అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నానని, తల్లిదండ్రులు సైతం వృద్ధ వయసులో ఉన్నారని, పిల్లల విద్యతో పాటు కుటుంబ పోషణ చాలా భారంగా మారిందని, అధికారులు తన గోడును అర్థం చేసుకొని జీతం బిల్లులను త్వరితగతిన పూర్తి చేసి ఆదుకోవాలని వేడుకున్నారు. అదేవిదంగా అధికారులు ఆలోచించి తన సస్పెండ్ ను రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు.




ఇల్లెందు, గుండాల, టేకులపల్లి


## భరతమాత ఔన్నత్యాన్ని గుర్తుచేసే వందేమాతరం

**- ఇల్లందులో 150వ వందేమాతరం జయంతి ఉత్సవాలు - ప్రదర్శన**

ఇల్లందు, జనవరి 20, ప్రభాతవార్త:




భారత స్వాతంత్ర్య ఉద్యమానికి అమర నినాదంగా నిలిచిన వందేమాతర్మ్ గేయానికి 150 ఏళ్లు పూర్తయిన ఘన సందర్భంగా, దేశభక్తి స్ఫూర్తిని యువతలో, విద్యార్థుల్లో మరింత బలపరచాలని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య పిలుపునిచ్చారు. కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ)ఏర్పాటు చేసిన ప్రత్యేక ఛాయాచిత్ర ప్రదర్శనను ఆయన మంగళవారం సింగరేణి గ్రౌండ్‌లో ఘనంగా ప్రారంభించారు. స్వాతంత్ర్య సమర యాత్రలోని అరుదైన చిత్రాలు, భారత రాజ్యాంగ రచన ఘట్టాలు, మహనీయుల త్యాగాలను ఆవిష్కరించే ఈ ఎగ్జిబిషన్ జనవరి 22 వరకు ప్రజలకు అందుబాటులో ఉండనున్నట్లు తెలిపారు.. ఎమ్మెల్యే కనకయ్య మాట్లాడుతూ వందేమాతరంకేవలం ఒక గీతం కాదు – అది భారత స్వాతంత్ర్య పోరాటానికి ప్రాణశక్తి, త్యాగ దీక్ష, దేశభక్తి జ్వాల, జాతీయ ఐక్యతకు అద్దం పట్టిన అమర నినాదం" అని వివరించారు. మహాకవి బంకించంద్ర చటర్జీ 150 ఏళ్ల క్రితం రచించిన ఈ గేయం భారతమాత ఔన్నత్యాన్ని, ఆధ్యాత్మిక వైభవాన్ని, సాంస్కృతిక గాంభీర్యాన్ని అద్భుతంగా ప్రతిబింబిస్తుందన్నారు.బ్రిటిష్ విభజించి పాలించు విధానానికి బలమైన సమాధిగా నిలిచిన ఈ గేయం కులమతప్రాంత భేదాలను మరచి దేశమే ప్రథమం" అనే భావనను జనమనస్సుల్లో నాటిందని ఆయన గుర్తుచేశారు. 1938లో హైదరాబాద్ సంస్థానంలోవందేమాతరం ఉద్యమాన్ని నిజాం ప్రభుత్వం నిషేధించినప్పటికీ, అమరవీరుల త్యాగాలు దేశ ఐక్యతకు శాశ్వత ప్రేరణగా నిలిచాయని కొనియాడారు.నేటి యువత విద్యార్థులు ఈ 150వ జయంతి స్ఫూర్తిని హృదయంలో నింపుకుని విద్య, కెరీర్, దేశాభివృద్ధిలో ముందుండాలి" అని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యంగా విద్యార్థినులు, యువతులు తమ సామర్థ్యాన్ని గుర్తించి విజయాల సాధనకు కృషి చేయాలని కోరారు.ఈ సందర్భంగా వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన పోటీల విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు.సింగరేణి జనరల్ మేనేజర్ వి. కృష్ణయ్య మాట్లాడుతూ, వందేమాతరం స్వాతంత్ర్య సమరానికి ప్రతీక మాత్రమే కాకుండా నేటి యువతకు అవసరమైన దేశభక్తి స్ఫూర్తిని అందిస్తుందని పేర్కొన్నారు. సీబీసీ అసిస్టెంట్ డైరెక్టర్ కోటేశ్వర్‌రావు ప్రారంభ ప్రసంగంలో ఈ గేయం తరతరాలుగా దేశవ్యాప్తంగా దేశభక్తి భావనను పెంపొందించినట్లు వివరించారు.కార్యక్రమంలో ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, పురపాలక మాజీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది ప్రత్యేకంగా పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పథకం పేరు మార్పు పై నిరసన

**దమ్మపేట రూరల్ జనవరి 20 ప్రభాతవార్త**



:జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు దేవి ప్రసన్న ఆధ్వర్యంలో దమ్మపేటలో నిరసన, ర్యాలీ కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నినాదాలు చేశారు. గ్రామంలో పాదయాత్రగా ర్యాలీ నిర్వహించి అనంతరం నిరసన కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, దేవి ప్రసన్న పాల్గొని మాట్లాడారు. జాతీయ ఉపాధి హామీ మార్పుపై అధిష్టానం ఆదేశానుసారం నిరసన కార్యక్రమం చేపట్టామన్నారు. మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చి, వికసిత్ భారత్ సంకల్ప యాత్రగా నామకరణం చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. పథకం పేరు మార్పు ద్వారా గాంధీజీ ఆశయాలను కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కాలరాస్తుందని విమర్శించారు. వెంటనే ఉపాధి హామీ పథకం పేరు మార్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి, శ్రీను, దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, ఉపసర్పంచ్ ఆంగోతు శ్రీను, మండల సేవాదళ్ అధ్యక్షుడు గట్ల సర్వేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు కె.వి సత్యనారాయణ, ఎర్ర వసంతం, గ్రామ అధ్యక్షుడు చిన్నశెట్టి చిట్టిబాబు, మాజీ సర్పంచ్ అత్తులూరి వెంకట రామారావు, మండల అధ్యక్షుడు సత్య ప్రసాద్, చినశెట్టి యుగంధర్, రావు గంగాధరరావు, కక్కిరాల రమేష్, కాంగ్రెస్ యూత్ లీడర్ కాక రమేష్, కృష్ణ ,గోపి, గొల్లపూడి వెంకటేశ్వరరావు, పర్వతనేని ప్రసాద్ సర్పంచులు, వార్డు సభ్యులు, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# వసతి గ హాల్లో అన్ని కాలాల్లో ప్రత్యేక చర్యలు

**దమ్మపేట, జనవరి 20 ప్రభాతవార్త:**





గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థినివిద్యార్థులకు చదువుతోపాటు మంచి వసతి సమయానుకూలంగా మెనూ ప్రకారము భోజనముఅందించడమే కాక అన్ని కాలాలలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. మండలంలోని పార్కలగండిగిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలను మంగళవారం ఆయన సందర్శించి చలివిపరీతంగా పెరుగుతున్నందున విద్యార్థుల చదువుకు ఆటంకం కలగకుండా షట్టర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రోజుకి చలి పెరుగుతున్నందున విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులను సంబంధిత హెచఎంలు, వార్డెన్ గమనిస్తూ ఉండాలని, రాత్రిపూట పిల్లలు ఎవరు బయటకు రాకుండాచూడాలని అన్నారు. పదవ తరగతి పరీక్షలు దగ్గర పడుతున్నందున ఉదయం, రాత్రిపూట స్టడీ హవర్స్ జరుగుతూ ఉండాలని, సబ్జెక్టులలో వెనుకబడిన పిల్లలపై ప్రత్యేకదృష్టి సారించాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు కొన్ని సూచనలు ఇస్తూపరీక్షలు దగ్గర పడుతున్నందున తప్పనిసరిగా విద్యార్థులు బాగా చదవాలని,సబ్జెక్టులలో ఏమైనా సందేహాలు ఉంటే సంబంధిత ఉపాధ్యాయులకు తెలియజేసినివృత్తి చేసుకోవాలని అన్నారు. ఉద్దీపకం వర్క్ బుక్ నిర్వహణ సక్రమంగా జరగాలని అన్నారు. పిల్లలు ఎవరు ఇండ్లకు వెళ్లకుండా చూడాలని, డ్రాప్ అవుట్ పిల్లలు ఉంటే వెంటనే వారిని తీసుకొని రావాలని అన్నారు. ప్రతిరోజు మెనూప్రకారం భోజనం అందించాలని, ఉపాధ్యాయులు సమయపాలన పాటించి ఎక్కువ శాతం పిల్లలతోటే గడపాలని అన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి హాకీ క్రీడలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోడిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఏటీడీఓ చంద్రమోహన్, స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు, హెచఎం రవి, వార్డెన్ భాస్కర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో వాసవీమాత ఆత్మార్పణ దినోత్సవం

**దమ్మపేట, జనవరి 20 ప్రభాతవార్త:**





మండల కేంద్రంలో దమ్మపేటలో శ్రీశ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆలయంలో, ఆర్యవైశ్య సంఘం వాసవి క్లబ్‌సంయుక్త ఆధ్వర్యంలో వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని మంగళవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆలయ ప్రాంగణాన్ని సర్వంగా సుందరం గా అలంకరించారు. అమ్మవారికి పంచామృత అభిషేకలు నిర్వహించగా, అనంతరం ప్రత్యేక పూజలు, హారతులతో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం ఉదయం 8 గంటలకు నుంచి ఆలయ ప్రాంగణంలో 102 మందిమహిళలతో సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. వాసవి మాత మూల విరాట్‌కుపోకూరి వెంకట సుబ్బారావు జ్ఞాపకర్థం కుమారులు పోకూరి కృష్ణ ప్రసాద్, మల్లికార్జున గుప్తా లు రూ.1లక్ష విలువైన వెండి కిరీటం, వెండి వస్తువులు ఆలయ కమిటీ కీ అందజేశారు. అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులందరికీ నారాయణసేవ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ ఆర్యవైశ్య అధ్యక్షులు పసుమర్తి రామభద్రం, ధారా ప్రసాద్, పైడి వెంకటేశ్వరరావు, ధారా యుగంధర్, దారా మల్లికార్జునరావు, లక్ష్మి నారాయణ, ప్రదీప్, పోసి, వినోద్, సురేష్, కొలిశెట్టి ప్రదీప్, జగదీష్, పుల్లారావు, సాయిరాం, వెంకటేశ్వరరావు, దారా తాతారావు తదితరులు పాల్గొన్నారు.

# అభివ ద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే

**అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:**

స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మంగళవారం అశ్వారావుపేట మున్సిపాలిటీలో పర్యటించి పలు అభివ ద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అశ్వారావుపేటమున్సిపాలిటీ పరిధిలోని పేటమాలపల్లి, పేరాయిగూడెం, దొంతికుంట ప్రాంతాల్లో ఎమ్మెల్యే జారె పర్యటించి దొంతికుంటలో రూ.84 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. గ్రామాల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపడితేనే ఆర్థిక అభివృద్ధి వేగవంతమవు తుందని ఆయన పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డు అభివృద్ధి చెందేలా సమానంగా నిధుల కేటాయిస్తున్నామని తెలిపారు. అదే విధంగా మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మహిళల గౌరవం, ఆర్థికభద్రత, సామాజిక స్థితిగతులు మెరుగు పడాలన్నదే ప్రభుత్వ లక్ష్యమనిఅన్నారు. మహిళలు స్వావలంబనతో ముందుకు సాగితేనే కుటుంబం, సమాజం అభివృద్ధిచెందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎంపిడిఓ, ఎంఇఓ,కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్, సుంకవల్లి వీరభద్రం, మొగళ్లపు చెన్నకేశవరావు, జేష్ట సత్యనారాయణ చౌదరి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట వార్త

## తహసిల్దార్ ను కలిసిన మాజీ వైస్ ఎంపీపీ



**దమ్మపేట రూరల్ జనవరి 20 ప్రభాతవార్త :**

దమ్మపేట తహసిల్దార్ గా నూతన బాధ్యతలు చేపట్టిన రామ్ నరేష్ ను దమ్మపేట మాజీ వైస్ ఎంపీపీ ధారా మల్లికార్జునరావు, పెద్ద గొల్ల గూడెం సర్పంచ్ రాందాస్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించారు. కార్యక్రమంలో అత్యం, వెంకటేశ్వరరావు, చిన్న శెట్టి సత్యనారాయణ, శ్రీరాముల సత్యనారాయణ, చిన్న శెట్టి సత్యనారాయణ లు ఉన్నారు.

## చలి కోట్లు పంపిణీ చేసిన ఐటీడీఏ పీవో



**దమ్మపేట రూరల్ జనవరి 20 ప్రభాతవార్త**

:మండల పరిధిలోని డి గొల్లగూడెం గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలలో బాలికలకు చలి కోట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మంగళవారం పంపిణీ చేశారు. చలి తీవ్రత దృశ్య బాలికలకు చలి కోట్లు పంపిణీ చేసినట్టు ఆయన తెలిపారు. కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఏటి డివో చంద్రమోహన్, ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ, డిప్యూటీ వార్డెన్ వాణి తదితరులు పాల్గొన్నారు.

## పేటలో పర్యటించిన జిల్లా విద్యాశాఖ అధికారిణి

**అశ్వారావుపేట టౌన్, జనవరి 20 ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాధికారిణి బి నాగలక్ష్మి మంగళవారంపేటలో పర్యటించి అశ్వారావుపేట కాంప్లెక్సు పరిధిలోని పేటమాలపల్లి, నాల్గవతరగతి ఉద్యోగుల కాలనీ ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థుల సామర్థ్యాలను ఎఫఎల్‌యస్ నిర్వహణను మధ్యాహ్నభోజన రికార్డులనుగ్రంథాలయ నిర్వహణను ఆమె పరిశీలించారు. విద్యార్థులతో పాఠ్యాంశాలనుచదివించి గణిత ప్రక్రియలపై ప్రశ్నలడిగి విద్యార్థులు చెప్పిన సమాధానాలకు సంతృప్తి వ్యక్తం చేశారు. హాజరు శాతం పెంచాలని, వెనుకబడిన విద్యార్థులపె ప్రత్యేక శ్రద్ధ వహించి వారి సామర్థ్యాలను పెంపొందించుటకు ప్రత్యేకప్రణాళికలను రూపొందించుకోవాలని అన్నారు. ఈ క్రమంలో ప్రభాకరాచార్యులు సంపాధకత్వంలో ప్రచురించిన బడిపిల్లల కథలు మధురోహలు పుస్తకాన్ని బహూకరించగా బాలాహిత్యాన్ని ప్రోత్సహించడం అభినందనీయమని అన్నారు. ఉపాధ్యాయుల పనితీరు సంతృప్తికరంగా ఉందని అన్నారు. ఆమె వెంట ఎంపిడిఓ అప్పారావు, ఎంఇఓ ప్రసాదరావు, కాంప్లెక్సు హెచఎం పిహరిత, సిఆర్‌పి ప్రభాకరాచార్యులు ఉన్నారు.







# ప్రభుత్వ జూనియర్ కళాశాలకు మూడు కోట్ల రూపాయల నిధులు మంజూరు

**భట్టి విక్రమార్కను సన్మానించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కళాశాల అధ్యాపకులు**

వైరా టౌన్ జనవరి 20 (ప్రభాతవార్త)



వైరా లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చొరవతో సుమారు మూడు కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మరియు జూనియర్ కళాశాల అధ్యాపకులు సన్మానించారు. జూనియర్ కళాశాల నుండి 18 తరగతి గదిలో నిర్మాణానికి ఎమ్మెల్యే రామదాసు నాయక్ సిఫార్సు మేరకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మంజూరు చేయడంతో మధిర నుండి ఖమ్మం వైపు వెళుతున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కళాశాల అధ్యాపకులు సన్మానించారు. నాణ్యతలో ఎక్కడ రాజీ పడకుండా తరగతి గదులను నిర్మించాలని అవసరమైతే మరిన్ని నిధులు మంజూరు చేస్తానని అలాగే త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నాయకులంతా ఏకమై సమిష్టిగా పనిచేయాలని 20కి 20 వార్డులు కైవసం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్. పిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, మున్సిపల్ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్, మండల పార్టీ అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి. పట్టణ అధ్యక్షుడు ఏదునూరి సీతారాములు. కన్నెగంటి నాగేష్. పాలేటి నరసింహారావు రాంపుడి రోశయ్య, పొదిల హరినాథ్. ధర్నా రాజశేఖర్, గరిడేపల్లి కిషోర్. పమ్మి అశోక్. పల్లపు కొండలు దాసరి దానియల్. బత్తుల గీత గుడిపూడి సురేష్. తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

**20 వార్డులకు 20 వార్డులు గెలవాలి**
**నాయకులు కార్యకర్తలు అంతా ఏకమై పని చేయాలి**
**కష్టపడి పని చేసే వారికి పదవులు వాటంతట అవే వెతుక్కుంటూ వస్తాయి**

వైరా టౌన్ జనవరి 20 (ప్రభాతవార్త)



వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వైరా మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పట్టణ అధ్యక్షుడు ఏదునూరి సీతారాములు అధ్యక్షత నిర్వహించిన సభలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పాల్గొన్నారు. అనంతరం జరిగిన సభలో 20 వార్డుల నుండి ముఖ్య కార్యకర్తలు యొక్క అభిప్రాయాన్ని సేకరించి అనంతరం ఎమ్మెల్యే రామదాసు నాయక్ మాట్లాడుతూ. పార్టీ కోసం కష్టపడి పని చేసే వారికి పదవులు వాటి అంతట అవే వెతుక్కుంటూ వస్తాయని. అందుకు తన రాజకీయ ప్రస్థానమే ఉదాహరణ అని ఆయన అన్నారు. గతంలో ఎన్నో మార్లు ఎమ్మెల్యే టికెట్ ఆశించి బంగపడి టికెట్ రాకపోయినా పార్టీని నమ్ముకొని ఉన్నానని. ఎన్నో ఏళ్ల నిరీక్షణ తర్వాత మీ అందరి ఆశీస్సులతో ఎమ్మెల్యేగా గెలుపొందాలని ఆయన తెలిపారు. అలాగే పార్టీని నమ్ముకుని పనిచేసే వారికి తగిన ప్రాధాన్యత ఎప్పుడూ ఉంటుందని. ఆయన అన్నారు. మున్సిపాలిటీలో 20 వార్డులు కైవసం చేసుకోవాలని అందుకు నాయకులు కార్యకర్తలు అందరూ ఏకమై పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అధిష్టానం అభ్యర్థిగా ఎవరిని ప్రకటిస్తే అతని గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అందరూ ఏకంగా పనిచేస్తే విజయం సులభం అవుతుందని ఆయన అన్నారు. అధికారం కోల్పోయి అడ్రస్ లేకుండా పోయిన కొందరు నాయకులు వైరాలో అవాకులు, చవాకులు పేలుతున్నారని. వైరా మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తే ఆ పనులు కావంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇచ్చిన మాటను నూటికి నూరు శాతం అమలు చేస్తామని మరో ఆరు నెలల వ్యవధిలోనే మునిసిపాలిటీలో సై డ్రైనేజీలు సిసి రోడ్లు పూర్తి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, పిసిసి కార్యదర్శి కట్ల రంగారావు. మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ల గంగారావు. పట్టణ అధ్యక్షుడు ఏదునూరు సీతారాములు. మండల అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి. మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ వైస్ చైర్మన్ ముళ్ళ పాటి సీతారాములు, పొదిల హరినాథ్. రాంపుడి రోశయ్య. గరిడేపల్లి కిషోర్. పమ్మి అశోక్, . ధర్నా రాజశేఖర్, దాసరి డానియల్. గుడిపూడి సురేష్, బత్తుల గీత, గుగులోత్ లక్ష్మీ ్మబాయి, డాక్టర్ కాపా మురళి కృష్ణ, మిట్టపల్లి శ్రీనివాసరావు. కొప్పు రావూరి శబరినాథ్. షేక్ అన్వర్. పెద్దప్రోలు లక్ష్మయ్య. కన్నెగంటి నాగేష్. తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్

వైరా టౌన్ జనవరి 20 (ప్రభాత వార్త)



వైరా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రాందాస్ నాయక ప్రారంభించారు. వైరా ఎస్సై పుప్పాల రామారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ రోడ్డుభద్రత అవగాహన కార్యక్రమంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని ప్రయాణించండి జీవించండి. అని నినాదంతో రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటుందని ఆయన అన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని. ట్రాఫిక్ రూల్స్ అందరూ పాటిస్తే ఎటువంటి ప్రమాదాలు జరగమని ఆయన అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ఆయన తెలిపారు. ప్రమాదాలు నివారిస్తే ప్రతి కుటుంబం ఆనందంగా ఉంటుందని ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పుప్పాల రామారావు. రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ పి సి సి కార్యదర్శి కట్ల రంగారావు. మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు. మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఏదునూరి సీతారాములు. రాంపుడి రోశయ్య. పొదిల హరినాథ్ పాలేటి నరసింహారావు కన్నెగంటి నాగేష్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, గరిడేపల్లి కిషోర్ పమ్మి అశోక్ ధర్నా రాజశేఖర్. చెరుకూరి కిరణ్. దాసరి దానియల్. మిట్టపల్లి నాగి. బీడీకే రత్నం. పెద్దప్రోలు లక్ష్మయ్య. మాజీ కౌన్సిలర్ బత్తుల గీత. గుడిపూడి సురేష్. వీరంశెట్టి సీతారాములు. తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ బరిలో డాక్టర్ కాపా చంద్రకళ

**సేవే పరమ వారిదిగా ఆమె సేవలు**
**లయన్స్ క్లబ్బులో చురుకైన పాత్ర**

వైరా టౌన్ జనవరి 20 (ప్రభాతవార్త)




డాక్టర్ కాప చంద్రకళ గత 20 సంవత్సరాలుగా వైద్య వృత్తిలో వైరా మండలం మరియు ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో గైనకాలజీ విభాగంలో విశేష సేవలు అందిస్తూ ఖమ్మం జిల్లాలోని ప్రముఖ గైనకాలజీ నిపుణులు (చల్లని కాన్పుల తల్లి) గా మంచి పేరు సంపాదించారు. భర్త డాక్టర్ కాపా మురళీకృష్ణ అనెస్థిషియా వైద్యునిగా ఉంటూ సేవారంగంలో విశిష్టమైన పేరు సంపాదించారు. డాక్టర్ కాపా చంద్రకళ వైద్య వృత్తిలో ఫుల్ బిజీగా ఉంటూ కూడా సేవ రంగంలో భర్తకు పూర్తి సహాయ సహకారాలు అందించిన వ్యక్తి గా ఉన్నారు. వైరా లయన్స్ క్లబ్ సభ్యురాలుగా ఆమె ఉన్నారు. చిన్నప్పటి నుంచి చదువులో చురుకుగా ఉంటూ ఉన్నత ర్యాంకులు సంపాదించి ఎంబిబిఎస్ ఎండిఓబిజి గ్రాడ్యుయేషన్ గవర్నమెంట్ కాలేజీ లో పూర్తి చేశారు. 2007వ సంవత్సరం నుండి వైరాలో ఆమె భర్త సహకారంతో మురళి కృష్ణ హాస్పిటల్ స్థాపించి కొన్నివేల తల్లుల కలలకు ఆనందానికి కారణమయ్యారు. వారు ప్రజలకు చేసిన సేవ ప్రతి ఇంట్లో ఏదో ఒక రూపంలో కనబడుతుంది . అంటే అతిశయోక్తి కాదు. విద్యార్థులకు ఎడ్యుకేషన్ సపోర్ట్ మరియు మహిళలకు ఆర్థిక భరోసా (కుట్టు మిషన్లు, తోపుడు బండ్లు) కొన్ని వేల మందికి కంటి చూపును ప్రసాదించడం గవర్నమెంట్ బడులల్లో మౌలిక వసతులు కల్పించడంలోనూ ఎవరికి ఏ కష్టం వచ్చినా నేను ఉన్నానన్న భరోసా కల్పించడంలోనూ వారికి పెట్టింది పేరు. వీరి పాప కూడా తల్లిదండ్రుల బాటలోనే వైద్య వృత్తిని స్వీకరించి త్వరలో గైనకాలజీ ఎండిపూర్తి చేస్తున్నారు. వైరా మున్సిపల్ బరిలో అవకాశం వస్తే నిలబడటానికి ఆమె సన్నద్ధమవుతున్నారు. ఇటువంటి సేవ మూర్తి చంద్రకళకు రాజకీయ ప్రాధాన్యత కూడా కలిసి వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# సెల్ టవర్ నిర్మాణ పనులను ఆపాలి

**నిర్మాణ పనులు ఆపకపోతే దీక్ష కార్యక్రమం చేపడతామన్న గ్రామస్తులు**

వైరా రూరల్ జనవరి 20 ప్రభాతవార్త

వైరా మండలం కేజీ సిరిపురం గ్రామంలో సెల్ టవర్ పనులు నిలిపివేయాలంటూ గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ కూలి పనులు చేసుకుని ఇల్లు గడుపుకునే మేము మా కుటుంబాల ఆరోగ్యాలతో చలగాటాలు ఆడుతున్నారా అంటూ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తు నిరసన తెలిపారు. అనుమతులు లేకుండా గ్రామ సమీపం లో సెల్ కంపెనీ టవర్ ఏర్పాటుకు పనులు చేపడుతోందని, వీటిని నిలుపుదల చేయాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం పనుల వద్ద నిరసన తెలిపారు. సెల్ టవర్ నిర్మించే దగ్గర్లో స్కూలు, మసీదు, వాటర్ ట్యాంకు, పశువులు, మేకల పెంపకం మరియు నివాసాల నడుమ టవర్ ఏర్పాటు చేస్తున్నారు. ఈ నిర్మాణం వల్ల అనారోగ్యం బారిన పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కూలి పనులు చేసి జీవనం సాగిస్తున్న మా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు స్పందించి టవర్ పనులను నిలుపుదల చేయాలని గ్రామస్తులు కోరారు..






## గురుకులాల్లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం..

**సత్తుపల్లి జనవరి20 ప్రభాతవార్త:**

ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 2026 27 విద్యా సంవత్సరానికి 5వ తరగతి ప్రవేశానికి విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కల్లూరు ప్రిన్సిపాల్ పి కనకదుర్గ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా 6 7 8 9 తరగతి లలో బ్యాక్లాగ్ సీట్లకు విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని ఈ సందర్భంగా ఆమె కోరారు 4వ



తరగతి చదువుతున్న వారు ఐదవ తరగతి కోసం 5వ తరగతి వారు 6 వ తరగతి కోసం ఈ విధంగా పై తరగతులకు వెళ్లే విద్యార్థులు ఈనెల 26వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కనకదుర్గ కోరుతున్నారు. ఐదవ తరగతి కోసం ప్రతి పాఠశాలలో 80 సీట్లు ఉంటాయని ఈ అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాలని ఆమె కోరుతున్నారు.

## రోడ్డు భద్రతపై విద్యార్థులకు వ్యాసరచన పోటీ...

**సత్తుపల్లి జనవరి 20 ప్రభాతవార్త :**

రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక విశ్వశాంతి విద్యాలయం నందు విద్యార్థులకు సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీ నారాయణఆదేశానుసారం అసిస్టెంట్ మేనేజర్ పి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. రోడ్డు భద్రత మన బాధ్యత అనే అంశంపై విద్యార్థులు వ్యాసరచన నిర్వహించారు. ఈ వ్యాసరచనకు పర్యవేక్షకులుగా పాఠశాల ప్రిన్సిపాల్ పసుపులేటి నాగేశ్వరరావువ్యవహరించారు. వ్యాసరచన పోటీల్లో 30 మంది విద్యార్థులు పాల్గొనగా గెలుపొందిన విద్యార్థులకు బహుమతులుఅందజేయనున్నారు.



## మెట్ట ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు..

**సత్తుపల్లి జనవరి 20 ప్రభాతవార్త :**

సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఎన్టీఆర్ కాలనీ సమీపంలో మెట్ట ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం భక్తులు పెద్ద ఎత్తున హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరు కాగా ఆలయ కమిటీ సాదరంగా స్వాగతం పలకగా స్వామి సన్నిధిలో ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో అనంతరం మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ప్రారంభించి భక్తులకు వడ్డించారు. సత్తుపల్లి, ఎన్టీఆర్ కాలనీ, రేజర్ల, కొత్తూరు, గౌరి గూడెం, తదితర ప్రాంతాల నుంచి




భక్తులు పెద్ద ఎత్తున హాజరై తీర్థప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ కమిటీ భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేసింది.

## ఐఎన్టీయూసీ జనరల్ సెక్రెటరీగా క్రాంతి కుమార్, ఏరియా వైస్ ప్రెసిడెంట్‌గా కోటేశ్వరరావు నియామకం..

**- ఉత్తర్వులు జారీ చేసిన సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్...**

**సత్తుపల్లి జనవరి 20 ప్రభాతవార్త:**

సింగరేణిలో నూతనంగా ఏర్పాటైన సత్తుపల్లి ఏరియా ప్రస్తుత వైస్ ప్రెసిడెంట్ తీగల క్రాంతి కుమార్ ను ఐఎన్టియుసి సెంట్రల్ కోర్ కమిటీ జాయింట్ జనరల్ సెక్రటరీగా , సత్తుపల్లి ఏరియా నూతన వైస్ ప్రెసిడెంట్ గా కోటేశ్వరరావునునియమిస్తున్నట్టు ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఐఎన్టీయూసీ యూనియన్‌ను మరింత బలోపేతం చేయడంతో పాటు , కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు. అలాగే ప్రతి కార్మికుడికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి , వారి సమస్యలను యాజమాన్య దృష్టికి తీసుకెళ్లే బాధ్యతను సమర్థంగా నిర్వర్తించి యూనియన్ బలోపేతం కోసం కృషి చేయాలని కోరారు. క్రాంతి కుమార్ , కోటేశ్వర్ రావులు తమపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యత అప్పగించిన యూనియన్ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా అధ్యక్షులు డా. జి. సంజీవ రెడ్డి , సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ , స్థానిక శాసనసభ్యులు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ విజయ్ కుమార్, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ కొత్తగూడెం వైస్ ప్రెసిడెంట్ రజాక్ లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా, కార్మికుల సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలు, భద్రతా ప్రమాణాల మెరుగుదల కోసం యూనియన్ తరఫున నిరంతరం పోరాటం చేస్తానని తెలియజేశారు.





## సీఎం కప్ గ్రామస్థాయి ఆటలు పోటీలు ప్రారంభం..

**సత్తుపల్లి జనవరి 20 ప్రభాతవార్త:**



సీఎం కప్ గ్రామస్థాయి ఆటల పోటీలు మొదటి రోజున గంగారం, సదాశివుని పాలెం, క్లస్టర్లలో మంగళవారం జరిగిన ఆటల పోటీలు తొలి రోజు దిగ్విజయంగా జరిగాయి. మొదటిరోజు జరిగిన ఆటల పోటీల్లో గ్రామస్థాయిలో గెలిచిన విజేతలు ఈ విధంగా ఉన్నారు.గంగారం క్లస్టర్ నందు జరిగిన క్రీడల్లో వాలీబాల్ టీం విన్నర్ గా గంగారం , పాకల గూడెం సంయుక్త టీం మొదటి స్థానాన్ని బేతుపల్లి టీం రెండో స్థానాన్ని గెలుపొందారు.సదాశివుని పాలెం క్లస్టర్ నందు జరిగిన ఆటలలో, వాలీబాల్ క్రీడల్లో మొత్తం 8 టీంలు పాల్గొనగా సదాశివుని పాలెం టీం విన్నర్ గా తుంబూరు టీం రన్నర్ గా నిలిచాయి. కబడ్డీలో తుంబూరు టీం మొదటి స్థానాన్ని కిష్టాపురం టీం రెండో స్థానాన్ని పొందింది..వాలీబాల్ (బాలికలు) సదాశివుని పాలెం మొదటి స్థానాన్ని తుంబూరు టీం రెండో స్థానాన్ని పొంది విజేతలుగా నిలిచారు.. గెలుపొందిన జట్లకు సంబంధిత గ్రామపంచాయతీ సర్పంచ్ల ద్వారా బహుమతి ప్రధానం చేశారు . గ్రామ స్థాయిలో జరిగిన ఈ ఆటల పోటీలను ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావుపర్యవేక్షించారు. ఈ పోటీలలో గ్రామపంచాయతీ సర్పంచులు గ్రామ పెద్దలు పాల్గొని ఈ క్రీడలను విజయవంతం గా నిర్వహించారు..

## రహదారి భద్రత నియమాలు పాటించండి.. రోడ్డు ప్రమాదాలు అరికట్టండి...

**- వాహన డ్రైవర్లకు సీఐ పిలుపు...**

**సత్తుపల్లి జనవరి 20 ప్రభాతవార్త:**




రహదారి భద్రతా నియమాలు ప్రతి ఒక్కరు పాటించి రోడ్డు ప్రమాదాలు నివారించాలని వాహన డ్రైవర్లకు సిఐ తుమ్మలపల్లి శ్రీహరిపిలుపునిచ్చారు.అరైవ్ అలైవ్ అనేది కేవలం ఒక నినాదంగా పరిమితం కాకుండా, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతో ఒక ఉద్యమంలా ముందుకు సాగాలని మంగళవారం లారీ యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన రోడ్డు సేఫ్టీ కార్యక్రమంలో సీఐ తుమ్మలపల్లి శ్రీహరి అన్నారు.అరైవ్ అలైవ్ కార్యక్రమం లో భాగంగా ప్రతి వ్యక్తి సురక్షి తంగా ఇంటికి చేరాలన్న ఆశ వారి కుటుంబ సభ్యుల్లో ఉంటుందని, రోడ్డుప్రమాదాల్లో ప్రాణ నష్టం జరిగితే, ఆ కుటుంబాల బాధను ఎవరూ తీర్చలేరని అన్నారు. ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని,రోడ్డు ప్రమాదాలు యాదృచ్ఛికంగా జరగవని, మన నిరక్ష్యం, అతివేగం వల్లే ఎక్కువగా జరుగుతాయని సీఐ తెలిపారు. ప్రధానంగామద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అనేక కుటుంబాలు తమ ప్రధాన ఆదారాన్ని కోల్పోయి వీధిన పడుతున్నాయని, ఆటో డ్రైవర్లు ప్రయాణికులను సురక్షి తంగా గమ్యస్థానానికి చేర్చే బాధ్యతను గుర్తుంచుకోవాలని తెలిపారు. మొబైల్ ఫోన్ వినియోగం, అతివేగం, రాంగ్ రూట్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ చేయవద్దని సీఐ విజ్ఞప్తి చేశారు. మీ కోసం మీ కుటుంబ సభ్యులు ఇంటివద్దఎదురుచూస్తున్నారు అనే విషయాన్ని గుర్తుంచుకొని జాగ్రత్తగా ప్రయాణాలు చేయండిని ప్రజలకు సందేశం ఇచ్చారు. ఈ అవగాహన కార్యక్రమాలు సత్తుపల్లి పరిధిలోని రద్దీ ప్రదేశాలలో ప్రధానకూడళ్ళలో అన్నిపాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలలో నిర్వహిస్తున్నట్లు సీఐ తుమ్మలపల్లి శ్రీహరి తెలిపారు.



## మున్సిపాలిటీలో 80 లక్షలు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే....

**సత్తుపల్లి జనవరి 20 ప్రభాతవార్త :**



సత్తుపల్లి మున్సిపాలిటీలోని పలు వీధులలో 80 లక్షల రూపాయలవిలువైనఅభివృద్ధి సంక్షేమ పథకాలకు మంగళవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్లు శంకుస్థాపన చేశారు. జవహర్ నగర్ రోడ్ లో ముస్లిం సోదరుల ఈద్గా ప్రహరీ గోడకు సుమారు 50 లక్షల రూపాయలతో, పట్టణంలోనిఎన్టీఆర్ కాలనీ మసీద్ లో సుమారు 5 లక్షలు రూపాయలు తో షెడ్ నిర్మాణ, పట్టణం లో బై పాస్ రోడ్ లో ముళ్ల తీగల ఫ్యాక్టరి వద్ద నూతన సీసీ రోడ్లు నిర్మాణం కోసం 25 లక్షలు రూపాయలు తో ఎమ్మెల్యే దంపతులు శంకుస్థాపన లు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇందిరమ్మ పాలనలో నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిఏకైక ప్రభుత్వం అని వారన్నారు. సత్తుపల్లి కల్లూరు మున్సిపాలిటీలలో ఎటువంటి వర్గ విభేదాలు లేకుండా కులమతాల తేడా లేకుండా అన్ని వర్గాల వారికి కాంగ్రెస్ ప్రభుత్వం తోడుగా ఉంటుందని హిందూ ముస్లింలు అన్నదమ్ములుగా కలిసిమెలిగా ఐక్యంగా ఉండి అభివృద్ధి సాధించుకుందామని వారు కోరారు. త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో అన్ని స్థానాలను కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ కమిషనర్ కే నరసింహన్, మున్సిపల్ ఏఈ సురేష్ ,పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోటసుజలరాణి, కమలపాషా, పింగళి శామ్యూల్, మానుకోట ప్రసాద్, ముస్లిం ప్రముఖులు, తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.

# ప్రకృతిని పరిరక్షిస్తేనే మనిషి మనుగడ సాధ్యమోతుంది

## శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి

**నేలకొండపల్లి జనవరి 20 ప్రభాతవార్త :** ప్రకృతిని పరిరక్షిస్తేనే మనిషి మనుగడ సాధ్యమోతుందని, ప్రకృతి వనరులను నాశనం చేస్తే మనిషి మనుగడ కష్టమోతుందని శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వెల్లడించారు. ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని ఆయన చెప్పారు. రైతు సంక్షేమం, సమాజ ఆరోగ్యం కోసం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి చేపట్టి నసుఫల పాదయాత్ర మంగళవారం నేలకొండపల్లి లోని సిద్ధార్థ యోగ విద్యాలయం వద్ద నుంచి ప్రారంభించారు. శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి చేపట్టిన ఈ సుఫల





పాదయాత్రలో రైతులు, ప్రకృతి ప్రేమికులు, అభిమానులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్థానిక భక్త రామదాసు ధ్యాన మందిరం వరకు ప్రకృతికి సంబంధించిన నినాదాలు చేస్తూ పాదయాత్ర నిర్వహించారు. అనంతరం, భక్త రామదాసు ధ్యాన మందిరం నందు ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఈనెల 23 నుంచి నిర్వహించనున్న భక్త రామదాసు జయంతి ఉత్సవాల బ్రోచర్లను ఆయన ఆవిష్కరించారు. అంతకు ముందు సిద్ధార్థ యోగ విద్యాలయం నందు ఆవిద్యాలయం ప్రకృతి వైద్యులు డాక్టర్ రామచంద్ర అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి మాట్లాడుతూ సుఫల అనేది భూమి పేరని చెప్పారు. భూమి పవిత్రతను నిలబెట్టే స్థితిని మనమే కల్పించాలన్నారు. పంట ఇస్తోందని భూమిలో నాలుగు పంటలు పండిస్తే త్రాగడానికి నీరు కూడా ఇవ్వలేని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. మనిషి అత్యాశ వలన భూమి సమూలంగా నాశనం అవుతోందన్నారు. మనుషులకు కావలసినవి ఇవ్వగలిగే శక్తి భూమికి మాత్రమే ఉందని ఆయన చెప్పారు. మనిషికి ఆలోచన చెడితే అది విషతుల్యంగా మారుతుందని చెప్పారు. భూమిని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పాచ్యాత్య దేశాల వారు పాటిస్తున్న విధానాలను భారతదేశంలోని రైతులు పాటించడం వలననే ఇక్కడి పశువులు రోగాల బారిన పడుతున్నాయని ఆయన చెప్పారు. మనుషులు తినే ఆహార పదార్థాలను హైబ్రిడ్ అనే పేరుతో పెంచి ఆహారంగా అందించడం వల్ల అనేక మంది రోగాల బారిన పడుతున్నారు. నేడు మనుషులు రోజు తినే ఆహారం అంతా కలుషితమవుతోందని ఆయన చెప్పారు. ప్రతి వస్తువు లోను దేవుడు ఉన్నాడని ఆయన చెప్పారు. ప్రకృతి బాగుంటేనే మనుష్యులు జీవించగలుగుతారని ఆయన చెప్పారు. మనం పండించే పంటలు, జీవించే విధానం వల్లే రోగాలన్నింటికీ కారణమోతోందన్నారు. ప్రతి ఒక్కరూ సర్వప్రాణి సేవ చేయాలన్నారు. భూమికి కూడా ప్రాణం ఉంటుందని, దానికి కూడా కొంత విరామం ఇవ్వాలని చెప్పారు. ప్రతి ఒక్కరూ మానవసేవే మాధవ సేవగా భావించి, ప్రకృతిని కాపాడుకోవాలని ఆయన చెప్పారు. సిపిఐ జాతీయ నాయకులు, ఆ పార్టీ కంట్రోల్ కమిటీ చైర్మన్ కే. నారాయణ మాట్లాడుతూ మానవజన్మ చాలా గొప్పదని, దానితో ప్రకృతిని నాశనం చేయవద్దన్నారు. భారతదేశం లో అత్యంత సారవంతమైన భూములు ఉన్నాయని చెప్పారు. అన్ని ఉండి కూడా మనం కరువులో ఉన్నామని అన్నారు. చిన్న జీయర్ స్వామి సమాజం బాగు కోసం కృషి చేస్తున్నారని చెప్పారు. చిన్న జీయర్ స్వామి రైతుల సంక్షేమం కోసం, సమాజ



ఆరోగ్యం కోసం చేస్తున్న సుఫల పాదయాత్ర అభినందనీయమని ఆయన చెప్పారు. ప్రకృతిని కాపాడుకోవాల్సిన అవసరం మనందరి పైన ఎంత ఉందని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో సిద్ధార్థ విద్యాలయం ప్రకృతి వైద్యులు డాక్టర్ రామచంద్ర, ఆర్టిఐ కమిషనర్ పీవీ శ్రీనివాస్, సేవ్ సంస్థ వ్యవస్థాపకులు విజయ రామ్, రైతు నేస్తం ఫౌండేషన్ చైర్మన్ నల్లమల వెంకటేశ్వరరావు, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ప్రతినిధి రాజేందర్ రెడ్డి, నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, వివిధ రంగాల ప్రముఖులు ఎర్నేని రామారావు, మల్లికార్జునరావు, గేల్లా జగన్ మోహన్ రావు, రామ సహాయం మాధవిరెడ్డి, వివిధ రైతు సంఘాల ప్రతినిధులు, ప్రకృతి ప్రేమికులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## అడిగిన సమాచారం 30 రోజులలో ఇవ్వాల్సిందే ఆర్టిఐ కమిషనర్ పీ.వీ.శ్రీనివాస్



**నేలకొండపల్లి, జనవరి 20 ప్రభాతవార్త:** సమాచార హక్కు చట్టం పై ప్రతీ ఒక్కరికి అవగాహన కల్పిస్తున్నామని ఆచట్టం కమీషనర్ పీ.వీ.శ్రీనివాస్ వెల్లడించారు. మంగళవారం నేలకొండపల్లి నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పీ.వీ శ్రీనివాస్ మాట్లాడుతూ తాను ఆర్టిఐ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన తరువాత పెండింగ్ లో ఉన్న 17 వేల కేసులను పరిష్కరించినట్లు చెప్పారు. జిల్లాల వారీగా పర్యటించి పెండింగ్ లో ఉన్న కేసులను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే 15 జిల్లాలో కేసులు పెండింగ్ లు లేకుండా చేసినట్లు చెప్పారు. చట్టం ఆదేశాలను తప్పకుండా అమలు చేయాల్సిందేనని పేర్కొన్నారు. అధికారులు పారదర్శకంగా పని చేసేందుకు చట్టంను ఉపయోగించుకోవాలని చెప్పారు. సమాచారం అడిగిన నెల రోజులలోనే సమాచారం అందించాలని ఆదేశించారు. సమాచారం ఇవ్వటంలో అధికారులు నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. సమాచార చట్టం పట్ల అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. ఆర్టీఐ ద్వారా వ్యక్తిగతం మినహా అన్ని సమాచారాలు ఇవ్వాల్సిందేన్నారు. చట్టం అందరికి ఒక్కటేనని అన్నారు. అక్కడక్కడ కొంత మంది బ్లాక్ మెయిల్ చేసి ఉండవచ్చు కానీ అధికారులు భయపడాల్సిన అవసరం లేదన్నారు. వాస్తవాలు ఇవ్వటానికి ఎందుకు భయపడాలని అన్నారు. ప్రభుత్వం చట్టం ను బలోపేతం చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. సమాచార హక్కు చట్టం పై విశ్వాసం పెంచేలా పని చేస్తున్నట్లు ఆయన తెలిపారు. సమస్యల పరిష్కారం కోరకు చట్టం ను వినియోగించుకోవాలని, అది వజ్రాయుధంగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిటి సభ్యులు జిల్లా శంకర్, అగ్రి కల్చరల్ సోసైటీ సలహాదారులు నల్లమల్ల వెంకటేశ్వరరావు, చిర్రా రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాబాటతో విద్యుత్ సమస్యలు పరిష్కారం

**నేలకొండపల్లి, జనవరి 20 ప్రభాతవార్త:** విద్యుత్ సమస్యల పరిష్కారం కోసమే విద్యుత్ శాఖ ప్రజాబాట కార్యక్రమంను ప్రవేశపెట్టారని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. మంగళవారం కొత్తకొత్తూరు గ్రామం నందు విద్యుత్ శాఖ ప్రజాబాట కార్యక్రమంను నిర్వహించారు. పలు సమస్యలను గ్రామ ప్రజలు విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా వాటి పరిష్కారం చూపారు. ఈ సందర్భంగా వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ



నాణ్యమైన విద్యుత్ ను అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు ప్రవేశపెడుతున్నట్లు చెప్పారు. 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ ను అందిస్తున్నట్లు చెప్పారు. దీని వలన ప్రతీ ఇంట్లో విద్యుత్ వెలుగులు వస్తున్నాయని అన్నారు. ప్రజాబాట కార్యక్రమంను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కొత్త కొత్తూరు గ్రామ సర్పంచ్ మాలోత్ కళావతి, ఉప సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, వార్డు సభ్యులు గుగులోత్ వెంకటి, రావెళ్ల జ్యోతిబసు, రావెళ్ల వెంకటేశ్వరరావు, మాలోత్ అయోధ్య, వల్లాల కృష్ణ, జాలా కృష్ణ, రమణరెడ్డి, బొమ్మ సత్యం, జంగాల నాగేశ్వరరావు, విద్యుత్ సిబ్బంది సత్యానారాయణరెడ్డి, రామకృష్ణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ వ్యవసాయ ఉద్యమానికి కమ్యూనిస్టుల మద్దతు



**నేలకొండపల్లి, జనవరి 20 ప్రభాతవార్త:** సేంద్రియ వ్యవసాయం తోనే ప్రజలు ఆరోగ్యవంతులుగా ఉంటారని, అందు కోసం జరిగే ఉద్యమంకు కమ్యూనిస్టుల మద్దతు ఉంటుందని సీపీఐ జాతీయ కంట్రోల్ కమీషన్ చైర్మన్ కె.నారాయణ వెల్లడించారు. నేలకొండపల్లి లో సిద్ధార్థ యోగ విద్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నారాయణ మాట్లాడుతూ వ్యవసాయంలో మార్పులు రావాలని కోరారు. గత వ్యవసాయం వైభవం రావాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రస్తుత వ్యవసాయం కార్పోరేట్ కంపెనీలకు, హస్పిటల్స్ కు ఉపయోగపడుతుందని అన్నారు. సమాజంను పట్టిపీడిస్తున్న ఎరువులను నిరోదించాలని చెప్పారు. చిన్నజీయర్ స్వామి లౌకి క ఆలోచనలు వున్న వ్యక్తి అన్నారు. తాను ఈ కార్యక్రమంకు వచ్చినందుకు విమర్శలు చేయవచ్చునని కానీ వాటిని నేను లెక్క చేయనన్నారు. తాను చివర వరకు కమ్యూనిస్టుగానే ఉంటానని అన్నారు. సుఫల యాత్రకు తాము సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఆర్టీఐ కమీషనర్ పీ.వీ. శ్రీనివాస్, రైతు ప్రముఖులు నల్లమల్ల వెంకటేశ్వరరావు, సీపీఐ జిల్లా నాయకులు కర్నాటి భానుప్రసాద్, నేలకొండపల్లి మండల సిపిఐ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, నాయకులు బాలిన కృష్ణంరాజు, పోలంపల్లి నారాయణ, కనపడి సీతారాములు, పి.శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళాభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

### కూసుమంచి మాజీ ఎంపీపీ బానోత్ శ్రీనివాస్


**ఖమ్మం రూరల్, ప్రభాతవార్త :** మహిళాభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కూసుమంచి ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గుర్రాలపాడులో సోమవారం స్వయం సహాయక సంఘ సభ్యులకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తుందని పేర్కొన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు అందజేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రవేశపెట్టిందని, ఇప్పటివరకు 265 కోట్ల మంది ఉచిత బస్సులో ప్రయాణం చేసినట్లు చెప్పారు. సమాజంలో పేద వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు, సన్న బియ్యం ఇస్తున్నామని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు ఇస్తున్నామని తెలిపారు. వచ్చే సంవత్సరంలోపు ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని, ఇంకా ఎవరైనా స్థలం కలిగి ఉంటే తక్షణమే మంత్రి పొంగులేటి దృష్టికి



తీసుకువెళ్లి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యే విధంగా కృషి చేస్తామన్నారు. మహిళలును కోటీశ్వరులను చేసే బాధ్యత ఇందిరమ్మ ప్రభుత్వం తీసుకున్నదన్నారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కర్లపూడి భద్రకాళి, ఓబీసీ జిల్లా వైఎస్ ప్రెసిడెంట్ గజ్జి సూర్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు, బొడ్డు బొందయ్య, బొల్లం వెంకన్న, కొర్ని సీతారాములు, కర్లపుడి శ్రీను, బుర్ర మహేష్, బొల్లం బొర్రయ్య, దుంపల గోపి, మద్దినాల వెంకన్న, బొబ్బాల ఉపేందర్, దుంపల నాగేశ్వరరావు, దాసరి బొర్రయ్య, గురుస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలి

## ఖమ్మం పోలీస్ కమిషనర్‌కు బిఆర్ఎస్ ప్రతినిధి బృందం ఫిర్యాదు




ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ,బిఆర్ఎస్ శ్రేణులను లక్ష్యంగా చేసుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన విద్వేషపూరిత, హింసను ప్రేరేపించే వ్యాఖ్యలపై భారత రాష్ట్ర సమితి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ మేరకు పార్టీ ముఖ్య నాయకులుతో కూడిన ప్రతినిధి బృందం మంగళవారం ఖమ్మం పోలీస్ కమిషనర్‌ను కలిసి రేవంత్ రెడ్డిపై ఫిర్యాదును అందజేసింది. ఈ నెల 18న ఖమ్మంలో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి హోదాలో ఉన్న రేవంత్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీని వంద మీటర్ల గోతి తీసి పాతిపెట్టాలని, గ్రామాల్లో బిఆర్ఎస్ దిమ్మలను కూల్చివేయాలని బహిరంగంగా పిలుపునిచ్చారు. ఈ వ్యాఖ్యలు కేవలం రాజకీయ విమర్శలు మాత్రమే కాదని, ఇవి ప్రత్యర్థి పార్టీపై భౌతిక దాడులను ప్రేరేపించేలా ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. రాష్ట్ర అత్యున్నత పదవిలో ఉన్న వ్యక్తి పాతిపెట్టాలి, కూల్చివేయాలి వంటి హింసాత్మక పదజాలాన్ని వాడటం వల్ల క్షేత్రస్థాయిలో ఉన్న కార్యకర్తలు రెచ్చిపోయి దాడులకు పాల్పడే అవకాశం ఉందని, ఇది రాష్ట్రంలో శాంతిభద్రతల క్షీణతకు దారితీస్తుందని బిఆర్ఎస్ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఒక రాజకీయ పార్టీని భౌతికంగా తుడిచిపెట్టాలని పిలుపునివ్వడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని, ఇది ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నమని నాయకులు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ,అభివృద్ధిలో చారిత్రాత్మక పాత్ర పోషించిన కేసీఆర్ పై విద్వేషాన్ని వెళ్లగక్కడం, లక్షలాది మంది పార్టీ శ్రేణుల మనోభావాలను దెబ్బతీయడమేనని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన రెచ్చగొట్టే ప్రసంగంపై తక్షణమే కేసు నమోదు చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, సీనియర్ నాయకులు, ఉద్యమకారులు ఉప్పల వెంకటరమణ, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బూల్, మాజీ జిల్లా లైబ్రరీ చైర్మన్ ఖమర్, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు తాజుద్దీన్, సీనియర్ నాయకులు పోట్ల శ్రీనివాస్, నాయకులు ముత్యాల వెంకటప్పారావు, ఉద్యమకారులు పగడాల నరేందర్, నాయకులు సద్దాం షేక్, సర్పంచ్ ఆర్మీ రవి, బలుసు మురళీ కృష్ణ, మొహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.



## సీనియర్ ప్రజా కళాకారుడు మేకల శేషిరెడ్డికి నివాళులు అర్పించిన ప్రజానాట్య మండలి

ఖమ్మం కల్చరల్ జనవరి 20 ప్రభాతవార్త

ప్రజా నాట్య మండలి ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు ప్రజా గాయకులు పిట్టలదొరగా విశేష గుర్తింపు పొందిన కైకొండయి గూడెం వాస్తవ్యులు మేకల శేషిరెడ్డి ఈ రోజు తెల్లవారు జామున గుండె పోటుతో మరణించారు. ఆయనకు ప్రజా నాట్య మండలి ఖమ్మం జిల్లా కమిటీ తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. ప్రజా నాట్య మండలి బృందం ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రజా నాట్య మండలి జిల్లా కార్యదర్శి వేముల సదానంద్ మాట్లాడుతూ ఆయన ప్రజా నాట్య మండలి ప్రారంభం నాటి నుండి ఖమ్మం జిల్లా ప్రధాన గాయకుడిగా పిట్టలదొర వేషధారకుడిగా రాష్ట్రమంతటా ప్రసిద్ధి పొందిన ప్రజా కళాకారుడని ఆయన చనిపోయే వరకు కూడా పాటతో తన ప్రయాణం కొనసాగించారని ప్రజానాట్యమండలి నాయకుడిగా గాయకుడిగా ఆయన జీవితం పూర్తి దాయకమని అన్నారు ఆయనకు నివాళులు అర్పించిన వారిలో ఏటుకూరి ప్రసాద్ ఖమ్మం డివిజన్ నాయకులు నగరికంటి చిరంజీవి తదితరులు ప్రగాఢ సంతాపం వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని ప్రకటించారు. ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షులు నామ లక్ష్మీనారాయణ జిల్లా నాయకులు నందిగామ కృష్ణ 52వ డివిజన్ కార్పొరేటర్ ప్రజా కళాకారుడు బుర్రి వెంకట్ కుమార్ ఏటుకూరి ప్రసాద్ నగరికంటి చిరంజీవి తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు

## భద్రాచలం ఏరియా ఆసుపత్రిపై ఐటిడిఏ పీవో ఆకస్మిక తనిఖీ

భద్రాచలం టౌన్ ప్రభాతవార్త

వార్త జాతీయ దినపత్రికలో "స్టాఫ్ నర్స్ లే వైద్యులయ్యారు.. చివరికి శిశువు బలి" అనే కథనం ప్రచురితమైన నేపథ్యంలో భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ తీవ్రంగా స్పందించారు. మంగళవారం ఆయన భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిపై ఆకస్మిక తనిఖీ చేసి, అక్కడి వైద్య సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గర్భిణీ స్త్రీల పట్ల అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పీవో ఆసుపత్రిలోని లేబరేటరీ, ఆపరేషన్ థియేటర్, లేబర్ రూమ్, అవుట్‌పేషెంట్ల విభాగాలు, స్కానింగ్ రూమ్, మెడిసిన్ స్టోర్స్ తదితర విభాగాలను సమగ్రంగా పరిశీలించారు. అందుతున్న వైద్య సేవలపై పేషెంట్లతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మారుమూల గ్రామాల నుండి వచ్చే గిరిజనులకు నాణ్యమైన వైద్యం, మందులు అందించాలని స్పష్టం చేశారు. గర్భిణీ స్త్రీలను అంబులెన్స్ ద్వారా ఆసుపత్రికి రప్పించి, డెలివరీ తరువాత తల్లీ-బిడ్డ ఆరోగ్యంపై పూర్తి పర్యవేక్షణ ఉండాలని సూచించారు. పీహెచ్సీ సిబ్బంది గ్రామాల్లో గర్భిణీలకు నెలసరి పరీక్షలు, జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఏరియా ఆసుపత్రికి వచ్చే రోగులను ఒక్కరినీ ప్రైవేట్ ల్యాబ్‌లకు పంపొద్దని, అలాంటి విషయాలు తన దృష్టికి వస్తే సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. శుభ్రత, హైజిన్‌పై రోజువారీ పర్యవేక్షణ తప్పనిసరి చేయాలని ఆదేశించారు. ఆసుపత్రి ముందు ప్రైవేట్ అంబులెన్సులు అధికంగా కనిపించడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన పీవో, ఆర్టీవో ఆధ్వర్యంలో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి డ్రైవర్ల ధృవీకరణ పత్రాలను పరిశీలించాలని, అనుమతిలేని వాహనాలైతే అంబులెన్సులు సీజ్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏడీఎంహెచ్ఓ సైదులు, రామకృష్ణ, ఆర్టీవో సంఘం పుల్లయ్య, వైద్యులు మల్లేష్, రాజశేఖర్ రెడ్డి, దేవరాజ్, ప్రతాప్, సంతోష్, డిపిఎంఒ పాయం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# అరైవ్ అలైవ్ నినాదం కాదు.. ఉద్యమం

## రోడ్డు ప్రమాదాల్లో ప్రాణ నష్టం జరిగితే బాధను ఎవరూ తీర్చలేరు
## పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఖమ్మం క్రైం, ప్రభాతవార్త :

అరైవ్ అలైవ్ అనేది కేవలం ఒక నినాదంగా పరిమితం కాకుండా, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతో ఒక ఉద్యమంలా ముందుకు సాగాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.

రోడ్డు ప్రమాదాల కారణంగా జరుగుతున్న ప్రాణనష్టాన్ని తగ్గించి, ప్రతి ప్రయాణికుడు సురక్షితంగా గమ్యానికి చేరాలనే ఉద్దేశంతో తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన అరైవ్ అలైవ్ అనే ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి వ్యక్తి సురక్షితంగా ఇంటికి చేరాలన్న ఆశ వారి కుటుంబ సభ్యుల్లో ఉంటుందని, రోడ్డు ప్రమాదాల్లో ప్రాణ నష్టం జరిగితే, ఆ కుటుంబాల బాధను ఎవరూ తీర్చలేరని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలు యాదృచ్ఛికంగా జరగవని, మన నిర్లక్ష్యం, అతివేగం వల్లే ఎక్కువగా జరుగుతాయని తెలిపారు. ప్రధానంగా మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అనేక కుటుంబాలు తమ ప్రధాన ఆధారాన్ని కోల్పోయి వీధిన పడుతున్నాయని, వాహనాల డ్రైవర్లు ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానానికి చేర్చే బాధ్యతను



గుర్తుంచుకోవాలని తెలిపారు. మొబైల్ ఫోన్ వినియోగం, అతివేగం, రాంగ్ రూట్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ చేయవద్దని విజ్ఞప్తి చేశారు. మీ కోసం మీ కుటుంబ సభ్యులు ఇంటివద్ద ఎదురు చూస్తున్నారు అనే విషయాన్ని గుర్తుంచుకొని జాగ్రత్తగా ప్రయాణాలు చేయాలని సూచించారు. ప్రస్తుతం జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గణాంకాలను పరిశీలిస్తే, ఎక్కువ శాతం ప్రమాదాలు మానవ నిర్లక్ష్యం వల్లే జరుగుతున్నాయని తెలిపారు. గ్రామాలు, పట్టణాలు, మండల కేంద్రాలు, జాతీయ రహదారులు, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్లు, ఆసుపత్రులు, పరిశ్రమలు, మార్కెట్ ప్రాంతాలు, దేవాలయాలు, ప్రార్థనా మందిరాలు, ఫంక్షన్ హాళ్లు వంటి చోట్ల ప్రజలను నేరుగా కలుసుకుని అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. విద్యార్థులు, యువతే మార్పుకు నాంది రోడ్డు భద్రతపై యువతలో చైతన్యం వస్తే సమాజం మొత్తం మారుతుందన్న నమ్మకంతో విద్యార్థులు, యువకులపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నామని తెలిపారు.

## పులుల లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్న ఫారెస్ట్ అధికారులు

### పులుల సంరక్షణలో భాగంగా పులుల ఆనవాళ్లు గుర్తింపు

### చంద్రుగొండ ఫారెస్ట్ రేంజ్ అధికారి సిహెచ్ ఎల్లయ్య

చంద్రుగొండ, ప్రభాతవార్త



రాష్ట్రవ్యాప్తంగా పులులను లెక్కించేందుకు తెలంగాణ అటవీ శాఖ అఖిల భారత పులుల లెక్కింపు 2026 కార్యక్రమంలో భాగంగా మంగళవారం చంద్రుగొండ రేంజ్ పరిధిలో ఉన్న అటవీ ప్రాంతంలో ప్రారంభమైంది. చంద్రుగొండ రేంజ్ అధికారి సిహెచ్ ఎల్లయ్య ఆధ్వర్యంలో చంద్రుగొండ రేంజ్ పరిధిలోని బెండలపాడు, కనకగిరి గుట్టల్లో పులుల అన్వేషణలో ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేంజర్ ఎల్లయ్య మాట్లాడుతూ... అఖిల భారత పులుల గణన 2026 కార్యక్రమం తెలంగాణలో జనవరి 2026లో ప్రారంభమైందని. ఇది పులుల సంఖ్యను లెక్కించడానికి, అటవీ పర్యావరణ వ్యవస్థ ఆరోగ్యాన్ని అంచనా వేయడానికి నిర్వహిస్తున్న ఒక పెద్ద సర్వే అన్నారు. ఈ సర్వే మూడు రోజులు పాటు నిర్వహించడం జరుగుతుందని. ఇందులో అటవీ సిబ్బందితో పాటు వాలంటీర్లు కూడా పాల్గొంటున్నారు. ఈ గణనలో పులుల పాదముద్రలు, మలమూత్రాల నమూనాలు, కెమెరా ట్రాప్‌ల ద్వారా వాటి చిత్రాలను సేకరించి లెక్కించడం జరుగుతుందన్నారు. పులుల సంఖ్యను ఖచ్చితంగా లెక్కించడం, వాటి ఆవాసాల పరిస్థితిని అంచనా వేసి, తగిన సంరక్షణ చర్యలు తీసుకోవడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ సర్వేలో ఫారెస్ట్ సిబ్బందితో పాటు వాలంటీర్లు, పాల్గొన్నారు.

# విబిజి రాంజీ బిల్లును తక్షణమే రద్దు చేయాలి

నేలకొండపల్లి, జనవరి 20 ప్రభాతవార్త

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి వ్యవసాయ కూలీలు, పేదల పొట్టలు కొట్టే విబిజి రాంజీ బిల్లును తక్షణమే రద్దు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం పాలేరు డివిజన్ అధ్యక్షుడు కే.వి రామిరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం నేలకొండపల్లి సిపిఎం పార్టీ కార్యాలయం (రావెళ్ల సత్యనారాయణ భవనం) నందు వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కే.వి రామిరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కూలీల వలసలు



నివారించి పని భద్రత కల్పించేందుకు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన అనేక పోరాటాల ఫలితంగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చారన్నారు. ప్రస్తుతం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాసేందుకు ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి, పేద ప్రజల పొట్ట కొట్టే విబిజి రాంజీ పథకాన్ని తీసుకొచ్చిందని విమర్శించారు. వ్యవసాయ కూలీల ఉపాధి పట్ల బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న అసమర్థ విధానాలను నిరసిస్తూ మండలంలోని అన్ని గ్రామాలలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ కూలీల జనరల్ బాడీ సమావేశాలు నిర్వహించి విబిజి రాంజీ జీవో కాపీలను దగ్ధం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు దుగ్గి నరసింహారావు, పెదపాక మల్లేశ్వరరావు, కట్టెకోల వెంకటేశ్వర్లు, సామల మల్లికార్జునరావు, ఎడవల్లి సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కప్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే ఆదినారాయణ



దమ్మపేట, జనవరి 20 ప్రభాతవార్త:

మండలంలోని గండుగులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీలను అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణప్రారంభించారు. వాలీబాల్, ఖోఖో పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యం ఉన్నప్పుడే సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందనితెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి కూడా రాష్ట్ర, జాతీయ స్థాయిలో క్రీడాకారులు ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. క్రీడలు ఆరోగ్యాన్ని కాపాడడమే కాకుండా క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని చెప్పారు. పోటీల్లో పాల్గొంటున్నక్రీడాకారులను అభినందిస్తూ విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంఇఓ కీసరి లక్ష్మి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కుర్నవల్లిలో సోషల్ మీడియా వార్

### స్టేషన్‌లో రెండు వర్గాలు పరస్పర ఫిర్యాదులు

తల్లాడ, జనవరి 20, ప్రభాతవార్త

సోషల్ మీడియాలో తన ప్రతిష్టకు భంగం కలిగించారని కుర్నవల్లి సర్పంచ్ ఎక్కిరాల శేషమ్మ ఫిర్యాదు చేయగా.. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓడిపోయిన తమను గ్రామంలోని కొందరు తమను అప్రతిష్ట పాలు చేశారని సామాజిక మాధ్యమాల్లో బదనాం చేశారని అన్నెం కోటారెడ్డి పరస్పర ఫిర్యాదులు చేసుకున్నారు. ఎన్నికల ఫలితాల అనంతరం రెండు వర్గాలు సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం చేసుకోగా బెడిసి కొట్టాయి. సర్పంచ్ తమను గ్రామానికి చెందిన ఉప్పెర్ల రామారావు, అన్నెం కోటిరెడ్డిలు తమ వ్యక్తిగత స్వేచ్ఛను దెబ్బతీసే విధంగా సోషల్ మీడియాలో ప్రచారం చేశారని పేర్కొనగా, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు అన్నెం కోటారెడ్డి తన మనోభావాలను దెబ్బతినేలా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి ప్రజల్లో చులకన భావంగా తమను అప్రతిష్ట పాలుకు గురి చేశారని ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీస్‌లు విచారణ చేయాల్సి ఉంది.

## గెలుపోటములను హుందాగా స్వీకరించండి

### క్రీడాకారులకు సర్పంచ్ విజ్ఞప్తి



తల్లాడ, జనవరి 20, ప్రభాతవార్త

క్రీడాకారులు గెలుపోటములను హుందాగా స్వీకరించాలని పినపాక సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. మంగళవారం పినపాకలో



సీఎం కప్ క్రీడోత్సవాలను ఎంపిడిఒ ఏనుగు సురేష్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు ప్రాథమిక దశలోనే క్రీడల్లో మెళకువలు తెలుసుకుని రాణించాలని, గెలుపోటములను హుందాగా స్వీకరించినప్పుడే భవిష్యత్తులో రాణిస్తారన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు భోజన వసతి సౌకర్యాలను కూడా సర్పంచ్ ఏర్పాటు చేశారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని క్రీడలను ప్రారంభించారు. అనంతరం పాఠశాల అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం గుర్రం నాగేశ్వరరావు, సర్వనేని శ్రీనివాసరావు, ఎక్కిరాల కోటయ్యలు పాఠశాలకు పది కుర్చీలు, కంప్యూటర్, ప్రింటర్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో మంగాపురం ఉప సర్పంచ్ అమర్లపూడి చింటు, బుష్, పీఈటిలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కావిడగుండ్లలో పులి సంచారం

### రెండు ఆవులను చంపిన పులి

### భయాందోళనలో గ్రామస్థులు





అశ్వారావుపేట అర్బన్, జనవరి 20 ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం కావడిగుండ్ల గ్రామంలో పెద్దపులి సంచారం కలకలం రేపింది. గ్రామానికి చెందిన సోడెం నాగేశ్వరరావు అనే వ్యక్తికి చెందిన పశువుల మందపై పెద్దపులి దాడి చేసి రెండు ఆవులను చంపింది. పెద్దపులి వచ్చి వెళ్లినట్లుగా ఆనవాళ్లను గుర్తించిన స్థానికులు అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. ఒక ఆవు దూడను చంపి తిని, మరొక ఆవుని చంపి రక్తం తాగి వెళ్ళింది. వచ్చింది ఒక పులి కాదని రెండని స్థానికులు అనుమానం వ్యక్తం చేశారు. ఆవు రక్తం తాగి వెళ్లిన పులి తిరిగిమాంసం తినడానికి వస్తుందని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. ఘటనాస్థలంలో పెద్దపులి పాదముద్రలను అటవీ శాఖ అధికారులు గుర్తించారు. ఆవులు పై దాడి చేసి చంపింది ఒక పెద్దపులేనని నిర్ధారించారు. స్థానిక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పశువులను అటవీ ప్రాంతానికి సమీపంలో కట్టి ఉంచొద్దని, ఇళ్ల వద్దనే ఉంచుకోవాలని అటవీశాఖ అధికారులు సూచించారు.

## రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన




అశ్వారావుపేట రూరల్, జనవరి 20 ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఆదేశాల మేరకు అశ్వారావుపేట పోలీసుల ఆధ్వర్యంలో మండలంలోని ఫైర్ కాలనీ వద్ద వాహనదారులకు రోడ్డు ప్రమాద నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎస్ఐ యయాతి రాజు మాట్లాడుతూ హెల్మెట్, సీటు బెల్టు ప్రాముఖ్యత, మద్యం సేవించి డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్ చేయడం వల్ల కలిగే అనర్థాలను గతంలో ఈ ప్రాంతంలో జరిగిన సంఘటనను ఉదహరిస్తూ వివరించారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు పాటించవలసిందిగా కోరారు. ఈ క్రమంలో వాహనదారులతో రోడ్డు భద్రత ప్రతిజ్ఞను చేపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐ నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించగా స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# 24న చలో కోదాడ కు వేలాదిగా తరలిరండి

## బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తొగరు రమేష్

మునగాల, జనవరి 20, ప్రభాతవార్త

:కోదాడ నియోజకవర్గంలో అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్ని శాఖల అధికారులను పోలీసులను ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలపై ఉసిగొలిపి పార్టీ నాయకత్వంపై అక్రమంగా కేసులు నమోదు చేసి, బెదిరిస్తూ పోలీస్ లాంటి రాజ్యాన్ని, అధికార కాంగ్రెస్ పార్టీ ల టీ రాజ్యాన్ని అమలు చేస్తూ బిఆర్ఎస్ పార్టీ నాయకత్వాన్ని ఇబ్బందులకు గురి చేయడాన్ని నిరసిస్తూ జనవరి 24న నిర్వహించే చలో కోదాడ కార్యక్రమానికి మునగాల మండల వ్యాప్తంగా పార్టీ నాయకులు కార్యకర్తలు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తొగరు రమేష్ అన్నారు, మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక పార్టీ కార్యాలయం నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం లో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి గారు ప్రశ్నించిన పార్టీ నాయకులపైన దాడులు దౌర్జన్యాలు చేస్తూ క్షేత్రస్థాయిలో బిఆర్ఎస్ పార్టీ నాయకుల్ని కార్యకర్తలని ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. కోదాడ పట్టణంలోని దళిత యువకుడు కర్ల రాజేష్ పై అక్రమంగా కేసులు నమోదుచేసి కోదాడ రూరల్ సిఐ చిలుకూరు ఎస్సై పథకం ప్రకారం కావాలనే రాజేష్ ని చిత్రహింసలకు గురిచేసి అనారోగ్యం పాలై మరణించడానికి కారణమయ్యారని నియోజకవర్గం లో ప్రజాస్వామ్యం అపహాస్యానికి గురవుతూ అధికార పార్టీ నాయకుల దౌర్జన్యాలు పెరిగిపోయాయని తెలిపారు. గత నెలలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో వివిధ గ్రామాల్లో తమ పార్టీ నాయకత్వంపై నియోజక వర్గ వ్యాప్తంగా జరిగిన దాడులు దౌర్జన్యాల ఇందుకు ఉదాహరణ అని ఆయన అన్నారు,



మునగాల మండలంలో నారాయణగూడెం దళితుల పై తిమ్మారెడ్డి గూడెం, మాధవరం గ్రామాలలో జరిగిన దాడుల పరంపర నేటికీ కొనసాగుతుందని చెప్పారు. ఈ దాడులను ఖండిస్తూ చలో కోదాడ కార్యక్రమానికి తమ పార్టీ పిలుపునిచ్చిందని పార్టీ నాయకులు కార్యకర్తలు చలో కోదాడ కార్యక్రమానికి వేలాదిగా తరలివచ్చి అధికార కాంగ్రెస్ పార్టీ ఆగడాలను నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటు, వి రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాస్వామ్య వాదులు ముక్తకంఠంతో ఖండించాలని కోరారు.

## పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి

**పౌష్టికాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం**

**గ్రామ సర్పంచ్ బాలు నాయక్**

కారేపల్లి జనవరి 20 ప్రభాతవార్త



ప్రజలు తమ ఇండ్లతోపాటు పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని రావోజీ తండా గ్రామ సర్పంచ్ బాలు నాయక్ అన్నారు. మండల పరిధిలోని రా ఓజి తండా గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం విహెచ్ఎస్ఎన్సి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అందరూ ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, రోజు చెత్తను గ్రామపంచాయతీ ట్రాక్టర్ లోని వేయాలని విజ్ఞప్తి చేశారు, ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు గర్భిణీలు బాలింతలు, అంగన్వాడి సెంటర్ కు వెళ్లి పౌష్టికాహారం తీసుకోవాలని కోరారు . గ్రామస్థాయిలో పనిచేసే అందరూ ఉద్యోగస్తులు వారి విధులు సక్రమంగా నిర్వహించాలని గ్రామాన్ని అభివృద్ధి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉప సర్పంచ్ హెల్త్ సూపర్వైజర్, ఏఎన్ఎం ఆశా కార్యకర్తలు అంగన్వాడీ కార్యకర్తలు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సావిత్రి, వార్డ్ మెంబర్ బద్రు, పంచాయతీ కార్యదర్శి కొండపల్లి అనిల్ కుమార్, హెల్త్ సూపర్వైజర్ బి విజయ కుమారి, ఎమ్మెల్ హెచ్పి ఝాన్సీ, ఏఎన్ఎంలు నాగమణి చంద్రకళ, ఆశా కార్యకర్తలు, సుజాత, నరసమ్మ, కమల, అంగన్వాడీ టీచర్లు బిందు శ్రీ, కృష్ణవేణి, సరోజిని స్కూల్ హెచ్ఎం రమేష్ తదితరులు పాల్గొన్నారు .

## కృషి పట్టుదలతోనే ఉత్తమ ఫలితాలు

**విద్యార్థుల భవితకు పదవ తరగతి తొలిమెట్టు**

**ఎయిర్ పోర్ట్ అథారిటీ ఏజీఎం**

కారేపల్లి, జనవరి 20 ప్రభాత వార్త

విద్యార్థులు కృషి పట్టుదలతో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని విద్యార్థుల భవితకు పదవ తరగతి తొలిమెట్టని ఎయిర్ పోర్ట్ అథారిటీ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ గంగావత్ వెంకన్న అన్నారు. సింగరేణి మండలం గేటు కారేపల్లి ఆశ్రమ పాఠశాలలో హెచ్ఎం టి.వెంకటరమణ అధ్యక్షతన మంగళ వారం కామేపల్లి కారేపల్లి మంవిద్యార్థిను లకు కెరియర్ గైడెన్స్ మోటివేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎయిర్పోర్ట్ అథారిటీ ఏజీఎం వెంకన్న మాట్లాడుతూ సమయాన్ని వృథా చేయకుండా విద్యార్థులు పుస్తక పటనాన్ని అలవర్చుకోవాలన్నారు. ప్రతిరోజు విద్యకు సంబంధించి కనీసం రెండు గంటలైనా ఏకాగ్రతతో పటిస్తే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. జీవితంలో ఉన్నత స్థాయి ఎదగడానికి పదవ తరగతి ప్రాధాన్యత సంతరించుకుంటుందన్నారు. పదవ తరగతి అనంతరం విద్యార్థులు తమకు ఆసక్తి ఉన్న రంగాలను ఎంచుకోవడం ద్వారా ఉన్నత స్థాయికి ఎదగవచ్చని తెలిపారు. పరీక్షల సమయం వచ్చిందని ఎలాంటి ఆందోళన చెందకుండా పాఠ్యాంశాల పునర్చరణ చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో రాములు, ఉపాధ్యాయులు నెహ్రూ , భాస్కరరావు, తులసీదాస్ , ఇస్లావత్ హచ్యా నాయక్, బాలు, సక్రాం, బానోత్ మోహన్ నాయక్ ,కనకదుర్గ, ప్రమీల, కళ్యాణి, ద్రౌపతి,మోహన్ ,పాల్గొన్నారు.



## ఖమ్మంలో జరిగే పి డి యస్ యూ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**విద్యార్థులు సమరశీల పోరాటాలను తీవ్రతరం చేయాలి**

**మహాసభల ఆహ్వాన సంఘం ఉపాధ్యక్షు లు, పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్షులు తేలే రాకేష్**

కామేపల్లి, జనవరి 20 ప్రభాతవార్త:




పి డి ఎస్ యు తెలంగాణ రాష్ట్ర మహా సభలు ఈనెల 23,24,25 తేదీలలో ఖ మ్మం నగరంలో జరుగుతాయని ఈ మహా సభల విజయవంతానికై రాష్ట్ర నలుమూ లల నుండి విద్యార్థులు భారీగా తరలి రా వాలని పి డి ఎస్ యు మహాసభల ఆ హ్వాన సంఘం ఉపాధ్యక్షులు, పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్షులు తేలే రాకేష్ విజ్ఞప్తి చేశా రు.మంగళవారం కామేపల్లి మండల కేం ద్రంలోని జూనియర్ కళాశాలలో ఫ్లెక్సీలను ఆహ్వాన సంఘం పోస్టర్లను ఆవిష్కరించా రు.ఈ సందర్భంగా తేలే రాకేష్ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వాలు సిలబస్ ను మార్చి విద్యార్థుల బుర్రల్లోకి మతోన్మాద పాసిజాన్ని జొప్పించ చూస్తుందన్నారు.మ న ముందు తరాలు సర్వమత సహనాన్ని సహజీవనాన్ని హేతుపద్ధ విలువలని ఆ చరిస్తే వాటిని ధ్వంసం చేయాలని పాల కులు భావించి,విద్యారంగాన్నే ఎన్నుకున్నా రని వారన్నారు.రాజ్యాంగ విలువలు తుం గలో తొక్కి లౌకికవాదాన్ని ధ్వంసం చేయ పూనుకున్న పాలకవర్గాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న పిడిఎస్ యూ రాష్ట్ర మ హాసభలను ఉద్యమాల ఖిల్లా ఖమ్మం జి ల్లాలో నిర్వహిస్తున్నందున ఈ మహాసభ లో విద్యార్థులు,ప్రగశీల వాదులు,లౌకిక శక్తులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.23న మధ్యా హ్నం 12 గంటలకు జడ్పీ సెంటర్ నుంచి మయూరి సెంటర్ వరకు విద్యార్థి ప్రదర్శ న ఉంటుందని భక్తరందాసు కళాక్షేత్రంలో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపా రు.ఈ బహిరంగ సభలో వక్తలుగా పి.రం గారావు,గుమ్మడి నరసయ్య తదితరులు పాల్గొంటారని,24,25న ప్రొఫెసర్ లక్ష్మి మ్నా రాయణ,పరకాల ప్రభాకర్,ప్రొఫెసర్ కొండా నాగేశ్వర్,ఐవి రమణ ఎస్ ఎల్ పద్మ తదితర విద్యావేత్తలు పాల్గొని విద్యారంగ అంశాలపై బోధించనున్నారని తెలియజే శారు,ఈ మహాసభలకు ఇతర రాష్ట్రాల ప్రతినిధులు సైతం పాల్గొని సందేశాలు ఇస్తారని వారు గుర్తు చేశారు.ఈ కార్యక్ర మంలో పి డి ఎస్ యు నాయకులు టి. సోనీ,అజయ్ సాయి, ప్రకాష్,అశ్విన్, నజీ ర్,లకావత్ చంటి,హరీష్,విజయ్,వినయ్, గుగులోత్ ఉదయ్,తేజు,స్పందన,గౌతమ్ సిరి,మానస తదితరులు పాల్గొన్నారు.

## ఊటుకూరు నర్సరీలో పనులను పరిశీలించిన ఎంపీడీవో

కామేపల్లి, జనవరి 20 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం ఊట్కూరు గ్రామం లో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నర్స రీలో నిర్వ హిస్తున్న పనులను ఎంపీడీవో జీ.రవీంద ర్,ఈసీ దామాల వెంకటేశ్వర్లు, సర్పంచ్ ఈసం హనుమంతరావు,ఉప సర్పంచ్ కర్నాటి రాజేంద్రప్రసాద్ మంగళవారం పరిశీలించారు.మొక్కల పెంపకానికై చేప డుతున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీ లించారు.సిబ్బందికి పలు సూచనలు కూడా చేశారు.త్వరితగతిన పూర్తి చేయా లని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జర్పుల రామ్ లాల్, టెక్నికల్ అసిస్టెంట్ బావ్ సింగ్, ఫీల్డ్ అసిస్టెంట్ చంధ్య,పంచాయతీ సిబ్బంది,గ్రామస్తులు,కూలీలు పాల్గొన్నారు.



## వడ్డీ లేని రుణాలు చెక్కులు పంపిణీ

**ఎమ్మెల్యే రాందాస్ నాయక్**

వైరా టౌన్ జనవరి 20 (ప్రభాతవార్త)




వైరా మున్సిపల్ కార్యాలయం నందు వైరా మున్సిపాలిటీ పరిధిలోని వివిధ మహిళా సంఘాలకు సుమారు ఒక కోటి 54 లక్షల రూపాయల విలువైన వడ్డీ లేని రుణాల చెక్కులను ఎమ్మెల్యే రామదాసు నాయక్ పంపిణీ చేశారు.మెప్మా టిఎంసి సుజాత అధ్యక్షతన నిర్వహించిన సభలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ. మహిళలను లక్షాధికారులు చేయాలని ఉద్దేశంతో ప్రజాపాలనలో ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు వడ్డీ లేని రుణాలను ఇస్తానన్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని గతంలో పరిపాలించిన టిఆర్ఎస్ మహిళలను మోసం చేసిందని ఆయన అన్నారు. మహిళలకు ఉచిత బస్సు. ప్రతి ఇంటికి ఉచిత విద్యుత్తు ఇందిరమ్మ ఇల్లు వంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది కాంగ్రెస్ పార్టీ అని గతంలో ప్రైవేటు ఫైనాన్స్ వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు డబ్బులు తీసుకుని ఆత్మహత్యలు చేసుకున్న వారు చాలామంది ఉన్నారని రాష్ట్రంలో పేదవారు అప్పులు పాలు కాకుండా మహిళలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి మహిళలకు వడ్డీ లేని రుణాలను మంజూరు చేసిందని ఆయన అన్నారు. పదేళ్లలో టిఆర్ఎస్ కనీసం ఒక రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని 10 ఏళ్లలో మునిసిపాలిటీ పరిధిలో ఒక్కరికైనా ఇల్లు మంజూరు చేశారా అని. కేవలం రెండేళ్లలోనే ఒక మునిసిపాలిటీ పరిధిలోనే 500 ఇల్లు మంజూరు చేశామని ఆయన అన్నారు. మరో రెండు నెలలో మరో 500 ఇల్లు మంజూరు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. 20 వార్డులలో నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ పిసిసి కార్యదర్శి కట్ల రంగన్న. జడ్పీ సీఈవో దీక్ష రైనా. మెప్మా టిఎంసి సుజాత. మార్కెట్ కమిటీ చైర్మన్ గంగారావు పట్టణ అధ్యక్షుడు ఏదునూరి. సీతారాములు మండల పార్టీ అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి. ధర్నా రాజశేఖర్ మున్సిపల్ కమిషనర్ గురు లింగం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు విద్యారంగంలో రాణించాలి ఉత్తమ ఫలితాలను సాధించి ఆదర్శంగా నిలవాలి

**టెన్త్ విద్యార్థులకు అల్పాహారం అందిస్తాం కొమ్మినేపల్లి**

**సర్పంచ్ ధారావత్ అనురాధ, ఉప సర్పంచ్ మేకల మల్లికార్జున్**

కామేపల్లి, జనవరి 20 ప్రభాతవార్త:



విద్యార్థులు విద్యారంగంలో రాణించి త మ తల్లిదండ్రులకు,పాఠశాలకు మంచి పేరు తెచ్చే విధంగా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కామేపల్లి మండలం కొమ్మినేపల్లి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ ధారావత్ అనురాధ,ఉప సర్పం చ్ మేకల మల్లికార్జునరావు పిలుపు ని చ్చారు.మంగళవారం కొమ్మినేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సంద ర్శించారు.అనంతరం విద్యార్థులు,ఉపా ధ్యాయులతో సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు అల్పాహారం అందిస్తామని సర్పంచ్,ఉప సర్పంచ్ హామీ ఇచ్చారు.పా ఠశాలకు కావలసిన మౌలిక వసతులు సమకూరుస్తామని వారు స్పష్టం చేశారు.సర్పంచ్, ఉప సర్పంచ్ లను హెచ్ఎం పి.జ్యోతి సారథ్యంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.విద్యార్థులకు అల్పాహారం అందజేసేందుకు ముందుకు వచ్చినందు కు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం పి.జ్యోతి,ఉపా ధ్యాయులు ఎం.నరసింహారావు, జీ.వెంక టేశ్వర్లు,రవికుమార్, శ్రీనివాసరెడ్డి, వీరభ ద్రం, రామా ప్రభ, అరుణ జ్యోతి, భవాని, విజయ కుమారి, రంజాన్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి నర్సాపురంలో సమ్మక్క సారలమ్మ జాతర

**జూలూరుపాడు, ప్రభాతవార్త, జనవరి 20:**



మండల పరిధిలోని పడమట నరసాపురం గ్రామ సమీపంలో ప్రధాన రహదారి పక్కన కొలువుదీరి ఉన్న సమ్మక్క, సారలమ్మ వనదేవతల జాతర బుధవారం నుంచి ప్రారంభం కానుంది. మూడు రోజులపాటు భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా జరిగే ఈ వనదేవతల జాతర కోసం కమిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. తల్లాడ, కొత్తగూడెం ప్రధాన రహదారి పక్కనే సమ్మక్క, సారలమ్మ దేవతల గద్దెలు ఉండటంతో రాకపోకలకు ఇబ్బంది లేకుండా ఉండడంతో భక్తులు నేరుగా అమ్మవార్ల దర్శనం చేసుకునే భాగ్యం కలుగుతోంది. గత 20 ఏళ్లుగా రెండేళ్లకు ఒకసారి జాతర వైభవంగా నిర్వహిస్తున్నారు. తొలి రోజు అడవి నుంచి పుట్ట బంగారాన్ని తీసుకొచ్చి గద్దెలపై ఉంచడంతో జాతర ప్రారంభమవుతుంది. సాయంత్రం సారలమ్మ అమ్మవారిని వనం నుంచి తీసుకొచ్చి గద్దెల మీద ప్రతిష్టించి పూజలు చేస్తారు. 22వ తేదీన సమ్మక్క తల్లిని కూడా వనం నుంచి తీసుకువచ్చి ప్రత్యేక పూజలు నడుమ గద్దెల మీద ప్రతిష్టిస్తారు. మూడు రోజులు పాటు జరిగే ఈ జాతరలో 23వ తేదీన అమ్మవార్లకు నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకొని భక్తులు పూజలు చేస్తారు. ప్రతి ఏటా సమ్మక్క, సారలమ్మ జాతరకు వచ్చి అమ్మవార్లను దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో వస్తుండటంతో, ఈ జాతరకు కూడా భక్తుల రద్దీకి అనుగుణంగా ఎటువంటి ఇబ్బందులు పడకుండా కమిటీ ఏర్పాట్లను ముమ్మరం చేసింది.

# కాంగ్రెస్ సర్కార్ కు సింగరేణి "గోల్డెన్ డక్"..

**- సింగరేణిలో సైట్ విజిట్ దందాపై సమగ్ర విచారణ చేపట్టాలి**

**- సింగరేణి బొగ్గు గనుల్లో వేల కోట్ల దోపిడీ**

**- బీజేపీకి కూడా వాటా ఉందా...?**

**- సైట్ విజిట్‌పై సిబిఐతో విచారణ చేపట్టాలి...**

**- సింగరేణి శ్వేత పత్రం విడుదల చేయాలి...**

**- టీబీజీకేఎస్ రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ**

**కొత్తగూడెం, జనవరి 20 ప్రభాతవార్త:**

కొత్తగూడెం సింగరేణి ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి బొగ్గు గనుల్లో వేల కోట్ల దోపిడీ సింగరేణి సంస్థను ఇప్పుడు దొంగలు కాదు, గజదొంగలు పడి దోచుకుంటున్నారని టీబీజీకేఎస్ రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ ఆరోపించారు. టీబీజీకేఎస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ముఖ్య నాయకులు కార్యకర్తలు సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సింగరేణిలో సైట్ విజిట్ దందాకు కాంగ్రెస్ ప్రభుత్వం పాల్పడుతుందని విమర్శించారు. ఇది కాంగ్రెస్ సర్కార్ కు గోల్డెన్ డక్ గా మారిందని విమర్శించారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రవేశపెట్టిన సైట్ విజిట్ సర్టిఫికేట్ క్లాజ్ ఇప్పుడు దేశీయ బొగ్గు పరిశ్రమలోనే అతిపెద్ద కుంభకోణానికి కేంద్ర బిందువుగా మారిందని వ్యాఖ్యానించారు. ఇది కేవలం ఒక నిబంధన కాదని, తమకు కావాల్సిన వారికి కాంట్రాక్టులు కట్టబెట్టేందుకు గీసిన ఒక మాస్టర్ స్కెచ్ మాత్రమేనన్నారు. సాధారణంగా ఓపెన్ కాస్ట్ గనుల్లో మట్టి తొలగింపు పనులకు టెండర్లు పిలిచినప్పుడు సాంకేతిక, ఆర్థిక అర్హతలే ప్రామాణికంగా ఉంటాయన్నారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం రామగుండం ఓసీపీ నుంచి మొదలుపెట్టి, నైనీ ఎండిఓ టెండర్, తాజాగా మణుగూరు పీకే ఓసీపీ వరకు ప్రతి చోటా ఈ ఖిసైట్ విజిట్ సర్టిఫికేట్ఖి క్లాజును అస్త్రంగా వాడుకుంటోందని ఆరోపించారు. నిబంధనల ప్రకారం టెండర్ వేసే కంపెనీ ప్రతినిధి ముందుగా గనిని సందర్శించి, అక్కడి అధికారుల నుంచి సర్టిఫికేట్ పొందాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అసలు తిరకాసు ఏమిటంటే ఏ కంపెనీకి సర్టిఫికేట్ ఇవ్వాలి, ఎవరికి ఇవ్వకూడదు అనేది పూర్తిగా అధికారుల (లేదా వారి వెనుక ఉన్న రాజకీయ నేతల) చేతుల్లోనే ఉంటుందని వివరించారు. కాంగ్రెస్ నేతలకుగోల్డెన్ డక్ గా మారిందని ఆరోపించారు. తమకు ఖినజరానాలుఖి అర్పించిన కంపెనీలకే గేట్ పాస్ ఇచ్చి, మిగిలిన హేమాహేమీ కంపెనీలను టెండర్ ప్రక్రియ నుంచే తప్పిస్తున్నారని విమర్శించారు. అందుకే దీనిని కాంగ్రెస్ నేతల ఖిగోల్డెన్ డక్ఖి గా అభివర్ణించక తప్పదన్నారు. నైనీ ఎండిఓ టెండర్ విషయంలోకాంగ్రెస్ గ్రూపుల మధ్య ఖివాటాలఖి యుద్ధంగా మారిందని ఆరోపించారు. ఒడిశాలోని నైనీ బొగ్గు గని ఎండిఓ టెండర్ వ్యవహారం కాంగ్రెస్ పార్టీలోని అంతర్గత విభేదాలను రోడ్డున పడేసిందని వ్యాఖ్యానించారు. ముఠా తగాదాలుగా మారి ఈ వేల కోట్ల కాంట్రాక్టును తమ అనుచరులకు ఇప్పించుకునే క్రమంలో ఇద్దరు కీలక మంత్రుల వర్గాల మధ్య తీవ్రస్థాయిలో పోటీ నెలకొందని ఆరోపించారు. ఫియాస్కో లో ఒక వర్గం చక్రం తిప్పాలని చూస్తే, వాటా దక్కని మరో వర్గం ఈ స్కామ్‌ను బయటపెట్టిందన్న సమాచారం బహిరంగంగానే వినిపిస్తుందన్నారు. ఈ ఖి ఎండిఓ టెండర్ ఖి గొడవ కారణంగానే చివరకు ప్రభుత్వం దిగివచ్చి టెండర్లను రద్దు చేయాల్సి వచ్చిందని వ్యాఖ్యానించారు. బీజేపీ మౌనం వెనుక లోపాయికారీ ఒప్పందమా? ఉందా అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏ చిన్న అవకాశం దొరికినా విరుచుకుపడే బీజేపీ, ఇంతటి భారీ కుంభకోణంపై ఎందుకు మౌనంగా ఉందనేది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్నగా ఉందన్నారు.

**- బీజేపీకి కూడా వాటా ఉందా...?**

బీజేపీకి కూడా ఇందులో భాగమేమైనా ఉందా అని ఆయన తన అనుమానాన్ని వ్యక్తం చేశారు. సింగరేణిలో జరుగుతున్న ఈ దోపిడీలో బీజేపీకి కూడా వాటాలు అందుతున్నాయా? లేక ఢిల్లీ స్థాయిలో పెద్దల ఒప్పందాలు ఏమైనా జరిగాయా? అని కార్మిక సంఘాలు ప్రశ్నిస్తున్నాయన్నారు. కేంద్ర బొగ్గు గనుల శాఖ పరిధిలో ఉన్న అంశం కావడంతో బీజేపీ మౌనం అనేక అనుమానాలకు తావిస్తోందని వ్యాఖ్యానించారు. ఈ విషయంపై తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని, సీబీఐ విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కుంభకోణం తీవ్రత దృష్ట్యా ప్రతిపక్షాలు, విశ్లేషకులు పలు విధాలుగా ప్రశ్నలు ప్రభుత్వం ముందు ఉంచాయన్నారు. శ్వేతపత్రం ఇవ్వాలని, రామగుండం నుంచి మనుగూరు వరకు జరిగిన 45 ప్రధాన టెండర్లలో ఎవరెవరికి ఖిసైట్ విజిట్ సర్టిఫికేట్ఖి ఇచ్చారో సింగరేణి మేనేజ్మెంట్ శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

**- సిబిఐ విచారణ చేపట్టాలి...**

సిబిఐ,/సిట్ దర్యాప్తుచే దర్యాప్తు చేపట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వేసే సిట్ పై నమ్మకం లేదని, కేంద్ర సంస్థ అయిన సిబిఐ లేదా హైకోర్టు పర్యవేక్షణలో విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, టెండర్ల నిబంధనలను మార్చిన అధికారులు, వారిని ప్రభావితం చేసిన రాజకీయ నేతలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసన వీరభద్రయ్య, కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీనివాస్, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య, సెంట్రల్ కమిటీ సభ్యులు బోరింగ్ శంకర్, అరుణ్ పిట్ సెక్రటరీ సూరజ్, వెంకటేశ్వర్లు, రాంబాబు, అమరేందర్, అనుదీప్, రాజేష్, అన్వార్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం

**జూలూరుపాడు, ప్రభాతవార్త, జనవరి 20:**



ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా ఆర్యవైశ్య మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో పూజల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మహిళలు అధిక సంఖ్యలో హాజరై వాసవి మాతకు అభిషేకం, కుంకుమ, పూలాభిషేక పూజలు చేశారు. ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా వాసవి మాత అమ్మవారిని రంగురంగుల పూలతో సుందరంగా అలంకరించారు. అమ్మవారికి సామూహిక దీపారాధన సమర్పించారు. ఈ కార్యక్రమంలో పెండ్యాల ఝాన్సీ, పెండ్యాల జ్యోతి, ఉడుత ప్రసన్న, తొండెపు కన్యాకుమారి, పెండ్యాల చంద్రకళ, పెండ్యాల రామలక్షి  ్మ, కొదుమూరి గాయత్రి, చీమకుర్తి లత, సరిత, వందనపు లక్షి  ్మ, పెండ్యాల నవ్య, పుల్లకందం సంధ్య, చిట్లూరి సాహితి, పెండ్యాల కల్పన, కొదుమూరి అంజలి, కంచర్ల రమాదేవి పలువురు మహిళలు అధిక సంఖ్యలో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నిర్బంధాలు. అక్రమ కేసులు

**- అదరడు బెదరడు ప్రభుత్వాన్ని నిలదీయడం ఆపడు**

**టేకులపల్లి జనవరి 20 ప్రభాతవార్త :**



రాజకీయ కక్షతోనే మాజీ మంత్రి హరీష్ రావు పై ఫోన్ ట్యాపింగ్ కేసు పై సీట్ విచారణ నోటీస్ లు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. మాజీ ఆత్మా కమిటీ చైర్మన్ ఇల్లందు మండల మాజీ అధ్యక్షులు అజ్మీరా. భావ్ సింగ్ నాయక్. ఫోన్ ట్యాపింగ్ కేసు లో ఏటువంటి వాస్తవాలు లేవు సుప్రీంకోర్టే స్పష్టంగా పేర్కొని కేసును కొట్టివేసినప్పటికీ, మళ్లీ హరీష్ రావు నోటీసులు జారీ చెయ్యడం రేవంత్ రెడ్డి ప్రభుత్వ రాజకీయ కక్షపూరిత దురుద్దేశానికి నిదర్శనం. ప్రజా సమస్యలపై నిత్యం పోరాడుతున్న హరీష్ రావు గారినీ రాజకీయంగా ఎదుర్కోలేక, తప్పుడు కేసులతో, ఇలా నోటీసులతో వేధించడం ప్రజాస్వామ్యానికి మచ్చ తెచ్చే చర్య. న్యాయవ్యవస్థలపై మాకు పూర్తి నమ్మకం ఉంది. కానీ ఇలా తప్పుడు కేసులతో ప్రతిపక్షాల గొంతు నొక్కగలం అనుకుంటే అది ఈ ప్రభుత్వపు భ్రమ మాత్రమేరేవంత్ రెడ్డి బావమరిది సుజన్ రెడ్డి బొగ్గు గనుల కుంభకోణాన్ని హరీష్ రావు గారు బయటపెట్టినందుకే ప్రజల దృష్టి మళ్లించేందుకే ఈ ప్రభుత్వం చేస్తున్న డైవర్షన్ పాలిటిక్స్ తప్ప మరొకటి కాదు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో రెండేళ్లు కక్ష కట్టి వ్యవహరించారు.

# దివ్యాంగ ఉద్యోగ కాలమాలిని ఆవిష్కరించిన జిల్లా జడ్జి

**కొత్తగూడెం లీగల్, జనవరి 20 ప్రభాతవార్త:**



దివ్యాంగ ఉద్యోగ సంఘం 2026 కాలమానిని జిల్లా జడ్జి పి వసంత్ పాటిల్ మంగళవారం జిల్లా కోర్టు ఆవరణలో ఆవిష్కరించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు ఏదో లోపం ఉన్నప్పటికీ వారు ఎంతో జ్ఞానము, తెలివి, మానసిక, దృఢత్వము కలిగి సమాజంలో ఉన్నత స్థితిలోకి వెళ్తూ అందరితో సమానంగా వారు జీవితాన్ని ముందుకు నడిపిస్తు ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపినారు. వైకల్యాన్ని లెక్క చేయకుండా కష్టపడి చదివి ప్రభుత్వ ఉద్యోగులుగా బాధ్యతలు నిర్వహిస్తున్న ప్రతి ఉద్యోగి సమాజానికి ఆదర్శనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ, దివ్యాంగ ఉద్యోగ సంఘం అధ్యక్షులు మాలోతు జగ్గుదాస్, గౌరవ అధ్యక్షులు రాము, మహిళా ప్రధాన కార్యదర్శి ఉపేంద్రమ్మ, రంజాన్ మియా, నరసింహ, రవికుమార్, బాలకృష్ణ, మేడి. ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎస్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ..

**కొత్తగూడెం లీగల్, జనవరి 20 ప్రభాతవార్త:**

భద్రాద్రి జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా జడ్జి పాటిల్ వసంత్ చేతుల మీదగా సిపిఎస్ యూనియన్ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా కోర్టు ఏఓ జే కిరణ్ కుమార్, జ్యుడీషియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రామిశెట్టి రమేష్ . దీకొండ రవికుమార్ లగడపాటి సురేష్. శ్రీరంగం రామకృష్ణ. మీనా కుమారి. ఉష. సుశీల, కరుణాకర్ కిషోర్. మరియు జ్యుడీషియల్ సిబ్బంది పాటు యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెసిడెంట్ తుక్కాని శ్రీనివాసరెడ్డి, రాజశేఖర్ జిల్లా ప్రధాన కార్యదర్శి, మజ్హర్ అహ్మద్ జిల్లా కార్యదర్శి, బండి వెంకటేశ్వర్లు గవర్నమెంట్ జూనియర్ కాలేజీల ప్రతినిధి.. బాలస్వామి , దేవరాం, నరసింహ రావు లు పాల్గొన్నారు. బాధ్యులు సమక్షంలో గౌరవనీయులైన జిల్లా జడ్జి చేతుల మీదుగా మన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీఎస్సీపీఎస్ఈ యూ 2026 టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరింపబడింది. ఈ కార్యక్రమంలో సీపీఎస్ యూనియన్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ... సీపీఎస్ రద్దు అయి మనం అందరం కూడా ఓపిఎస్ ఎంప్లాయిస్ గా మార్చబడే వరకు పోరాటం చేయాలి అని పిలుపునిచ్చారు..

## కుర్నవల్లిలో సోషల్ మీడియా వార్

### స్టేషన్‌లో రెండు వర్గాలు పరస్పర ఫిర్యాదులు

**తల్లాడ, జనవరి 20, ప్రభాతవార్త**

సోషల్ మీడియాలో తన ప్రతిష్ఠకు భంగం కలిగించారని కుర్నవల్లి సర్పంచ్ ఎక్కిరాల శేషమ్మ ఫిర్యాదు చేయగా.. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓడిపోయిన తమను గ్రామంలోని కొందరు తమను అప్రతిష్ఠ పాలు చేశారని సామాజిక మాధ్యమాల్లో బదనాం చేశారని అన్నెం కోటారెడ్డి పరస్పర ఫిర్యాదులు చేసుకున్నారు. ఎన్నికల ఫలితాల అనంతరం రెండు వర్గాలు సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం చేసుకోగా బెడిసి కొట్టాయి. సర్పంచ్ తమను గ్రామానికి చెందిన ఉప్పెర్ల రామారావు, అన్నెం కోటిరెడ్డిలు తమ వ్యక్తిగత స్వేచ్ఛను దెబ్బతీసే విధంగా సోషల్ మీడియాలో ప్రచారం చేశారని పేర్కొనగా, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు అన్నెం కోటారెడ్డి తన మనోభావాలను దెబ్బతినేలా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి ప్రజల్లో చులకన భావంగా తమను అప్రతిష్ఠ పాలుకు గురి చేశారని ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీస్‌లు విచారణ చేయాల్సి ఉంది.

## ఫార్మర్ ఐడీ నమోదును రైతులు సద్వినియోగం చేసుకోవాలి.

### వైరా డివిజన్ వ్యవసాయ శాఖ ఏడిఏ కరుణ శ్రీ.

**ఏన్కూరు, జనవరి 20, ప్రభాతవార్త:**

ఫార్మ ర్ ఐడీ నమోదును రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని.. వైరా డివిజన్ వ్యవసాయ శాఖ ఏడిఏ కరుణశ్రీ సూచించారు. మండల పరిధిలోని రాజలింగాల గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఫార్మర్ ఐడి నమోదుపై రైతులకు అవగాహన ఆమె కల్పించారు. ఈ సందర్భ ముగా ఏడిఏ కరుణశ్రీ మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి న అగ్రి స్టిక్ పథకంలో భాగంగా..ప్రతి రైతుకు11.నెంబర్లతో విశిష్ట సంఖ్య (యూనిక్ కోడ్) ఫార్మర్ ఐడీని అందజేయనున్నామన్నారు.ఫార్మర్ రిజిస్ట్రేష న్ లో ఏరకమైన చట్టబద్ధత యాజమాన్య హక్కును కల్పించబోదని..ఇది కే వలం రెవిన్యూ శాఖ వద్ద ఉన్న భూయాజమాన్య వివరాల ప్రమాణికంగా తీ సుకొని రైతులకు ఫార్మర్ ఐడీని కేటాయించడం జరుగుతుందని ఆమె అన్నా రు.అలాగే కేంద్ర ప్రభుత్వం పథకాలకు ఈ ఫార్మర్ ఐడీ అనుసంధానం చేయనున్నారు.పిఎం కిసాన్ లబ్ధిదారులకు తదుపరి విడత లబ్ధి పొందుటకు ప్రమాణికంగా ఫార్మర్ ఐడీ రిజిస్ట్రేషన్ నమోదు తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభు త్వం ఉత్తర్వులను జారీ చేసింది అన్నారు.ఈ మేరకు మండలంలోని అన్ని గ్రామాలలో ఫార్మర్ ఐడీ రిజిస్ట్రేషన్ చేపడుతున్నామని ఆమె అన్నారు.ఇది ఆధార్ కార్డు లాగా పనిచేస్తుందని ఆమె అన్నారు.ఈ 11అంకెలు సంఖ్య నెం బర్ ద్వారా రైతు వ్యక్తిగత వివరాలు..భూమి రికార్డులు..( పట్టాదారు పాసు పుస్తకం )సాగు వివరాలు డిజిటలైజ్ చేయబడతాయని ఆమె అన్నారు.రా ష్ట్ర పథకాలకు ఫార్మర్ ఐడీ రిజిస్ట్రేషన్ కు ఎటువంటి సంబంధం లేదని ఆమె అన్నారు.దీనివలన ఉపయోగాలు..పీఎంకిసాన్..పంటల భీమా..సబ్సి డీలు.. బ్యాంకు రుణాలు..మరియు ఇతర కేంద్ర.. రాష్ట్ర ప్రభుత్వ రైతు పథకాల ప్రయోజనాలను నేరుగా పొందవచ్చని ఆమె అన్నారు.దీనికోసం రైతులు ఆధా ర్ కార్డు..పట్టా పాస్ బుక్కు..ఆధార్ లింకు చేసిన ఫోన్ నెంబర్ తీసుకొని వ్య వసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని ఆమె అన్నారు.మండలం లో ఇంకా 30 శాతం రైతులు ఫార్మర్ ఐడీ రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉందని.. సంబంధిత రైతులు వెంటనే వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులను సంప్ర దించి రిజిస్ట్రేషన్ ను పూర్తి చేసుకోవాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమ ములో మండల వ్యవసాయ శాఖ అధికారి ఏవో నరసింహారావు,ఏఈఓ కమ లాకర్,వ్యవసాయ శాఖ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



# డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే వదిలేది లేదు

### ఎస్ఐ సంధ్య

### ఏన్కూరులో వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు.

**ఏన్కూరు, జనవరి 20, ప్రభాత వార్త :**

డ్రంక్ అండ్ డ్రైవ్ చట్టరీత్యా నేరమని..మద్యం సేవించి రోడ్డెక్కితే భారీ జరి మానాతో పాటు..వెహికల్ సీజ్ చేస్తామని ఏన్కూరు ఎస్ఐ నారబోయిన సం ధ్య హెచ్చరించారు.మండల కేంద్రంలో వాహనాలు తనిఖీలను నిర్వహించారు.వెహికల్ డాక్యుమెంట్స్ పరిశీలించారు. ఖమ్మం కమిషనర్ ఆఫ్ పోలీస్(సీ పీ) సునీల్ దత్ ఆదేశాలు మేరకు మండల కేంద్రమైన ఏనుకూరులో స్పెషల్ డ్రైవ్ ను ఎస్ఐ నారబోయిన సంధ్య నిర్వహించారు.ప్రతి వాహనదారులకు బ్రీత్ అనలైజర్ తో డ్రంకెన్ కండిషన్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ నా రబో యిన సంధ్య మాట్లాడుతూ...వాహనదారులు మద్యం సేవించి




వాహన ములను నడపరాదని ఆమె సూచించారు.మద్యం సేవించి వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు జరిగి..ప్రాణాలు పోయే అవకాశం ఉంటుందని ఆమె తె లిపారు.మద్యం సేవించి వాహనం నడిపే వారికి జరిమానాతో పాటు జైలు శి క్ష ఉంటుందని ఆమె వెల్లడించారు.ఎక్కువ శాతం ప్రమాదాలు మద్యం సేవిం చి వాహనాలు నడపడం వల్లనే జరుగుతున్నాయని ఆమె తెలిపారు.డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల ఏదైనా ప్రమాదం జరిగితే..కుటుంబాలు రోడ్డున పడతాయ న్న విష యాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని ఆమె సూచించారు.అలాగే ప్రతి ఒక్కరు..హెల్మెంట్ తప్పనిసరిగా ధరించాలి అన్నారు.ఎన్నో రోడ్డు ప్రమా దాలలో హెల్మెంట్ ధరించడం మూలంగా ప్రాణాపాయస్థితి నుండి బయట ప డిన సం ఘటనలు ఉన్నాయని..హెల్మెంట్ అవశ్యకత గురించి ధరించడం అ లవర్చుకోవాలని ఆమె అన్నారు.ట్రాఫిక్ రూల్స్ కంపల్సరీగా ఫాలో అవ్వాలని రూల్స్ బ్రేక్ చేస్తే ఉపేక్షి ంచేది లేదని ఆమె హెచ్చరించారు.మద్యం సేవించిన కే సులు పునరావృతం అయితే వాహనాన్ని సీజ్..డ్రైవింగ్ లైసెన్సు రద్దు చేస్తా మని ఆమె హెచ్చరించారు.వాహన దారులు రోడ్డు భద్రతా నియమాలు కచ్చి తంగా పాటించి సురక్షి తంగా..తమ గమ్య స్థానాలకు చేరుకోవాలని ఆమె తె లిపారు.ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కి సమాచారం ఇవ్వా లని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వెంకట్,శంకర్,నరేష్,పాల్గొన్నారు.

## ప్రాధాన్యత క్రమంలో సమస్యలు పరిష్కరిస్తాం

### పంచాయతీ అభివృద్ధి ప్రధాన లక్ష్యం

### సర్పంచ్ హీరాలాల్

**కారేపల్లి జనవరి 20 ప్రభాతవార్త**

గ్రామపంచాయతీ లో వార్డుల వారీగా సమస్యలను ప్రాధాన్యత క్రమంలో వాటిని పరిష్కరించనున్నట్లు భాగ్యనగర్ తండా గ్రామ సర్పంచ్ బానోత్ హిరాలాల్ అన్నారు.సింగరేణి మండలం భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీలో మంగళవారం పాలకవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ వార్డు సమావేశంలోరెండు రోజుల క్రితం నిర్వహించిన గ్రామ సభలో వార్డు సభ్యులు గ్రామస్తులు ప్రతిపాదించిన సమస్యలను దృష్టిలో ఉంచుకొని పాలకవర్గం సమస్యల తీర్మానాలను ఆమోదించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ పంచాయతీకి వచ్చే నిధులకు అనుగుణంగా దశలవారీగా సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామన్నారు. ఇప్పటికే గ్రామంలో విధి దీపాలు ఉన్నటువంటి రహదారుల సమస్యలకు సర్పంచ్ గా ఎన్నిక కాబడ్డ కొన్ని రోజులలోనే రోడ్లకు ఇరువైపులా ఉన్న చెట్ల పొదలను తొలగించి గ్రామస్తులకు ప్రయాణించడానికి వీలుగా చేసామన్నారు. గ్రామపంచాయతీ నిధులతో అంతర్ రహదారులను సిసి రహదారులుగా మారుస్తామని తెలిపారు.మన పంచాయితీ లో ఉన్న సమస్యలను మా దృష్టికి తీసుకురావాలని ఏ సమస్య ఉన్న తప్పకుండా మనకు ఉన్న నిధులను బట్టి పరిష్కరిస్తానని తెలిపారు.అలాగే గ్రామస్తులు తమ సమస్యలను అంగన్వాడీ ఉద్యోగులు శాశ్వత అంగన్వాడి భవనాలు, వైద్య ఆరోగ్య సిబ్బంది తమకు కావలసినటువంటిపలు సమస్యలు తన దృష్టికి వచ్చాయని వాటిని సంబంధిత అధికారులతో చర్చించి నిధులు వచ్చేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పెంద్ర అనిల్ కుమార్, ఉప సర్పంచ్ గుగులోత్ బిక్కులాల్,వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.



## గడ్డివాామి దగ్ధం 50 వేలు నష్టం

### మంటలార్పిన అగ్నిమాపక సిబ్బంది

**కారేపల్లి జనవరి 20 ప్రభాతవార్త**



సింగరేణి మండలం మాదారం గ్రామంలో మంగళవారం తెల్లవారుజామున జరిగిన అగ్ని ప్రమాదంలో 50వేల రూపాయలు విలువ చేసే వరిగడ్డి వాము దగ్ధమైంది. మాదారం గ్రామానికి చెందిన గుర్రం సత్యం తన వ్యవసాయ భూమిలో పండించిన వరిగడ్డి తన ఇంటికి దూరంగా ఉన్న ఇంటి స్థలంలో ఉంచారు. అయితే మంగళవారం అర్ధరాత్రి సమయంలో గడ్డివాామి నుండి ఒకేసారి మంటలు రావడంతో సమీప ఇరుగుపొరుగు వ్యక్తులు గమనించారు. కుటుంబ సభ్యులు అగ్ని ప్రమాద సమాచారాన్ని ఇల్లందు అగ్నిమాపక సిబ్బందికి తెలియజేయడంతో ఘటన స్థలానికి వచ్చి మంట లార్పి ప్రయత్నం చేశారు. మిషనరీ తో చుట్టబడిన గడ్డి రోలుగా ఉండటంతో మంటలు ఆర్పడానికి సిబ్బందికి ఇబ్బందికరంగా మారింది. ప్రమాదానికి సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉంది. అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఆఫీసర్ ఎం రామారావు భూక్య నరేన్ లు మంటలను ఆర్పారు.

## మహిళా సంఘం ఆలిండియా మహాసభలు జయప్రదం చేయండి

### సిఐటియు జిల్లా నాయకురాలు దుగ్గి పాపారాణి

**కామేపల్లి, జనవరి 20 ప్రభాతవార్త:**

మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తు న్న ఆల్ ఇండియా మహాసభలలో మహి ళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవం తం చేయాలని సిఐటియు జిల్లా మహిళా నాయకురాలు దుగ్గి పాపారాణి పిలుపు నిచ్చారు.కామేపల్లి మండలం పింజరమ డు గ్రామంలో మహాసభలు విజయవం తం కోరుతూ మంగళవారం ప్రచార కార్యక్ర మం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ మె మాట్లాడుతూ ఈనెల 25న హైదరా బాద్ లో జరగనున్న ఆల్ ఇండియా మ హిళా సంఘం మహాసభలను జయప్ర దం చేయాలని కోరారు.దేశంలో మహిళ లపై జరుగుతున్న హత్య రాజకీయాలను అరికట్టాలని అన్నారు.ఇప్పటికీ వయస్సు తో నిమిత్తం లేకుండా అత్యాచారాలు జ రుగుతున్నాయని మహిళలపై జరుగుతు న్న అన్యాయాలను అరికట్టాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇంటికో మహిళ,ఊరుకో బండి తో హైదరాబాద్ కు తరలిరావాలని కోరారు.ఈ కార్యక్రమం లో కిన్నెర ఉపేంద్ర,పత్రి కోటమ్మ,పద్మ,కి న్నెర రత్నకుమారి,దేవకి,డి.భాను,ముత్త మ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందులో వాసవి మాత ఆత్మార్పణ మహోత్సవం

## - భక్తితో వెల్లివిరిసిన హరిహర క్షేత్రం

ఇల్లందు, జనవరి 20, ప్రభాతవార్త:

ఇల్లందు హరిహర క్షేత్రంలో కొలువై ఉన్న వాసవి మాత ఆలయంలో మంగళవారం ఇల్లందు వాసవి క్లబ్, వాసవి వనితా క్రౌన్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా అమ్మవారి ఆత్మర్పణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వాసవి క్లబ్ అధ్యక్షుడు కటకం సత్యేంద్ర కుమార్ ఆధ్వర్యంలో దేవాలయంలో ప్రాత కాలం నుండే అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం, విశేష పూజలు జరిపారు. అనంతరం వాసవి వనిత క్రౌన్ అధ్యక్షురాలు కటకం అలేఖ్య ఆధ్వర్యంలో కుంకుమ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కుంకుమ పూజలో ఇల్లెందు ఆర్యవైశ్య మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కుంకుమ పూజ అనంతరం అమ్మవారికి వడిబియ్యం, సారే అందజేశారు. కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలకు వాసవి క్లబ్ వారు లక్కీ డిప్ ను ఏర్పాటు చేసి గెలుపొందిన వారికి అమ్మవారి పూజలో పెట్టిన పట్టు చీరను బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ జోన్ చైర్మన్ బోనగిరి రవి కిరణ్ మాట్లాడుతూ శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి దేవి అహింస, ధర్మం, సామరస్యానికి ప్రతీక అని, అమ్మవారు సమాజాన్ని రక్షి ంచడానికి చేసిన మహత్తర త్యాగమే ఆత్మార్పణం అని ఆమె త్యాగమే వైశ్యుల ఐక్యతకు, నీతి ధర్మాలకు నిత్య దీపమన్నారు. వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవానికి అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు, ఆర్యవైశ్య పెద్దలు, ఆర్యవైశ్య మహాసభ



నాయకులు, వాసవి క్లబ్ ఆఫీసర్స్ కు ప్రత్యేకంగా హరిహర క్షేత్ర ఆలయ చైర్మన్ గందె సదానందం, డైరెక్టర్లు కండె రమేష్, పల్లెల చంద్రశేఖర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి వనితా క్రౌన్ అధ్యక్షురాలు కటకం అలేఖ్య, వాసవి క్లబ్ అధ్యక్షుడు కటకం సత్యేంద్ర కుమార్, ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు పొద్దుటూరి నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కారదర్శి యెలుగురి నగేష్, వాసవి క్లబ్ ఆఫీసర్లు చిదిరాల లింగయ్య, అర్వపల్లి రాధాకృష్ణ, వ్యామసాని జనార్ధన్, యెలుగురి మధుబాబు, సైఫా రాజశేఖర్, చంద్రుపట్ల రోశయ్య, బోనగిరి రవికిరణ్, వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి, కోశాధికారులు తీర్థాల నాగరాజు, బోనగిరి రమేష్, వనితా క్రౌన్ కార్యదర్శి, కోశాధికారిలు రాచర్ల వాణి, సముద్రాల ఉషారాణి, పల్లెర్ల చంద్రశేఖర్, తాటిపల్లి సుబ్బారావు, అను, గౌరిశెట్టి కృష్ణ, రాచర్ల కృష్ణ, మైలవరపు బసవయ్య, కటకం కృష్ణార్జునరావు, పొద్దుటూరి ఉమా మహేశ్వరరావు, శ్రీకాంత్, గ్రందె సురేష్, చందా చక్రదర్, తేలుకుంట్ల రజిని, పాబోలు కిరణ్, నాళ్ల భాను, పుల్లకండ సుబ్బారావు, కురివెళ్ల రాజేశ్వరరావు, మహిళలు పాల్గొన్నారు.

# ఇల్లందు వ్యవసాయ మార్కెట్‌కు అభివృద్ధి బాట

ఇల్లందు, జనవరి 20, ప్రభాతవార్త:

రైతులు, వ్యాపారులకు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష ్యంగా ఇల్లందు వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషిచేస్తున్నామని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలిపారు. మంగళవారం ఇల్లందు వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో మార్కెట్ కమిటీ నిధులతో రూ.49 లక్షల అంచనా వ్యయంతో నూతన పరిపాలనా భవనం, చైర్మన్ ఛాంబర్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వ్యవసాయ మార్కెట్ ద్వారా రైతులకు న్యాయమైన ధరలు లభించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. మార్కెట్ కమిటీ ఆదాయం పెరిగితే మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు అవకాశం ఉంటుందని, అందుకు ప్రతి వ్యాపారి బాధ్యతగా సహకరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో రైతులు పండించిన పంటలను కొనుగోలు చేయడం జరుగుతుందని, మార్కెట్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష ్యమని స్పష్టం చేశారు. ఇల్లందు ప్రాంత రైతులకు మరింత చేరువగా సేవలందించేందుకు రానున్న రోజుల్లో సబ్ మార్కెట్ యార్డుల ఏర్పాటు కోసం సంబంధిత అధికారులతో చర్చించి అనుమతులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మార్కెట్ మౌలిక



సదుపాయాల అభివృద్ధితో పాటు రైతులు, వ్యాపారులకు అవసరమైన సౌకర్యాలు దశలవారీగాకల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, డైరెక్టర్లు బొల్లి రాజు, జారే సమ్మక్క, బానోత్ భావు సింగ్, జిగట వెంకన్న, భుక్యా శివలాల్, బానోత్ జింక్, గ్రేడ్-3 కార్యదర్శి ఈ. నరేష్ కుమార్, సూపర్వైజర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు. అదేవిధంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, మండల రాము, చిల్లా శ్రీనివాస్, సర్పంచులు పాయం స్వాతి, బానోత్ శారద, నాయకులు శివ, కాకటి భార్గవ్, మార్కెట్ సిబ్బంది రంజిత్, లక్ష ్మయ్య, రవి, సందీప్, మునీర్, మోహనరావు, హరికృష్ణ, రమేష్, కార్తీక్, లక్షీ ్మ, మధు విజయతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

# టిడిపి శ్రేణులు, ఎన్టీఆర్ అభిమానులు నిరసన, స్టేషన్లో ఫిర్యాదు

జూలూరుపాడు, ప్రభాతవార్త, జనవరి 20:

కళామతల్లి ముద్దుబిడ్డ, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావుపై సోషల్ మీడియాలో ఓ వ్యక్తి చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ తెలుగుదేశం పార్టీ శ్రేణులు, ఎన్టీఆర్ అభిమానులు నల్ల బ్యాడ్జీలు ధరించి మండల కేంద్రంలో మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. చంద్రుగొండ క్రాస్ రోడ్డులో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. కళారంగంతో పాటు రాజకీయ, సేవా రంగాల్లో తనకంటూ ప్రత్యేక ముద్రను వేసుకుని, తెలుగు ప్రాంత అభివృద్ధితో పాటు, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష ్యంగా దివంగత నేత ఎన్టీఆర్ చివరి వరకు పాటుపడ్డారని కొనియాడారు. అటువంటి మహానేత పట్ల అనుచితంగా మాట్లాడటం సరైంది కాదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ, విచారించి బాధ్యునిపై చట్టరీత్యా చర్యలు



తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కోటంరాజు, వడ్డే వెంకటనారాయణ, చలమల గోవిందు, బెల్లంకొండ రాము, మహంకాళి గోపాలకృష్ణ, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు యల్లంకి సత్యనారాయణ, సొసైటీ మాజీ అధ్యక్షులు పోలుదాసు కృష్ణమూర్తి, దుద్దుకూరు నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ మూడు చిట్టిబాబు, దుద్దుకూరు కృష్ణ ప్రసాద్, సర్పంచ్ లకావత్ రెడ్డి, ఇంజం ముక్తేశ్వరరావు, నవీన్, శంకర్రావు పలువురు ఉన్నారు.

# జనసేన పార్టీ మండల అధ్యక్షునిగా ఉసికల రమేష్



జూలూరుపాడు, ప్రభాతవార్త, జనవరి 20:

జూలూరుపాడు మండల జనసేన పార్టీ అధ్యక్షునిగా అనంతారం గ్రామానికి చెందిన యువ నేత ఉసికల రమేష్ ఎన్నికయ్యారు. హైదరాబాద్, కూకట్ పల్లిలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఇటీవల జరిగిన పార్టీ ప్రత్యేక సమావేశంలో ఈ ఎన్నిక జరిగినట్లు మంగళవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి, తెలంగాణ జనసేన పార్టీ ఇంచార్జ్ శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ముఖ్య నాయకుల సమావేశం జరిగిందని తెలిపారు. ఈ సమావేశానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి భారీగా జనసైనికులు హాజరయ్యారు. మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ప్రతి ఒక్కరూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రాష్ట్ర నాయకులు ఈ సందర్భంగా జన సైనికులకు విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నియోజకవర్గ కమిటీ నియామకాలను మిరియాల రామకృష్ణకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నియోజకవర్గ కమిటీ నియామకాలను వేముల కార్తీక్ కు అప్పజెప్పారు. ఇందులో భాగంగా జూలూరుపాడు మండల జనసేన అధ్యక్షుడిగా ఉసికల రమేష్ ను ఎన్నుకున్నారు. జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి మాట్లాడుతూ పార్టీ పోటీ చేసిన దగ్గర గెలుపు కోసం ప్రతి ఒక్కరూ గెలుపే లక్ష ్యంగా పనిచేయాలని ఆదేశించారు. జనసేన పార్టీ మండల అధ్యక్షుడుగా ఎన్నికైన ఉసికల రమేష్ మాట్లాడుతూ పార్టీలో ఈ బాధ్యతలను అప్పగించినందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనసేన పార్టీ ఇంచార్జ్ వేముల కార్తీక్, ఖమ్మం జిల్లా జనసేన పార్టీ ఇంచార్జ్ మిరియాల రామకృష్ణ, వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ కట్ల రామకృష్ణలకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో పార్టీ బలోపేతానికి తన వంతు బాధ్యతగా కృషి చేస్తానని, పార్టీ అధిష్టానం ఆదేశానుసారం నడుచుకుంటూ, కార్యకర్తల సమన్వయంతో ముందుకు కొనసాగుతానని తెలిపారు.

# ఇల్లందు మున్సిపల్ ఎన్నికల్లో ఏడు వార్డుల్లో జనసేన పోటీ

ఇల్లందు అర్బన్, జనవరి 20, ప్రభాతవార్త:




త్వరలో జరగనున్న ఇల్లందు మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ ఏడు వార్డుల్లో పోటీ చేయనుందని జనసేన పార్టీ జిల్లా కోఆర్డినేటర్ వేముల కార్తీక్ స్పష్టం చేశారు. మంగళవారం ఇల్లందులోని స్థానిక ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ విషయంవెల్లడించారు. ఇటీవల పాల్వంచలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఇల్లందు మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయాలని పార్టీ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇల్లందు నియోజకవర్గంతో పాటు మున్సిపల్ పరిధిలో జనసేన పార్టీకి బలమైన సభ్యత్వం ఉందని పేర్కొన్నారు. జనసేన పార్టీపై విమర్శలు చేసే వారికి రాబోయే రోజుల్లో సమాధానం లభించేలా చేస్తామని హెచ్చరించారు. జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు గిరిజనుల్లో విశేష ఆదరణ ఉందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో పవన్ కళ్యాణ్ నాయకత్వంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని, ముఖ్యంగా గిరిజనుల సంక్షేమానికి ఆయన ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్నారని వివరించారు. ఇల్లందు మున్సిపల్ ప్రజలు ఆలోచించి జనసేన పార్టీని ఆదరించాలని కోరారు. ఈ సమావేశంలో ఇల్లందు నియోజకవర్గ సమన్వయకర్త శ్రీను, ఇల్లందు మున్సిపల్ జనసేన పార్టీ ఇంచార్జ్ మద్దెల సాయి కుమార్‌తో పాటు నాయకులు సాబీర్ పాషా, బానోత్ శ్రావణి, యాకుబ్, శంకర్, హేమంత్ కుమార్, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం భవనానికి స్థల వితరణ

ఇల్లందు అర్బన్, జనవరి 20, ప్రభాతవార్త :



పద్మశాలి సంఘం భవనానికి కీర్తిశేషులు కస్తూరి లక్ష్మీనరసింహం, భార్య కస్తూరి కస్తూరి మల్లమ్మ పద్మశాలి సంఘ్నా భవనం నిర్మించుకోవడానికి స్థలం ఇవ్వడం జరిగింది. మంగళవారం ఉదయం కస్తూరి మల్లమ్మ (98) మృతి చెందారు. భవనానికి స్థలాన్ని వితరణ చేసి తన నిస్వార్థాన్ని చాటుకున్నారని పద్మశాలి సంఘం సమావేశమై వారికి సిద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సంగం అధ్యక్షులు పూస కోయిల ర ఉపాధ్యక్షులుగడదాసు నాగేశ్వరరావు, కార్యదర్శి గంగుల రఘుబాబు, మంచి కట్ల శ్రీనివాస్,, దేవులపల్లి విశ్వనాథం విశ్వనాథం తదితరులు సంతాపాన్ని సానుభూతిని తెలియజేశారు.

# ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతపై అవగాహన పెంచుకోవాలి

## - మణుగూరు డీఎస్పీ వి.రవీంద్రారెడ్డి

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 20:



రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని మణుగూరు డీఎస్పీ వి. రవీంద్రారెడ్డి అన్నారు. అయన మణుగూరు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మణుగూరులో నిర్వహించిన జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో పాల్గొని మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలన్నారు. ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించాలని, సెల్ ఫోన్ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపొద్దని అన్నారు. తొలుత రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు సిఐ పాటి నాగబాబు తదితరులు పాల్గొన్నారు.